

ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో ఒక పూర్తి పేజీ



తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త

epaper.vaartha.com WWW.VAARTHA.COM

తాడేపల్లిగూడెం fb.com/vaartha

PUBLISHED FROM TADEPALLIGUDEM, VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, SRIKAKULAM

28-11-2023 మంగళవారం సంపుటి : 29 సంచిక : 298, పేజీలు : 10+4 వెల : 6.50


**ఉత్తరకాశీ టన్నెల్ వద్ద వర్టికల్ డ్రిల్లింగ్**

**ఇజ్రాయెల్, హమాస్ మధ్య కాల్పుల విరమణ పొడిగింపు**

5లో



సోమవారం తిరుమల ఆలయంలో ధ్వజస్తంభానికి మొక్కుతున్న ప్రధాని మోడీ

# తిరులేశుని దర్శించిన ప్రధాని మోడీ

## నుదుటిన తిరునామం,సంప్రదాయ దుస్తుల్లో ప్రధాని

## వెంకన్న దర్శనంతో దివ్యానుభూతి

**తిరుమల,నవంబరు 27ప్రభాతవార్తప్రతినిధి:** 140కోట్లమంది భారతీయులకు మంచి ఆరోగ్యం, శ్రేయస్సు అభివృద్ధి కలగాలని తిరుమల శ్రీవేంకటేశ్వరస్వామిని ప్రార్థించినట్లు భారత ప్రధాని నరేంద్రమోదీ తెలిపారు. దైవభక్తి కలిగిన మోదీ తిరుమలలో నుదుటిన తిరునామం,తెల్లటిపంచ సంప్రదాయదుస్తులు ధరించి సోమవారం ఉదయం రచన అతిథిగృహం నుండి శ్రీనివాసుడి ఆలయం వద్దకు చేరుకున్నారు. క్షేత్రసంప్రదాయం పాటిస్తూ తొలుత వరాహస్వామిని దర్శించుకుని వెంకన్న ఆలయం వద్దకు రాగానే మహాద్వారం వద్ద టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, ఆలయ అర్చకులు ఇస్తికఫాల్‌తో స్వాగతం పలికారు. ఆలయంలోపలకు చేరుకున్న ప్రధాని తొలుత ధ్వజస్తంభానికి మొక్కారు. అనంతరం ఆనందనిలయంలోని వేంకటేశ్వరస్వామి మూలవిరాట్టును దర్శించుకున్నారు. కానుకలు సమర్పించారు. రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదాశీర్వచనం చేశారు. టిటిడి ఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ఇఒ ఏవి ధర్మారెడ్డి శ్రీవారి తీర్థప్రసాదాలు, 2024నూతన సంవత్సరం క్యాలండర్,డైరీ,పంచగవ్యాలను, స్వామివారి చిత్రపటం అందజేశారు. శేషవస్త్రంతో ప్రధానిని ఆలయ అర్చకులు సత్కరించారు. ప్రధానమంత్రి హోదాలో మోడీ నాల్గవసారి తిరుమలకు వచ్చారు. 2015, 2017, 2019లో ఏడుకొండల వేంకన్నను దర్శించుకున్నారు. నిర్ణీతసమయం కంటే అరగంటముందుగానే స్వామివారిని దర్శించుకుని అతిథిగృహంకు చేరుకున్నారు. ప్రధాని తిరుమల పర్యటన పూర్తిగా పోలీసు,భద్రతా బలగాల పహరాలో సాగింది. తిరుమల ఆలయంలో ఉద్యోగులను డ్యూటీపాస్ ఉన్నవారినే అనుమతించారు. ఎన్‌ఎస్‌జి ఐజిసురేష్, రాష్ట్రఅదనపు డిజి శరత్ బాబ్జి, టిటిడి ఇఒ ఏవి ధర్మారెడ్డి, అనంతపురం రేంజి డిఐజి ఆర్‌ఎన్ అమ్మిరెడ్డి, తిరుపతి జిల్లా ఎస్‌పి పి.పరమేశ్వరరెడ్డి, తిరుపతి జిల్లా కలెక్టర్ కె.వెంకటరమణారెడ్డి, టిటిడి సివిఎస్ఒ నరసింహకిశోర్, టిటిడి విజిలెన్స్ బలగాలు పూర్తిగా భద్రతలో నిమగ్నమయ్యాయి.

## రిపబ్లిక్‌డే నాటికి

# అంబేద్కర్ స్మృతివనం

### విజయవాడలో 125 అడుగుల విగ్రహం ఏర్పాటు

### సామాజిక న్యాయ ప్రతిమగా నిర్మాణం

### కన్వెన్షన్ సెంటర్ కూడా నిర్మిస్తున్నాం: సిఎం జగన్





సోమవారం విజయవాడలో అంబేద్కర్ స్మృతివనంలో పరిశీలిస్తున్న మంత్రుల బృందం

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** సామాజిక న్యాయప్రతిమగా విజయవాడలో అంబేద్కర్ భారీ విగ్రహ నిర్మాణం జరుగుతుందని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి ఉద్ఘాటించారు.జనవరి 15 నాటికి నిర్మాణం పనులను పూర్తి చేసి.జనవరి24న ప్రారంభోత్సవానికి అంబేద్కర్ విగ్రహం, స్మృతివనం సిద్ధమవుతాయన్నారు.అంబేద్కర్ విగ్రహం పీఠం ఎత్తు 81అడుగులు, విగ్రహం ఎత్తు 125 అడుగులని వివరించారు.మొత్తం విశ్వం దృష్టిని ఆకర్షించే దిశలో స్టాట్యూ ఆఫ్ సోషల్ జస్టిస్ అంబేద్కర్ విగ్రహంను తీర్చిదిద్దుతున్నామన్నారు. మంగళవారం సీఎం జగన్ తన మజిలీ కార్యాలయంలో అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు పనుల పురోగతిపై సమీక్షను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ అంబేద్కర్ స్మృతివనం నిర్మాణం చారిత్రాత్మ కమైందన్నారు.ఇది అత్యంత ప్రతిష్ఠాత్మకమైన ప్రాజెక్టు అన్నారు.సామాజిక న్యాయస్ఫూర్తిగా మనం ఈ విగ్రహాన్ని నిలుపుతున్నామన్నారు.ఈ విగ్రహం స్మృతివనం గమనించినప్పుడు రాజ్యాంగం మనకు కల్పిన హక్కులు, ప్రపంచానికి తలమానికమైన ప్రజావ్యవస్థ స్ఫూరణకు రావాలన్నారు.రాజ్యాంగ ఔన్నత్యం, ప్రజాస్వామ్య విలువలకు ప్రేరణగా నిలిచే గొప్ప కట్టడం ఇదన్నారు.ప్రజల మధ్య ఐక్యత, సుహృద్భావ వాతావరణాన్ని, సామరస్యాన్ని పెంపొందించడంలో ఈ ప్రాజెక్టు కీలక పాత్ర పోషిస్తుందన్నారు.నిర్దేశించుకున్న గడువు లోగా అంబేద్కర్ విగ్రహం,స్మృతివనం పనులను పూర్తి చేయాలన్నారు. వచ్చే రిపబ్లిక్‌డే నాటికి పూర్తయ్యే విధంగా పనులు చురుగ్గా జరగాలన్నారు. కన్వెన్షన్ సెంటర్ పనులు కూడా పూర్తి కావాలన్నారు. స్మృతివనం ప్రాంగణమంతా పచ్చదనం ఉట్టిపడేలా మంచి ఉద్యా నవనాన్ని తీర్చిదిద్దాలన్నారు.నడకదారిపొడువునా గ్రీనరీ (పచ్చదనం) ఉండేలా చూడాలని ఆదేశాలు


≫2

## యువ క్రీడాకారుల కోసం

# 'ఆడుదాం..ఆంధ్ర'

### గ్రామస్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు క్రీడా పోటీలు

### డిసెంబరు15నుంచి ఫిబ్రవరి 3దాకా అతిపెద్ద టోర్నమెంట్: సిఎం జగన్



**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** క్షేత్రస్థాయి నుంచి యువతలో నిభిడికృతమైన క్రీడా ప్రతిభను వెలికి తీసేందుకు 'ఆడుదాం ఆంధ్ర' కార్యక్రమాన్ని ఏర్పాటు చేసామని ఏపీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి వెల్లడించారు.మన రాష్ట్రంలోనే అతిపెద్ద రాష్ట్ర వ్యాప్త క్రీడా టోర్నమెంట్‌గా ఇది నిలుస్తోందన్నారు.మన యువతకు అత్యుత్తమ అవకాశంగా ఈ కార్యక్రమం ఉంటుంది.రాష్ట్రంలోని ప్రతి సచివాలయం పరిధిలో ఆటలు నిర్వహించబడుతున్నాయన్నారు. మన యువత జాతీయ,అంతర్జాతీయ రంగాల్లో అత్యుత్తమ క్రీడాకారులుగా మారాలన్నారు.మన దేశపు తదుపరి క్రీడా చాంపియన్‌లుగా మన యువత మారాలన్నారు. ఇందుకు ఆడుదాం,ఆంధ్రా కార్యక్రమాన్ని వేదికగా చేసుకోవాలన్నారు.ఇప్పుడే ఆడుదాం ఆంధ్రా వెబ్‌లో పేరు నమోదు చేసుకోవాలన్నారు. 'ఆడుదాం ఆంధ్ర' పేరుతో రాష్ట్ర ప్రభుత్వం క్రికెట్, వాలీబాల్, బ్యాడ్మింటన్, కబడ్డీ,ఖో-ఖో అనే అయిదు క్రీడాంశాలకు ప్రాధాన్యతను ఇస్తూ పోటీలు నిర్వహిస్తుంది.గ్రామ,మండల,నియోజకవర్గం.జిల్లా,రాష్ట్రస్థాయిల్లో ఇవి ఉంటాయి,యోగా, టెన్నికాయిట్,మారథాన్ వంటి వాటిని కూడా స్ఫూర్తిదాయకంగా నిర్వహిస్తుంది.డిసెంబర్ 15 నుంచి ఫిబ్రవరి 3వ తేదీ వరకు మొత్తం 51రోజులపాటు 15,004 గ్రామ సచివాలయాల్లో 1,5లక్షల మ్యాచ్‌లు,680 మండలాల్లో 1,42 లక్షల మ్యాచ్‌లు,175నియోజకవర్గాల్లో 5,250, జిల్లా స్థాయిలో 26 చోట్ల 312, చివరిగా రాష్ట్రస్థాయిలో 250,మొత్తంగా అన్ని స్థా

≫2



అధికారులతో సమీక్ష జరుపుతున్న మంత్రి సురేష్

## డిసెంబర్‌కు మరో 68 వేల టిడ్కో ఇళ్లు

### మంత్రి ఆదిమూలపు సురేష్

**ఒంగోలు, నవంబర్27, ప్రభాతవార్త ప్రతినిధి:** నిర్ధేశించిన లక్ష్యం మేరకు టిడ్కో ఇళ్లను త్వరగా పూర్తిచేయాలని రాష్ట్ర పురపాలక, పట్టణాభివృద్ధిశాఖ మంత్రి డాక్టర్ ఆదిమూలపు సురేష్ అధికారులను ఆదేశించారు. విజయవాడలోని క్యాంపు కార్యాలయంలో మంగళవారం ఆయన ఆధికారులతో సమీక్ష జరిపారు. ఇప్పటికే 54 ప్రాంతాల్లో 81,474 ఇళ్లను ప్రారంభించి, లబ్దిదారులకు అందజేయటం జరిగిందన్నారు. డిసెంబర్‌నాటికి లక్ష 50 వేల ఇళ్ల

≫2



## లోకేష్ 'యువగళం' మళ్లీ ప్రారంభం

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో , నవంబర్ 27, ప్రభాతవార్త:** సంక్షోభాలు, పోరాటాలు టిడిపికి కొత్త కాదని ఎన్టీఆర్ దగ్గర నుండి చంద్రబాబు వరకూ అనేక సంక్షోభాలు చూసామని టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పేర్కొన్నారు. అంబేద్కర్ కోనసీమ జిల్లా రాజోలు నియోజకవర్గంలో యువగళం పాదయాత్ర సోమవారం పునం ప్రారంభం చేశారు. పొదలాడ నుంచి 10.19 నిమిషాలకి ముహుర్త ంగా ప్రారంభించారు. అక్కడ నుంచి తాటిపాక సెంటర్ చేరుకుని బహిరంగ సభలో ఆయన మాట్లాడుతూ ముందుగా పాదయాత్రకు 79 రోజులు బ్రేక్ ఇచ్చినందుకు మీరు నన్ను క్షమించాలని ప్రజలను కోరారు. ఒక పక్క యువగళం, మరోపక్క చంద్రబాబు భవిష్యత్తుకి గ్యారంటీ, మరో పక్క పవన్‌కళ్యాణ్ వారాహి యాత్ర జరుగుతుండగా ఈ కార్యక్రమాలు ఆపాలనే అక్రమ కేసులు బనాయించారని వైఎస్సార్‌సిపి అధినేత జగన్‌పై ధ్వజమెత్తారు. చంద్రబాబు అరెస్టుపై గ్రామస్థాయి నుండి మొదలు పెట్టి ఇతర రాష్ట్రాలు, ఇతర దేశాల్లో కూడా చంద్రబాబుకి మద్దతుగా ఉద్యమాలు జరిగాయన్నారు. జనసేన అధినేత పవన్ కళ్యాణ్, దేశంలో ఉన్న అనేకమంది నేతలు చంద్రబాబుకి మద్దతు ఇచ్చారని భయం మన బయోడేటాలో లేదని ప్రకటించారు. ఆ వెంకటేశ్వర స్వామి ఆశీస్సులతో జనవరి 27న నేను యువగళం పాదయాత్ర ప్రారంభించానని 400 రోజులు 4000వేల కిలోమీటర్లు పాద

≫2

## బిసి, ఎస్సీ, ఎస్టీలకు

# 50% రాజ్యాంగ పదవులు



సోమవారం తాడిపత్రిలో జరిగిన సాధికార బస్సు యాత్రలో పాల్గొన్న నాయకులు

### సామాజిక సాధికారత వైఎస్ జగన్ వల్లే జరిగింది

### రాయలసీమలో 8 ఎంపి స్థానాలు ఉంటే 5 ఎస్సీ, బిసిలకే ఇచ్చారు

### తాడిపత్రి బస్సు యాత్రలో మంత్రి ఆలమూరు నాగేశ్వరరావు వెల్లడి

**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో:** ఆంధ్రప్రదేశ్‌లో వైఎస్ఆర్‌సిపి అధికారంలోకి వచ్చిన తర్వాత ఏలూరులో జరిగిన బిసి డిక్లరేషన్‌లో 50 శాతం రాజ్యాంగ పదవులు బిసిలకే ఇస్తానన్న జగనన్న హామీ మేరకు పదవులు ఇచ్చారని మంత్రులు ఆలూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్‌లు పేర్కొన్నారు. వెస్‌ఆర్‌సిపి సాధికార సామాజిక బస్సు యాత్రలో భాగంగా తాడిపత్రిలో బస్సు యాత్రను చేపట్టారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ఆధ్వర్యంలో చేపట్టిన బస్సు యాత్రకు మంత్రులు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఆలమూరు నాగేశ్వరరావు, ఉషాశ్రీ చరణ్ అనంతపురం, హిందూపురం, బాపట్ల ఎంపిలు తాలారి రంగయ్య, గోరంట్ల మాధవ్, నందిగామ సురేష్, అనంతపురం, రాయదుర్గం, పెనుకొండ ఎమ్మెల్యేలు అనంత వెంకటరామిరెడ్డి, కాపు రామచంద్రారెడ్డి, శంకర్‌నారాయణ,వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, రాష్ట్ర పాఠశాల విద్యా సలహాదారులు ఆలూరు సాంబశివారెడ్డి, రాష్ట్ర మైనార్టీ కార్పొరేషన్ అధ్యక్షులు నదీమ్, రజక అభివృద్ధి సంస్థ ఛైర్మన్ చాకలి రంగన్న, జడ్పి ఛైర్మన్ బోయ గిరిజమ్మ, ఎడిసిసి బ్యాంకు ఛైర్మన్ లిఖిత, యాదవ కార్పొరేషన్ ఛైర్మన్ హరీష్‌యాదవ్, కర్నూలు ఎమ్మెల్యే హాఫీజ్‌ఖాన్ ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. కూరగాయల మార్కెట్ సీమపంలోని ఏర్పాటు చేసిన మహాత్మ జ్యోతిరావు పూలే విగ్రహాన్ని

≫2



## 4 నుంచి పార్లమెంటు

### 2న అఖిలపక్ష భేటీ

**న్యూఢిల్లీ, నవంబర్ 27:** పార్లమెంట్ శీతాకాల సమావేశాల షెడ్యూల్ ఖరారైన విషయం తెలిసిందే. డిసెంబర్ 4వ తేదీన సమావేశాలు ప్రారంభం కానున్నాయి. ఈ నేపథ్యంలో డిసెంబర్ 2వ తేదీన అఃలపక్ష సమావేశానికి కేంద్రం పిలు పునిచ్చింది. ఈ మేరకు ప్రభుత్వం తరఫున పార్లమెంటరీ వ్యవహా

≫2



## చంద్రబాబు బెయిలు రద్దుపై

# నేడు 'సుప్రీం'లో విచారణ

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** స్కిల్ డెవలప్‌మెంట్ కేసులో మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబుకు ఏపీ హైకోర్టు ఈ నెల 20వ తేదిన ఇచ్చిన సాధారణ బెయిల్‌ను రద్దు చేయాలని రాష్ట్ర ప్రభుత్వం భారత అత్యున్నత న్యాయస్థానంలో పిటిషన్ దాఖలు చేసింది.ఈ పిటిషన్‌పై ఈ నెల 28వ తేది మరగళవారం సుప్రీం కోర్టు విచారణ నిర్వహించే అవకాశాలున్నాయి. జస్టిస్ బేలా ఎం,త్రివేది, జస్టిస్ సతీష్ చంద్ర శర్మ నేతృత్వంలో 16వ కోర్టులో ఐటం నెంబరు 64కింద ఈ కేసు లిస్టు అయింది. స్కిల్ కేసులో చంద్రబాబు అవినీతికి పాల్పడి,ఆ నిధులను తెలుగుదేశం పార్టీ ఖాతాలకు మళ్లించారనేందుకు సీఐడీ ఎలాంటి ఆధారాలు సమర్పించలేదంటూ చంద్రబాబు తరపు న్యాయవాదులు ఏపీ హైకోర్టు ్టలో వాదించారు.సీఐడి న్యాయ వాదులు తమ వాదనను విన్పించారు. అయితే ఆరోగ్యకారణాలు,చంద్రబాబు తరపు న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని ఏపీ హైకోర్టు చంద్రబాబుకు సాధారణ బెయిల్ ఇచ్చింది.అయితే సందర్భంలో హైకోర్టు న్యాయమూర్తి మిని ట్రయలహా నిర్వహించడంతో పాటు,వాస్తవాలను పరిగణనలోకి తీసుకోవడంలో పొరబడిందని,అందువలన చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని కోరుతూ ఏపీ సీఐడీ సుప్రీం కోర్టును ఈ నెల 21 ఆశ్రయంచింది,మెరిట్స్ పై అభిప్రాయం వ్యక్తం చేయడం ద్వారా హైకోర్టు తన పరిధిని ఉల్లంఘించిందని, చంద్రబాబు బెయిల్ రద్దు చేయాలని సీఐడీ భారత అత్యున్నత న్యాయస్థానాన్ని అభ్యర్ధించింది.ఇదే క్రమంలో చంద్రబాబుకేసుల్లో సుప్రీంకోర్టు ధర్మాసనం క్వాష్ పిటిషన్ అంశంలో తీర్పును ఇప్పటికే రిజర్వ్ చేసింది.ఈ తీర్పు ఈ నెలాఖరుకు వెలువడే అవకాశం ఉంది.ఎందుకంటే చంద్రబాబు ఫైబర్‌నెట్ కేసులో ముందస్తు బెయిల్‌పై పిటిషన్‌పై విచారణను ఈ నెల 30కి వాయిదా వేసింది.ఈ లోపుగా క్వాష్ పిటిషన్‌పై తీర్పును వెలువరిస్తామని స్పష్టం చేసింది.

**చంద్రబాబు,కొల్లు రవీంద్రల ముందస్తు బెయిల్‌పై తీర్పు రిజర్వు చేసిన ఏపీ హైకోర్టు**

మద్యం కేసులో తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు,మాజీ మంత్రి కొల్లు రవీంద్రబాబు దాఖలు చేసిన ముందస్తు బెయిల్ పిటిషన్లపై హైకోర్టులో వాదనలు ముగిసాయి.తీర్పును ఉన్నత న్యాయస్థానం రిజర్వు చేసింది.ఈ కేసులో తుది తీర్పు వచ్చే వరకు తొందరపాటు చర్యలొద్దని ఏపీ సీఐడీని హైకోర్టు ఆదేశించింది.ఈ నెల 23న జరిగిన విచారణలో చంద్రబాబు తరఫున సీనియర్ న్యాయవాదులు నాగముత్తు, దమ్మాలపాటి శ్రీనివాస్ వాదనలు వినిపించారు.మద్యం దుకాణాల లైసెన్స్ దారులకు 2015-17సంవత్సరాల్లో

≫2



సోమవారం తిరుమలలోని రంగనాయకుల మండపం వద్ద ప్రధాని మోదీకి వేదాశీర్వచనం చేస్తున్న వేదపండితులు

# అంబేద్కర్ స్మృతివనం

≫జారీ చేసారు.పనులు నిర్దేశించుకున్న గడువులోగా కచ్చితంగా పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.చరిత్రలో విజయవాడకు ఒక ప్రాధాన్యత ఉంది.అది మరింతగా పెరగాలన్నారు. ఇదే సందర్భంలో కృష్ణలంక ప్రాంతంలో నిర్మించిన రక్షణగోడ పొడువునా 1.2 కిలో మీటర్లు సుందరీకరణ పనులపై పలు ప్రతిపాదనలను సీఎం జగన్ అధికారుల ద్వారా తెలుసుకున్నారు. ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,పురపాలక,పట్టణాభివృద్ధి శాఖ మంత్రి ఆదిమూలపు సురేష్,సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున, పురపాలక,పట్టణాభివృద్ధిశాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వై.శ్రీలక్ష్మి, ఏపీఐఐసీ ఎండీ ప్రవీణ్‌కుమార్, ఎన్టీఆర్ జిల్లా కలెక్టర్ ఎస్.ఢిల్లీరావు,విజయవాడ మున్సిపల్ కమిషనర్ స్వప్నిల్ దినకర్ పుండ్కర్ ఇతర ఉన్నతాధికారులు ఈకార్యక్రమంలో పాల్గొన్నారు.

**అంబేద్కర్ స్మృతివనం పనులను పరిశీలించిన మంత్రుల బృందం:** విజయవాడలో ఏపీ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మిస్తున్న అంబేద్కర్ 125 అడుగుల విగ్రహం,స్మృతివనం పనులను రాష్ట్రమంత్రులు,అధికారుల బృందం పరిశీలించింది. అత్యంత భారీ ఎత్తున నిర్మిస్తున్న ఈ స్మృతివనం పనులు దాదాపు పూర్తయ్యాయి.నిజానికి నవంబరు26న ఈ విగ్రహ ఆవిష్కరణ జరగాల్సి వుంది.అయితే స్మృతివనంలో సమావేశ ప్రాంగణం, గ్రంథాలయం.చారిత్రక ఘట్టాల చిత్రాలు పూర్తి స్థాయిలో ఏర్పాటయిన తరువాతనే స్మృతివనాన్ని అందుబాటులోకి తీసుకుని రావాలని ఆదేశించడంతో ఆ దిశలో ప్రభుత్వం అడుగులు వేస్తోంది.ఈ స్మృతివనం నిర్మాణం పనులను పరిశీలించిన తరువాత ఉపముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ,సాంఘిక సంక్షేమశాఖా మంత్రి మెరుగు నాగార్జున మీడియాతో మాట్లాడుతూ విజయవాడలో అంబేద్కర్ స్మృతివనం ప్రపంచ పర్యాటక ప్రదేశంగా మారుతుందన్నారు. జిల్లా కలెక్టర్ ఢిల్లీరావు,సాంఘిక సంక్షేమశాఖ డిప్యూటీ డైరెక్టర్ బీవీ విజయశాంతి,ఎస్సీ కమిషన్ సభ్యులు కాశీ పుల్లారావు, దళిత ఛాంబర్ ఆఫ్ కామర్స్ స్టేట్ కోఆర్డినేటర్ కేవీ రమణారావు, మేదర సురేష్,కేపీసి ప్రాజెక్ట్ సీఎండీ కె.అనిల్‌కుమార్,డైరెక్టర్ వాసుదేవరావు, సీఈ నరసింహారావు, ప్రాజెక్టు మేనేజర్లు కె.కృష్ణ మోహన్, జావీద్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు 'సుప్రీం'లో విచారణ

≫ప్రివిలేజ్ ఫీజు విధింపు నిబంధన తొలగింపునకు ప్రతిపాదించిన ఫైలు అప్పటి సీఎం చంద్రబాబు వద్ద వెళ్లలేదని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు.అప్పటి ఎక్సైజ్ శాఖ మంత్రి, కమిషనర్ స్థాయిలో నిర్ణయం తీసుకున్నారని పేర్కొన్నారు. ఫైలును ఆర్థికశాఖకు పంపకే పోవడాన్ని సీఐడీ ఆక్షేపించడం సరికాదని,ఈ విషయంలో ప్రత్యేక ప్రధాన కార్యదర్శి నిర్ణయం తీసుకోవాలని తెలిపారు.అందుకు అప్పటి సీఎం, మంత్రిని బాధ్యులను చేయడం సరికాదన్నారు. పిటిషనర్‌పై దురుద్దేశపూర్వకంగా కేసునమోదు చేసారని, ముందస్తు బెయిల్‌మంజూరు చేయాలని కోరారు. ఈ కేసులో హైకోర్టు నేడు తీర్పును రిజర్వు చేస్తూ తొందరపాటు చర్యలు వద్దని సీఐడీని హైకోర్టు ఆదేశించింది.గత ప్రభుత్వ హయాంలో మద్యం కంపెనీలకు అనుచిత లబ్ధి చేకూరేలా నిర్ణయాలు తీసుకున్నారన్న ఆరోపణ తో బేవరేజెస్ కార్పొరేషన్ ఎండీ వాసుదేవరెడ్డి ఫిర్యాదు ఆధారంగా చంద్రబాబు,కొల్లు రవీంద్ర, ఎక్సైజ్ శాఖ కమిషనర్‌పై సీఐడీ కేసు నమోదు చేసింది.

# యువ క్రీడాకారుల కోసం 'ఆడుదాం..ఆంధ్ర'

≫ యిల్లో 2.99లక్షల మ్యాచ్‌లు నిర్వహించనుంది.ఈ రోజు సోమవారం నుంచి ఆటలకు రిజిస్ట్రేషన్ల ప్రక్రియ ప్రారంభమవుతుంది.ఈ పోటీల ముగింపు విశాఖ పట్టణంలో జరుగుతుంది.15ఏళ్లకుపైబడిన వారు సచివాలయాలతో పాటు,నిర్దేశిత వెబ్ 1902 నంబరు ద్వారా పేరు నమోదు చేసుకోవచ్చు. ఆడుదాం ఆంధ్రా రిజిస్ట్రేషనలు సందర్భంగానే సీఎం జగన్ వైట్‌బోర్డు(వేదికగా రాష్ట్ర యువతకు తన సందేశాన్ని ఇచ్చారు.క్రీడలు మనిషికి మధ్య మానవీయ సంబంధాలను వృద్ధి చేయడంతో పాటు,మనం రాష్ట్రానికి చేయాల్సిన బాధ్యతను గుర్తు చేస్తాయన్నారు.మన క్రీడాకారులు బాడ్మింటిన్,హాకీ,అర్చరీ,క్రికెట్, కబడ్డీ, చెస్‌లతో సహా అనేక క్రీడాంశాల్లో జాతీయ,అంత అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపును పొందారన్నారు.వాళ్ళు ఆయా దేశాల్లో పోటీల్లో పాల్గొని పతకాలు సాధిస్తుంటే ఎంతో సంతోషంగా ఉంటుందన్నారు.రాష్ట్రం నుంచి మరింత మంది క్రీడాకారులు తయారు కావాలని,దేశంలోనే మన రాష్ట్రానికి మంచి గుర్తింపు రావాలన్నది తన తలంపు అన్నారు.ఈ క్రీడలకు సంబంధించి స్ఫూర్తిదాయకమైన మస్కట్‌ను మన శాప్ రూపొందించిందన్నారు.ఎంపిక చేసిన క్రీడలే కాకుండా ఇతర ఆటల్లో ప్రతిభావంతులను ప్రోత్సహిస్తామన్నారు.ఆడుదాం.ఆంధ్రాలో క్రీడాకారులు తమ పేర్లు విధిగా నమోదు చేసుకోవాలన్నారు.మనం పూర్వ ప్రాథమిక విద్యాస్థాయి నుంచి పాఠశాలల్లో క్రీడా స్ఫూర్తిని కలిగించే దిశలో చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఆడుదాం.ఆంధ్రాను జయప్రదం చేయాలని ఆయన పిలుపునిచ్చారు.

# లోకేష్ 'యువగళం' మళ్లీ ప్రారంభం

≫యాత్ర చెయ్యాలని నిర్ణయించుకుని కుప్పం నుండి పాదయాత్ర ప్రారంభించానన్నారు. అనేక రంగాల వారితో ముఖాముఖి సమావేశాలు జరిపి టిడిపి, జనసేన అధికారంలోకి వచ్చిన వెంటనే వారి కష్టాలు తీరుస్తానని భరోసా ఇచ్చానన్నారు. ప్రతి వంద కిలోమీటర్ల పాదయాత్రకు గుర్తుగా ప్రత్యేక హామీలు ఇవ్వడం జరిగిందని పాదయాత్ర అడ్డుకుంటే దండయాత్రేనని వైసిపికి హెచ్చరించారు. వాలంటీర్లు, నాయకులు, నామీద కేసులు పెట్టారని అయినా యువగళం, ఆగలేదని, స్కిల్ కేసులో ముందు 3వేల కోట్లు అవినీతి అన్నారని ఆ తర్వాత 370 కోట్లే అన్నారని ఇప్పుడు 27 కోట్లు అంటున్నారన్నారు. అవి కూడా పార్టీ అకౌంట్‌లో వచ్చాయి అంటున్నారని అవి మా కార్యకర్తలు సభ్యత్వం కోసం చెల్లించిన రుసుమని లోకేష్ పేర్కొన్నారు. 53 రోజులు చంద్రబాబును జైల్లో బంధించారని న్యాయానికి సంకెళ్ళు వేశారని ఒక్క ఆధారం అయినా చూపించారా అవినీతి జరిగినట్లు రుజువు చెయ్యగలిగారా అని జగన్‌పై దుమ్మెత్తి పోశారు. నాపై కూడా అనేక కేసులు పెట్టారని సిఐడి విచారణకు పిలిచారని ధైర్యంగా వెళాల్లనని,ఏం పిక్కుంటారో పిక్కోమని చెప్పానన్నారు. తాను తప్పు చేస్తే చంద్రబాబు నన్ను వదిలిపెట్టరని ఆఖరికి మా అమ్మ భువనమ్మ, నాభార్య బ్రాహ్మణిపై కూడా కేసులని భయపెట్టారన్నారు. ఆ మంత్రులకు భయం పరిచయం చేసే బాధ్యత నాదని అయినా మన పోరాటం ఆగలేదన్నారు. ప్రజల కోసం, ప్రజా సమస్యల పరిష్కారం కోసం ఎన్ని ఇబ్బందులు పడినా పట్టించుకున్నామని జైలర్ ఎవరో తెలుసా? చంద్రబాబు మీ తాట తీస్తారు ఇది ఖాయం రాసిపెట్టుకోండంటూ సవాల్ విసిరారు. పేదలకు కట్టిన ఇళ్ళు ఎన్నో తెలుసా? పూర్తి అయ్యేవి కూడా లెక్కస్తే 450 కూడా ఉండవు. పేదలకు కట్టే ఇళ్ళ చిన్న పిల్లాడు చిటికిన వేలితో తోస్తే పడిపోతాయని ఉద్యోగస్తులను వేధిస్తున్నారని వారంలో సిపిఎస్ రద్దుచేస్తా అని 200 వారాలు దాటినా సిపిఎస్ రద్దు చెయ్యలేదని ఆరోపించారు. ఇప్పుడు జిపిఎస్ అంటూ కొత్త డ్రామా అని పోలీసులకు 4 సరెండర్, 8 టిఏ, డిఏలు పెండింగ్ పెట్టారు. ఆఖరికి జిపిఎఫ్ డబ్బులు కూడా లేపేశారు. మెడికల్ బిల్లులు కూడా ఇవ్వడం లేదన్నారు. జీఓ 79 రద్దు చేస్తాం. అలవెన్స్ యదాతథంగా ఇస్తామన్నారు. బీసీలు పడుతున్న కష్టాలు నేను చూశాను. 26వేల బీసీలపై అక్రమ కేసులు, నిధులు, కుర్చీలు లేని కార్పొరేషన్లని ఎద్దేవా చేశారు. టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే ఉపకులాల వారీగా నిధులు, బీసీల కోసం ప్రత్యేక రక్షణ చట్టం తీసుకొస్తామన్నారు. 27 దళిత సంక్షేమ కార్యక్రమాలు రద్దని ఇదేనా దళితులకు ఇచ్చే గౌరవమని టిడిపి అధికారంలోకి వచ్చిన వెంటనే దళితులను వేధించిన వారిని కఠినంగా శిక్షిస్తామని రద్దు చేసిన 27 దళిత సంక్షేమ కార్యక్రమాలను తిరిగి ప్రారంభిస్తామని లోకేష్ ప్రకటించారు. జిల్లా ప్రజలు చూపించే మమకారం, వెటకారం రెండూ సూపర్ అన్నారు. ఎన్నికల ముందు రాజోలు నియోజకవర్గానికి అనేక హామీలు ఇచ్చిన జగన్మోహనరెడ్డి పట్టించుకోలేదన్నారు. ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా నుండి 5గురు మంత్రులు అయ్యారని కానీ జిల్లాకి చేసింది సున్నా అని ఒక మంత్రి పేషీలో జీతాలు ఇవ్వలేదని పేషీకి తాళం వేశారని ఇంకో మంత్రి ఖజానాకు కన్నం వేస్తే ఉద్యోగం పోయిందని మిగిలిన వాళ్లకు అసలు వారి శాఖ ఏంటో కూడా తెలియదని విమర్శించారు.



తాడిపత్రి బస్సుయాత్రకు హాజరైన జనసందోహం

# 50% రాజ్యాంగ పదవులు

≫మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి, ఎమ్మెల్యే కేతిరెడ్డి పెద్దారెడ్డి ప్రారంభించారు. అనంతరం శ్రీ ఉగ్రనరసింహేశ్వర స్వామి ఆలయంలో పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వైఎస్ ఆర్‌సిపి కార్యాలయం వద్ద నుంచి సామాజిక బస్సు యాత్ర ప్రారంభమైంది. ఎమ్మెల్యే పెద్దారెడ్డి కుమారులు హర్షవర్ధన్‌రెడ్డి నుంచి సాయిప్రతాప్‌రెడ్డిలతో పాదయాత్రతో సుమారు 2వేల మంది కార్యకర్తలు కలిసి వైఎస్ఆర్ సర్కిల్‌లో ఏర్పాటు చేసిన బస్సు యాత్ర సభ ప్రాంగణానికి చేరుకున్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి ముఖ్య అతిథులందరూ బస్సు యాత్రలో బయల్దేరి సిద్ది భాష దర్గా వద్దకు వచ్చిన వెంటనే ఎమ్మెల్యే పెద్దారెడ్డి కర్నూలు ఎమ్మెల్యే హఫీజ్ ఖాన్ దర్గాలకు వెళ్లి ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అక్కడ గజమాలతో ముఖ్య అతిథులను సన్మానించారు. అనంతరం ఏర్పాటు చేసిన సభలో మంత్రి కారుమూరి నాగేశ్వ రరావు మాట్లాడుతూ ఏలూరు బిసి డిక్లరేషన్ జగన్‌మోహన్‌రెడ్డి ఇచ్చిన హామీ మేరకు పూర్తి స్థాయిలో అమలు చేశారన్నారు. యాదవ కులానికి గుర్తింపు ఇచ్చిన ఉగురు ఎమ్మెల్యేలు నలుగురు ఎమ్మెల్సీలు ఇచ్చిన ఘనత జగన్ మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. చంద్రబాబు నాయుడు బీసీలను రాజ్య సభకు పంపలేదన్నారు. చంద్రబాబు సిద్ధాంతం దాచుకో..దోచుకో అన్నారు. నాలుగున్నర సంవత్సరాలలో సామాజిక సాధికారత అంటే ఏంటో జగన్‌మోహన్‌రెడ్డి చేసి చూపించా రన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో చదివే విద్యార్థులు ఇంగ్లీష్‌లో మాట్లాడుతుంటే ప్రపంచమంతా ఏపి వైపు చూస్తోందని వారిని చూసి చంద్రబాబు సిగ్గుపడాలన్నారు. మంత్రి ఉషాశ్రీ చరణ్ మాట్లాడుతూ. ఎస్సీ, ఎస్టీ, బిసిలు ఎలాంటి రాజకీయ కుటుంబం నుంచి రాకపోయినప్పటికీ తమ పార్టీలో సీట్లు ఇచ్చి గెలిపించిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి చేపట్టిన సంక్షేమ కార్యక్రమాలు ప్రజలందరి వద్దకు నేరుగా వెళ్తున్నాయన్నారు. తాడిపత్రిలో జేసీ సోదరులు బిసి, ఎస్సీ, ఎస్టీలు అంటే తక్కువ చూపు చూసేవారని కురవ కులంలో పుట్టిన తనకు రాజకీయ అనుభవం లేకపోయినా ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలిపించి మంత్రి పదవి కట్టబెట్టారన్నారు. రాబోయే ఎన్నికల్లో మరోసారి వైఎస్ఆర్‌సిపి పార్టీకి ఓట్లు వేసి జగన్మోహన్‌రెడ్డిని ముఖ్యమంత్రిని చేసి పెద్దారెడ్డిని ఎమ్మెల్యేగా గెలిపించాలని కోరారు. వైఎస్ఆర్‌సిపి జిల్లా అధ్యక్షులు పైలా నరసింహయ్య, యాదవ కార్పొరేషన్ చైర్మన్ హరీష్ యాదవ్, ఎంపి తలారి రంగయ్యలు మాట్లాడుతూ రావాలి జగన్ కావాలి జగన్ అనే నినాదంతో ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారన్నారు. ఎమ్మెల్యే పెద్దారెడ్డి మాట్లాడుతూ మున్సిపల్ ఎన్నికల సమయంలో చైర్మన్ స్థానాన్ని సంవత్సరానికి ఒకరికి కేటాయిస్తానని జెసి ప్రభాకర్‌రెడ్డి ప్రకటించి హామీని తుంగలో తొక్కారన్నారు. ఎన్నికల సమయంలో యాక్టింగ్ చేసుకుంటూ సేవ్ తాడిపత్రి అని కన్నీరు కారుస్తూ ప్రజల వద్దకు వెళ్లి వార్డు కౌన్సిలర్‌గా గెలుపొందిన టిడిపి నాయకులందరిని తీసుకొని ఒక హోటల సమావేశపరిచి తాము పార్టీ మారమని మసీదులో ఖురాన్, క్రైస్తవులకు బైబిల్, హిందువులకు భగవద్గీతపై ప్రమాణం చేయించి మున్సిపల్ చైర్మన్‌గా బాధ్యతలు స్వీకరించారన్నారు. మీరు ఎవరైనా చైర్మన్ అయితే ఎమ్మెల్యే భయపెట్టి పదవి నుంచి దించేస్తారని కౌన్సిలర్లకు చెప్పి తానే మున్సిపల్ చైర్మన్‌గా కొనసాగుతున్నారన్నారు.

# మరో 68 వేల టిడ్కో ఇళ్లు

≫అందించటం లక్ష్యం అని తెలిపారు.అందులో భాగంగా మరో 68,526 ఇళ్లు పూర్తిచేసి లబ్దిదారులకు అందించటం జరుగుతుందన్నారు.. ఈమేరకు అధికారులు చర్యలు తీసుకోవాలని మంత్రి ఆదేశించారు.. ప్రస్తుతం 24వేల ఇళ్లు ప్రారంభానికి సిద్ధంగా ఉన్నాయని అధికారులు మంత్రికి వివరించటంతో వెంటనే ప్రారంభానికి ఏర్పాట్లు చేయాలని మంత్రి సూచించారు.. లబ్దిదారులకు ఇళ్లు అప్పగించే చోట్ల రోడ్లు, డ్రైనేజీ, నీటి సరఫరా, విద్యుత్ వంటి ఇతర అన్ని మౌలిక సదుపాయాలు తప్పనిసరిగా ఉండాలని అధికారులను ఆదేశించారు.. సమావేశంలో టిడ్కో ఎండి సిహెచ్. శ్రీధర్, సిఇ మరియన్న ఇతర అధికారులు పాల్గొన్నారు.

# మంత్రి చెల్లుబోయిన వేణుకు అస్వస్థత

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్త ప్రతినిధి:** ఏపీ సమాచార శాఖ మంత్రి చెల్లుబోయిన వేణుగోపాల కృష్ణ తీవ్ర అస్వస్థతకు గురయ్యారు. ఆయన నేడు రామచంద్రాపురం నుంచి తిరుపతి వెళ్తున్నారు.మంగళగిరి సమీపంలో ఉన్నట్లుండి ఛాతీ భాగంలో నొప్పి అన్పించడంతో వెంటనే ఆయనను విజయవాడ జీజీహెచ్‌కు తీసుకుని వెళ్ళారు.అక్కడ ఆయన వైద్యుల చికిత్స అందించడంతో తెరుకున్నారు.ఆయన హృద్రోగ సమస్యతో ఇబ్బందిపడలేదని, జీర్ణసంబంధ సమస్య కారణంగా ఇబ్బంది పడ్డారని జీజీహెచ్ వర్గాలు తెలిపాయి.అయితే ఆయనను మెరుగైన చికిత్స కోసం బంధువులు విజయవాడ శివారు మణిపాల్ ఆస్పత్రికి తీసుకుని వెళ్ళారు.ఆస్పత్రిలో ఆయన ఐసియులో ఉంచి 24గంటలు పరిశీలించాలని వైద్యులు సూచించారు.ఆయనకు విశ్రాంతి అవసరమని స్పష్టం చేసారు.



పరిస్థితిని బట్టి ఆయనను మంగళవారం సాయంత్రం గాని, బుధవారం ఉదయంగాని డిశ్చార్జి చేస్తారు. ఇక ఆయనకు గుండెనొప్పి సమస్య రాలేదని ఆయన కుమారుడు చెల్లుబోయిన నరేన్ తెలిపారు.

# 4 నుంచి పార్లమెంటు

≫ రాల మంత్రి ప్రహ్లాద్ జోషి ప్రకటించారు. ఉదయం 11 గంటలకు అఖిలపక్ష సమావేశం నిర్వహించనున్నట్లు వెల్లడించారు. సాధారణంగా పార్లమెంట్ సమావేశాలకు ఒకరోజు ముందు అఖిల పక్ష సమావేశం జరుగుతుంది. అయితే ఈ సారి డిసెంబర్ 3వ తేదీన అయిదు రాష్ట్రాల ఎన్నికల ఫలితాలు వెల్లడికానున్న నేపథ్యంలో పార్లమెంట్ సమావేశాలకు రెండు రోజుల ముందు అన్ని పార్టీలలతో సమావేశం నిర్వహించారు. తృణమూల్ ఎంపి మహువా మొయిత్రాపై క్యాష్ ఫర్ క్వారీ ఆరోపణలపై ఎథిక్స్ కమిటీ నివేదికను కూడా ఈ సెషన్‌లో లోక్‌సభలో ప్రవేశపెట్టనున్నారు. ప్యానెల్ సిఫార్సు చేసిన బహిష్కరణ అమలులోకి రాకముందే సభ నివేదికను ఆమోదించాల్సి ఉంటుంది. డిసెంబర్ 4వ తేదీ నుంచి 22 వరకు మొత్తం 19 రోజులు 15 సిట్టింగులతో ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. ఈ సమావేశాల్లో కీకక బిల్లులను ప్రవేశపెట్టే అవకాశం ఉంది. ఐపిసి, సిఆర్‌పిసి ఎవిడెన్స్ యాక్ట్‌ల సవరణలకు సంబంధించిన బిల్లులు చర్చకు రానున్నాయి. ఈ బిల్లులకు సంబంధించిన మూడు నివేదికలు ఇప్పటికే కేంద్ర హోంశాఖ స్టాండింగ్ కమిటీకి చేరాయి. అదేవిధంగా పార్లమెంట్‌లో పెండింగ్‌లో ఉన్న చీఫ్ ఎలక్షన్ కమిషనర్, ఇతర ఎలక్షన్ కమిషనర్‌ల నియామకానికి సంబంధించిన బిల్లులపై కూడా ఈ సమావేశాల్లో చర్చ జరగనుంది. వాస్తవానికి పార్లమెంట్ శీతాకాల సమావేశాలు ప్రతి యేడాది నవంబర్ మూడో వారంలో ప్రారంభమై క్రిస్మస్ పండుగకు ముందు ముగుస్తాయి. కానీ ఈ సారి అయిదు రాష్ట్రాల అసెంబ్లీ ఎన్నికల నేపథ్యంలో ఆలస్యంగా పార్లమెంట్ వింటర్ సెషన్ మొదలవుతున్నది. ఎప్పటిలాగే క్రిస్మస్ పండుగకు ముందు సెషన్ ముగియనుంది.

SINGAM KUIL YELLOW MONDAY
DrawDate on:27/11/23

| DAY - SINGAM SERIES Dr No:215 | DAY - KUIL SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 527263 | 1st Prize Rs.100000/- 651138 |
| 2nd Prize Rs.7000/- 59726 | 2nd Prize Rs.7000/- 73976 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 13017 27563 27986 40187 49783 | 00898 02570 17407 36854 46305 |
| 54602 54753 58242 74033 89035 | 58086 66259 66554 81214 94309 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1098 1496 2288 3196 5183 5472 6127 | 1506 1739 2380 4239 5085 6831 9740 |
| 6340 8193 8639 | 9805 9830 9887 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0308 0711 0946 3453 4537 5961 6811 | 0962 2103 2150 4829 5851 5865 6186 |
| 7223 7319 7404 | 7347 8352 8847 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0034 0745 2063 4410 5955 7028 8273 | 0024 1863 3118 4352 5591 7415 8839 |
| 0081 0765 2323 4524 5978 7087 8486 | 0042 1865 3124 4376 5817 7416 8864 |
| 0110 0786 2450 4549 6043 7155 8616 | 0222 1976 3172 4538 5844 7582 8954 |
| 0155 0811 2457 4666 6170 7290 8712 | 0257 2135 3236 4572 5888 7759 8995 |
| 0166 0984 2601 4700 6334 7538 8930 | 0295 2289 3331 4613 6075 7965 9118 |
| 0209 1089 2715 4852 6400 7890 8951 | 0343 2329 3399 4704 6276 8007 9233 |
| 0294 1338 2755 4980 6421 7916 9283 | 0733 2527 3415 4726 6605 8062 9404 |
| 0346 1342 3382 5002 6500 7926 9797 | 1093 2594 3489 4859 6619 8104 9628 |
| 0360 1404 3502 5202 6568 7951 9898 | 1288 2689 3506 4882 6629 8145 9899 |
| 0378 1493 3545 5341 6621 7960 9915 | 1313 2744 3511 5098 6642 8174 9917 |
| 0398 1569 3569 5390 6723 8059 | 1455 2749 3717 5124 6946 8212 |
| 0451 1574 3592 5451 6739 8067 | 1540 2880 3757 5185 7110 8271 |
| 0518 1767 4333 5679 6806 8124 | 1560 2888 3818 5285 7192 8370 |
| 0579 1953 4395 5748 6823 8231 | 1736 2927 4145 5452 7292 8415 |
| 0663 2032 4409 5849 6864 8263 | 1850 3062 4314 5582 7397 8456 |

ROSA DEAR ROYAL MONDAY
DrawDate on:27/11/23

| DAY - ROSA SERIES Dr No:215 | DAY - DEAR SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.100000/- 841390 | 1st Prize Rs.100000/- 972625 |
| 2nd Prize Rs.7000/- 36079 | 2nd Prize Rs.7000/- 48436 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00508 04882 11037 13116 16210 | 08970 11105 13267 15370 27894 |
| 21113 24307 46911 65442 86757 | 47536 47754 55673 60088 90487 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 3020 3936 3976 4456 5479 5610 6168 | 0410 0993 2045 3880 4647 5690 6381 |
| 6600 7693 8565 | 7720 7849 8757 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0038 1945 2810 3553 5216 5831 6328 | 1528 1766 2519 3014 3946 3988 5698 |
| 6916 7160 7456 | 5702 7270 7663 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0009 1648 2703 4375 5749 7167 8489 | 0060 1618 2655 4730 5786 7295 8885 |
| 0120 1686 2963 4461 5794 7351 8677 | 0111 1648 2667 5228 5903 7306 8926 |
| 0162 1730 3295 4488 5796 7374 8751 | 0118 1703 3099 5232 6026 7463 9173 |
| 0236 1775 3310 4732 6094 7447 8955 | 0136 1876 3442 5287 6093 7511 9278 |
| 0311 1883 3348 4908 6098 7478 9109 | 0142 2014 3572 5294 6195 7709 9503 |
| 0525 1933 3467 4999 6113 7728 9450 | 0185 2128 3643 5353 6332 7816 9514 |
| 0951 2032 3567 5042 6115 7811 9456 | 0397 2171 3743 5413 6506 7828 9540 |
| 1128 2036 3702 5090 6202 8015 9523 | 0522 2190 3812 5561 6515 7880 9543 |
| 1152 2099 3767 5104 6323 8093 9568 | 0671 2232 3845 5629 6550 8129 9705 |
| 1264 2162 3988 5187 6347 8178 9769 | 0912 2330 3999 5641 6688 8166 9993 |
| 1271 2460 4002 5240 6423 8259 | 0965 2344 4013 5716 6701 8352 |
| 1301 2498 4010 5441 6476 8352 | 0969 2441 4310 5746 6953 8597 |
| 1421 2629 4082 5519 6543 8409 | 1248 2443 4522 5755 7152 8600 |
| 1467 2665 4087 5742 6763 8440 | 1300 2603 4595 5759 7195 8606 |
| 1596 2674 4157 5744 6867 8444 | 1522 2645 4660 5765 7274 8822 |

THANGAM VAIRAM LUCK MONDAY
DrawDate on:27/11/23

| DAY - THANGAM SERIES Dr No:215 | DAY - VAIRAM SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.100000/- 216649 | 1st Prize Rs.50000/- 768251 |
| 2nd Prize Rs.7000/- 81628 | 2nd Prize Rs.7000/- 65789 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00906 10778 12089 23122 28516 | 00091 14331 14990 31211 48514 |
| 32064 67485 68179 79924 80910 | 50206 56027 70744 80300 84519 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1401 3256 4941 5135 6054 6279 6582 | 0190 2521 2817 3672 5463 6997 7534 |
| 6966 7443 8051 | 9230 9621 9763 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1092 1204 1266 2158 2405 4150 4905 | 0317 1627 1642 2728 3796 3964 7053 |
| 5130 5390 6884 | 8139 8367 9475 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0029 1723 3606 5359 6625 7692 8984 | 0120 1051 2435 4185 5404 7302 9013 |
| 0189 1872 3884 5415 6676 7729 9018 | 0196 1096 2522 4227 5412 7328 9161 |
| 0369 1878 4012 5464 6772 7766 9041 | 0221 1100 2580 4319 5713 7480 9170 |
| 0459 1972 4134 5510 6801 7801 9259 | 0276 1107 2684 4326 5830 7557 9231 |
| 0612 2027 4314 5758 6862 8067 9268 | 0298 1138 2938 4334 5999 7686 9268 |
| 0689 2093 4573 5881 7046 8138 9337 | 0382 1348 3042 4418 6183 7700 9500 |
| 0791 2130 4666 5945 7073 8148 9398 | 0479 1531 3112 4421 6311 7962 9593 |
| 1005 2500 4700 6107 7154 8183 9454 | 0488 1534 3134 4426 6482 8104 9651 |
| 1184 2634 4779 6238 7155 8235 9497 | 0588 1574 3416 4595 6533 8186 9708 |
| 1371 2807 4933 6268 7383 8388 9705 | 0677 1591 3425 4755 6608 8372 9941 |
| 1374 2895 4985 6301 7420 8685 | 0735 1727 3431 4765 6674 8416 |
| 1391 3114 4996 6307 7428 8710 | 0845 1986 3475 4796 6722 8419 |
| 1550 3155 5046 6510 7453 8875 | 0857 2303 3570 5200 7198 8528 |
| 1636 3257 5054 6538 7467 8921 | 0944 2360 3716 5267 7269 8566 |
| 1658 3457 5121 6562 7505 8947 | 0988 2398 3918 5351 7281 8992 |

NALLANERAM MANI LUCK MONDAY
DrawDate on:27/11/23

| DAY - NALLANERAM SERIES Dr No:215 | DAY - MANI SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 526145 | 1st Prize Rs.50000/- 965550 |
| 2nd Prize Rs.7000/- 71993 | 2nd Prize Rs.7000/- 85596 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00814 02432 13098 17554 18510 | 12756 49313 59511 61503 70994 |
| 20848 27349 35806 41460 98689 | 80859 86520 89636 91274 96073 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 0393 0758 1054 1479 3453 4112 6338 | 0557 0708 3323 3375 3938 4883 6566 |
| 7867 9247 9573 | 8292 8470 8957 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1916 1924 2000 3216 3320 4157 4889 | 0881 2182 3657 5994 6917 7175 7824 |
| 5570 6357 9081 | 7854 9243 9877 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0038 1811 3621 4999 6879 7967 8948 | 0000 1087 2814 4010 5661 7978 9046 |
| 0200 1910 3718 5088 6920 8068 9129 | 0060 1104 2870 4059 5701 8004 9103 |
| 0205 1956 3766 5165 6962 8143 9219 | 0099 1189 3000 4204 5918 8105 9179 |
| 0305 1992 3870 5184 7068 8177 9382 | 0100 1413 3055 4388 6132 8155 9197 |
| 0506 2001 3874 5457 7072 8212 9471 | 0108 1416 3066 4672 6180 8203 9207 |
| 0509 2490 4225 5508 7193 8245 9474 | 0122 1431 3093 4740 6342 8224 9229 |
| 0604 2631 4230 5611 7239 8403 9500 | 0176 1485 3163 4772 6824 8322 9323 |
| 0720 2632 4349 5689 7305 8462 9534 | 0186 1487 3272 4846 6947 8351 9447 |
| 0749 2758 4380 5814 7376 8463 9854 | 0189 1641 3355 4854 7034 8403 9553 |
| 0908 2946 4412 6029 7441 8489 9863 | 0222 1800 3518 4936 7348 8510 9781 |
| 0978 3118 4423 6159 7688 8560 | 0296 1889 3575 5000 7390 8568 |
| 1067 3250 4482 6295 7732 8602 | 0401 2197 3703 5024 7693 8683 |
| 1746 3280 4549 6482 7791 8658 | 0629 2206 3806 5386 7768 8905 |
| 1774 3292 4717 6663 7932 8896 | 0742 2713 3967 5569 7835 8955 |
| 1804 3525 4834 6706 7942 8943 | 0940 2743 3978 5577 7913 8994 |

KUMARAN VISHNU SUN MONDAY
DrawDate on:27/11/23

| DAY - KUMARAN SERIES Dr No:215 | DAY - VISHNU SERIES Dr No:215 |
|---|---|
| 1st Prize Rs.50000/- 955717 | 1st Prize Rs.50000/- 836633 |
| 2nd Prize Rs.7000/- 46264 | 2nd Prize Rs.7000/- 52305 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 00629 04119 05100 16727 24713 | 14438 26303 28244 32629 36336 |
| 54554 67780 74935 85201 88983 | 39832 43442 60986 66519 73192 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 1927 2002 2106 2959 4606 5217 5537 | 0462 1937 3863 4473 6822 7545 8022 |
| 8009 9817 9873 | 8114 8846 9359 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 1680 1790 1849 3260 3974 4843 5652 | 0180 0408 1179 1809 6028 8193 8312 |
| 9013 9758 9959 | 8879 9757 9992 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0142 2130 3759 5331 6920 7954 9259 | 0007 1806 3038 4601 6268 7764 9197 |
| 0176 2169 3813 5340 7066 7998 9397 | 0148 1928 3146 4624 6329 7910 9198 |
| 0407 2176 4030 5399 7079 8253 9446 | 0528 1943 3219 4876 6355 7944 9278 |
| 0415 2185 4149 5410 7101 8476 9492 | 0839 1962 3282 4886 6478 8202 9316 |
| 0786 2314 4287 5416 7208 8628 9497 | 0993 2019 3396 5029 6578 8252 9550 |
| 0897 2362 4293 5523 7238 8680 9616 | 1087 2066 3488 5089 6594 8335 9595 |
| 1025 2376 4324 6045 7367 8684 9678 | 1195 2170 3553 5471 6763 8427 9735 |
| 1031 2510 4359 6096 7369 8761 9942 | 1241 2292 3875 5704 6871 8689 9834 |
| 1232 2627 4377 6132 7410 8812 9960 | 1296 2363 3879 5820 6901 8750 9889 |
| 1336 3007 4398 6191 7450 8973 9995 | 1458 2657 3910 5876 6963 8850 9929 |
| 1414 3017 4416 6218 7484 9063 | 1461 2799 4026 5986 7250 8853 |
| 1460 3126 4418 6330 7526 9102 | 1504 2838 4037 5997 7292 8954 |
| 1807 3145 4614 6338 7680 9116 | 1607 2886 4276 6008 7474 8981 |
| 1959 3186 4891 6674 7755 9185 | 1651 2933 4298 6038 7704 9004 |
| 2036 3347 5218 6771 7787 9235 | 1767 3003 4427 6070 7708 9157 |

SWARNALAXMI LION PEARL MONDAY
DrawDate on:27/11/23

| DAY - SWARNALAXMI SERIES Dr No:215 | DAY - LION SERIES Dr No:74 |
|---|---|
| 1st Prize Rs.50000/- 258433 | 1st Prize Rs.50000/- 946707 |
| 2nd Prize Rs.7000/- 82105 | 2nd Prize Rs.7000/- 68970 |
| 3rd Prize Rs.3500/- | 3rd Prize Rs.3500/- |
| 14233 25303 36616 47730 58821 | 13834 24419 35217 46131 57253 |
| 69941 71714 82547 82962 93169 | 68652 79338 81236 92389 92983 |
| 4th Prize Rs.200/- | 4th Prize Rs.200/- |
| 2026 3436 3644 6159 6920 7950 8223 | 0425 1785 1879 2343 2999 4330 6268 |
| 8353 8550 9562 | 9018 9596 9701 |
| 5th Prize Rs.100/- | 5th Prize Rs.100/- |
| 0349 1154 3322 3359 4489 5155 6081 | 0020 0980 2189 3174 3428 4367 5119 |
| 7576 7913 8904 | 7161 7344 9961 |
| 6th Prize Rs.50/- | 6th Prize Rs.50/- |
| 0032 1475 3251 4963 6138 7452 9102 | 0280 2140 3822 4851 6190 7058 9295 |
| 0063 1650 3646 5039 6341 7599 9138 | 0359 2144 3832 4884 6240 7251 9340 |
| 0171 1782 3671 5074 6343 7771 9177 | 0483 2206 3940 4993 6417 7444 9349 |
| 0193 1866 3676 5133 6365 7806 9307 | 0807 2523 3985 5026 6465 7571 9359 |
| 0224 1918 3685 5316 6527 8153 9379 | 0879 2641 3993 5059 6500 8125 9449 |
| 0460 2046 3739 5370 6623 8197 9458 | 0880 2657 4031 5204 6618 8180 9513 |
| 0499 2283 4024 5468 6886 8309 9486 | 1128 2751 4040 5308 6661 8181 9524 |
| 0622 2605 4057 5477 6974 8352 9620 | 1139 2793 4053 5477 6666 8283 9777 |
| 0695 2629 4280 5508 6984 8459 9793 | 1238 2896 4078 5513 6755 8301 9917 |
| 0790 2633 4384 5625 7105 8523 9886 | 1360 3198 4120 5711 6780 8660 9998 |
| 0856 2668 4435 5858 7200 8544 | 1412 3382 4149 5761 6839 8806 |
| 1091 2757 4440 5908 7249 8571 | 1575 3611 4645 5860 6899 8817 |
| 1110 2797 4543 5921 7265 8676 | 1656 3659 4742 5864 6941 8838 |
| 1198 2983 4679 6024 7349 8678 | 1697 3706 4774 6095 6952 8953 |
| 1290 3153 4826 6048 7387 8975 | 1831 3780 4783 6109 7024 9271 |

## వారం - వర్జ్యం

తేది : 28-11-2023, మంగళవారం
శ్రీ శోభకృత్ నామ సంవత్సరం,
కార్తీకమాసం, దక్షిణాయనం,
శరదృతువు, బహుళపక్షం
బ.పాడ్యమి మ.2.05, రోహిణి మ.1.31,
వ.రా.7.13-8.51, దు.ఉ.8.33-9.18
2) రా.10.38-11.29
శుభసమయం ఉ.7.00-7.45, అనురాధ కార్తె
రాహుకాలం మ.3.00-4.30 వరకు

## వార్తాఫలం

**మేషం:** పనులపట్ల మీ శ్రద్ధ తగ్గినట్లు అనిపిస్తుంది. అయినప్పటికీ అదృష్టం అండగా నిలుస్తుంది. వస్తులాభం.

**వృషభం:** ఇతరులకు మీ వంతు సహాయ సహకారాలను అందిస్తారు. నూతన వస్తువులను కొనుగోలు చేస్తారు.

**మిథునం:** కోర్టు వ్యవహారాలలో అనుకూలమైన మార్పులు చోటు చేసుకుంటాయి.

**కర్కాటకం:** అనుకూలమైన ఓ సమాచారాన్ని సకాలంలో అందుకుంటారు.

**సింహం:** శ్రమకు తగిన గుర్తింపును పోరాడి తెచ్చుకుంటారు. ఆశించిన సెలవులు మంజూరవుతాయి.

**కన్య:** ఆదాయ మార్గాలు వృద్ధి చేసుకునే విషయమై దీర్ఘాలోచనలు సాగిస్తారు. దైవ దర్శనం.

**తుల:** వృత్తి వ్యాపారాభివృద్ధికి దోహద పడే ప్రణాళికలను అమలు పరుస్తారు.

**వృశ్చికం:** మధ్యవర్తిత్వాలు లాభించవు. సన్నిహిత వర్గం అందుబాటులో ఉంటారు.

**ధనుస్సు:** షేర్లు, భూముల క్రయవిక్రయాలలో స్వల్ప లాభ సూచన. ఒప్పందాలు లాభిస్తాయి.

**మకరం:** నూతన గృహం కొనుగోలు యత్నాలు దాదాపు పూర్తవుతాయి.

**కుంభం:** శాస్త్రసాంకేతిక విషయాలపైన ఆసక్తిని చూపుతారు.

**మీనం:** నేడు జరిపే విచారణలు, సంప్రదింపులు, సంభాషణలు అనుకూలఫలితాలను ఇస్తాయి.

- శ్రీమతి ములుగు శివజ్యోతి, కోఠి, హైదరాబాద్

# వాయులింగేశ్వరుని దర్శనం కోసం జనం జాతర

## - వర్షంలోను శివయ్య దర్శనానికి నిరీక్షణ



**శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త** తిరుపతి జిల్లాలోని ప్రముఖ పుణ్యక్షేత్రం శ్రీకాళహస్తీశ్వరాలయానికి రెండు రోజులుగా భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. ఓవైపు కార్తీకమాసం వరుస సెలవులతో ఆలయానికి భక్తులు తండోపతతండాలుగా వస్తున్నారు. ఈ నేపధ్యంలో ఆదివారం రాత్రి నుంచి పట్టణంలో వర్షం కురుస్తుండడంతోపాటు సోమవారం ఓమోస్తారు వర్షం పడడంతో ఆలయంలో వెలసిన స్వామిఅమ్మవార్ల దర్శనానికి తండోపతండాలుగా జనం విచ్చేశారు. దీంతోఆలయం భక్తులతో కిక్కిరిసింది.ఎటు చూసినా భక్త జనమే. ఎటు చూసినా వాహనాల రద్దీయే కనబడింది. వరుస సెలవులతో జిల్లాలోని ఆలయాలు కిట కిట లాడుతున్నాయి. వర్షం కురుస్తున్నా లెక్క చేయక భక్తులు కదలి వచ్చారు. దాంతో వాయులింగేశ్వరుని దర్శనం కోసం భక్త జనులు సతమతమయ్యారు.ఆలయంలో నిర్వహించే మహిమాన్విత రాహుకేతుదోష నివారణ పూజలకు భక్తులు కదలి వచ్చారు.నెల రోజులుగా జనం లేక వెల వెల బోయిన ఆలయం కార్తీకమాసంతో ప్రతిరోజు భక్తులతో కళ కళ లాడుతుంది, అధికారికంగా అందించిన సమాచారం మేరకు 30వేల మంది దర్శించుకున్నారు.ఆలయంలో డెప్యూటీ ఇఓ వెంకటసుబ్బయ్య, ఎఇఓలు ధనపాల్, ఎఇఓ సతీష్‌మాలిక్‌లు ఎవ్వరైనా టిక్కెట్లు కొనుగోలు చేయాలని ఆదేశించటంతో ప్రత్యేక ప్రవేశ టిక్కెట్లు రికార్డు స్థాయిలో అమ్ముడు పోయాయి. ఓవైపు కార్తీక మాసం కావడంతో సోమవారం దీపాలు వెలిగించేందుకు భక్తులు స్థానికంగానే కాకుండా ఇతర ప్రాంతాల నుంచి రావడంతో దీపాల వెలిగింపుకు దేవస్థానం ఓ ప్రత్యేకషెడ్డును ఏర్పాటు చేయడంతో దీపాలు వెలిగించే మహిళా భక్తులకు ఎలాంటి ఇబ్బందుల లేకుండా చేశారు.

**బస సదుపాయం ఓ సమస్య:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తి శ్రద్ధలతో వచ్చే భక్తులకు బస సదుపాయాలు ఓ సమస్యగా మారగా శని,ఆదివారాల్లో పొద్దుపోయాక వచ్చే భక్తులకు తిండికి తిప్పలు తప్పటం లేదు.గతంలో చోటు చేసుకున్న కొన్ని సంఘటనలతో ఇఓ కొత్తగా వచ్చిన ఇఓ రామారావు భక్తులకు ప్రసాదాల అందుబాటుకు సంబంధించి పరిశీలించుకున్నారు. అయితే ఆదివారం రాత్రి నుంచి సునామిలా భక్త జనం శ్రీకాళహస్తి చేరుకున్నారు. శివయ్యా! ఇదెక్కడి జనం అంటూ పరిశీలకులు ఆశ్చర్యపోతున్నారు. నెల రోజులుగా శ్రీకాళహస్తీశ్వరాలయానికి భక్తుల తాకిడి పెరుగుతుంది.తిరుమలేశుని దర్శనం సులభతరం చేయటంతో ఇంకా రద్దీ పెరిగింది. ఓ వైపు బస్సులు, మరో రైళ్ళలో ఇంకొక వైపు కార్లలో తండోపతండాలుగా భక్తులు శివయ్య కరుణ కోసం పరుగులు తీస్తున్నారు. అయితే ఇక్కడకు వచ్చిన భక్తుల తిప్పలు వర్ణనాతీతంగా మారింది. ఇక్కడి ఆలయం రూపురేఖలుమార్చటానికి భక్తుల సౌకర్యార్థం రూపొందించిన మాస్టర్ ప్లాన్ అమలు అరచేతిలో స్వర్గంగా మారింది.

**సామన్య భక్తుల తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే సామన్య భక్తులు బస కోసం పడుతున్న తిప్పలు వర్ణనాతీతంగా మారింది.ఇక్కడ రద్దీ రోజుల్లో గదులు వేలరూపాయలు పలుకుతుంటే వచ్చిన సామన్య భక్తులు ఏం చేయాలో దిక్కుతోచని స్థితి చోటు చేసుకుంటుంది.దేవస్థానంకు సంబంధించిన గదులు పరిమితంగా ఉన్నాయి.వాటికి సంబంధించి కూడా సమాచారం లేదు. దాంతో ఆటోల డ్రైవర్ల ఇష్టారాజ్యంగా మారింది.లాడ్జిల యజమానులతో కాంటాక్టు పెట్టుకొని నిలువునా దోచుకుంటున్నారు. భక్తుల నుంచి దోచుకకుంటున్న సొమ్మును లాడ్జిల యజమానులు సగం,ఆటోల డ్రైవర్లు సగం అంటూ పంచుకుంటూ నిలువు దోపిడి చేస్తున్నారు. భక్తుల ఆవేదనను పట్టించుకునే దిక్కు లేదు. ఆదివారం రాత్రి భక్తులు పోలో మని వచ్చారు. వచ్చిన వారికి తిండి కోసం ఉన్న కొన్ని ఫాస్ట్‌ఫుడ్ సెంటర్లులో కనీసం అల్పాహారం కూడా దొరక్క తిప్పలు పడ్డారు.కనీసం టీ కూడా దొరకని స్థితి.ఆలయానికి వచ్చే భక్తులకు కృష్ణారెడ్డి మండపంలో సమాచారం అందించి అక్కడే సెంట్రల్ రిసెప్షెన్‌ను ఏర్పాటు చేస్తే కొంత వరకు ప్రైవేటు దోపిడి నుంచి భక్తుల్ని కాపాడిన వారౌతారు.


**పార్కింగ్ కోసం తిప్పలు:** శ్రీకాళహస్తీశ్వరాలయానికి వచ్చే భక్తుల వాహనాలు పార్కింగ్ చేయటానికి సరైన సదుపాయం లేదు. సన్నిధివీధిలో ఎక్కడ బడితే అక్కడ పార్కింగ్ సదుపాయం కల్గించారు. దేవస్థానం ముక్కుపిండి పార్కింగ్ ఫీజులు వసూలు చేస్తున్నారు తప్ప సదుపాయాలే కల్పించకపోవడం శోచనీయం.

# తిరుమల సమాచారం

## వైకుంఠద్వారం - దాతలకు మహాలఘుదర్శనం

### - డిసెంబర్ 21నుండి 24వతేదీవరకు, 30నుండి జనవరి 1వరకు గదులు ఇవ్వరు

**తిరుమల,నవంబర్ 27ప్రభాతవార్తప్రతినిధి:** ఏడుకొండల వేంకటేశ్వరస్వామి ఆలయంలో అత్యంత పవిత్రమైన వైకుంఠద్వార దర్శనానికి సంబంధించి డిసెంబర్ 23వతేదీ నుండి పదిరోజులుపాటు భక్తులను అనుమతినివ్వనున్నారు. ఈ సమయంలో టిటిడికి పలు ట్రస్టులు, పథకాలకు విరాళాలిచ్చిన దాతలకు కల్పించే సౌకర్యాలను కుదించారు. డిసెంబర్ 23వతేదీ ,24తేదీల్లో వైకుంఠ ఏకాదశి,ద్వాదశి పర్వదినాలకు ముందు 21వతేదీ నుండి 24వరకు, తిరిగి డిసెంబర్ 30,2024 జనవరి 1వతేదీల్లో దాతలకు, వారి సిఫార్సులతో వచ్చేవారికి గదులు కేటాయించరు. మిగతా రోజుల్లో దాతలు యధావిధిగా గదులు బుక్‌చేసుకోవచ్చని టిటిడి తెలిపింది. ఆన్‌లైన్‌లో దర్శనం బుక్‌చేసుకున్న దాతలను 300 రూపాయలు ప్రత్యేక ప్రవేశ దర్శన క్యూలైన్ ద్వారా దర్శనానికి అనుమతినిస్తారు. దాతలందరికీ జయవిజయుల వద్దనుండి మహాలఘులో వైకుంఠద్వార దర్శనం చేయిస్తారు.





# మేకిన్ ఇండియా నుండి మేక్‌ఫర్ ద వరల్డ్ స్థాయికి భారత్ : డాక్టర్ సతీష్‌రెడ్డి

**విజయవాడ(గన్నవరం), నవంబర్ 27, ప్రభాతవార్త :** మన దేశం మేకిన్ ఇండియా నుండి మేక్‌ఫర్‌ధవరల్డ్ స్థాయికి చేరటానికి ఎంతో దూరంలేదని కేంద్రరక్షణశాఖ శాస్త్రసాంకేతిక సలహాదారు, ఏరోనాటికల్ సొసైటీ ఆఫ్ ఇండియా అధ్యక్షులు డాక్టర్ సతీష్‌రెడ్డి అన్నారు. ఇన్‌స్టిట్యూట్స్ ఆఫ్ ఇంజనీర్స్ ఆంధ్రప్రదేశ్‌శాఖ, మాలక్ష్మీగ్రూప్ సంయుక్త ఆధ్వర్యంలో ఆత్మనిర్భర్ భారత్ దిశగా రక్షణ పర్యావరణ వ్యవస్థ అభివృద్ధి అనేఅంశంపై యార్లగడ్డ శ్రీరాములు 20వ ధార్మిక ఉపన్యాస కార్యక్రమం సోమవారం ఉదయం విజయవాడలోని ఒప్రయివేటు హోటల్‌లో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిధిగా హాజరైన సతీష్‌రెడ్డి మాట్లాడుతూ పరిశోధనసంస్థలు, విద్యాసంస్థలు, పరిశ్రమల సహకారంతో రక్షణరంగంలో ఆత్మనిర్భర్ భారత్ సాధ్యమేనని వివరించారు. జాతీయభద్రతకు అవసరమైన రక్షణ వ్యవస్థల అభివృద్ధిలో ఆత్మనిర్భర్ స్వావలంబన అత్యంత కీలకమైందని, రక్షణపరిశోధన, అభివృద్ధిసంస్థ(డిఆర్‌డిఓ) ఈక్రమంలో ప్రధానపాత్ర పోషిస్తుందన్నారు. క్షిపణులు, అధునాతన రక్షణ సాంకేతికతలను అందిపుచ్చుకోవటంలో భారతదేశం ఎన్నో విజయాలను సాధించిందన్నారు. అంతర్జాతీయ రక్షణ విపణిలో మన దేశం ముఖ్యమైనశక్తిగా ఎదగటానికి నిరంతరం పరిశోధన, అభివృద్ధి అత్యావశ్యకమన్నారు. మిషన్‌శక్తి విజయం సామూహిక బలానికి నిదర్శనంగా ఆయన పేర్కొన్నారు. చిన్న తరహా పరిశ్రమలకు రక్షణ పరిశోధన రంగం ప్రత్యేక చేయూత నిస్తుందని తెలిపారు. అభివృద్ధి ఉత్పత్తి భాగస్వాములుగా దేశవ్యాప్తంగా 107సంస్థలకు 90 రకాల ఉత్పత్తులలో సాంకేతికతను బదలాయిస్తున్నామని వివరించారు. దేశంలోని 15 అత్యున్నత విద్యాసంస్థలతో సెంటర్ ఫర్ ఎక్సలెన్స్ ఫర్ డిఫెన్స్ ఇండస్ట్రియల్ పేరిట డిఆర్‌డిఓ భాగస్వామ్య ఒప్పందం చేసుకుందని చెప్పారు. రక్షణ పరిశోధన ఫలితాలు కేవలం ఆరంగానికే పరిమితం కాలేదని వ్యవసాయం, మౌళిక సదుపాయాలు ఆరోగ్యరంగంలలో కూడా ఇవి ప్రధాన భూమికను పోషిస్తున్నాయని వివరించారు.



శ్రీరాములు చిత్రపటానికి నివాళులర్పిస్తున్న డాక్టర్ సతీష్‌రెడ్డి తదితరులు

# కార్తీక పున్నమి శోభ, శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తులు



కృష్ణానది తీరం కార్తీక దీపాలు వెలిగిస్తున్న దృశ్యం

**విజయవాడ,నవంబరు27,ప్రభాతవార్తప్రతినిధి:** కార్తిక పౌర్ణమి(మిగులు),సోమవారం కావడంతో ఏపీలోని శైవక్షేత్రాల్లో శివనామ స్మరణ మారుమ్రోగింది. నది తీరాల్లోను వేకువ జాము నుంచే దీప శోభ కన్పించింది.కొబ్బరి దొప్పల్లో తైలదీపాలను మహిళా భక్తులు నదుల్లో వదిలిపెట్టారు. నదీమ తల్లికి పూజలు చేసారు.తీరాల్లో కొందరు భకు_లు పురోహితుల సహకారంతో దీపార్చనలు,ప్రత్యేమక పూజలు చేసారు.కొన్ని ప్రాంతాల్లో తమ,తమ నమ ్మకాలను అనుసరించి పలువురు భక్తులు సముద్ర స్నానాలు చేసారు.సైకత శివలింగ అర్చనలు నిర్వహించారు. విజయవాడ నగరంలో కృష్ణానదిలోకి వివిధ ఘాట్‌ల వద్ద పలువురు పుణ్యస్నానాలు, దీపారాధనలు చేసారు. అనంతరం శ్రీదుర్గా మల్లేశ్వరస్వామి వారిని దర్శించి పూజలు చచేసారు. శ్రీశైలం, శ్రీకాళహస్తి, ద్రాక్షరామం, భీమవరంలో శైవాలయాల్లో భక్తులు పొటేత్తారు. రాజమండ్రి తదితర ప్రాంతాల్లో భక్తులు గోదావరి నదిలో పుణ్యస్నానాలు చేసారు. దైవదర్శనం చేసుకునా ్నరు.రాష్ట్రం మంతటా వేకువ జాము నుంచే శివాలయాల్లో భక్తులు శివలింగాకృతిలోను, వివిధరీతుల్లో ప్రమీదలు అమర్చి,దీపారార్చనలు చేసారు.కొన్ని దేవాలయాల్లో ఈ రాత్రికి జ్వాలా తోరణాలు ఏర్పాటు చేసారు.పలు దేవాలయాల్లో కార్తీక పున్నమి. సోమవారాలను పురస్కరించుకుని కోటి లింగార ్చనలు చేసారు.

పొన్నూరు,ముకా_్యల,కాకాని తదితర శైవక్షేత్రాల్లో ప్రత్యేక పూజలు జరిగాయి. కర్నూలు, నంద్యాల,ఉమ్మడి గోదావరి జిల్లాల్లో శైవక్షేత్రాలు భక్తులతో సందడిగా కన్పించాయి. కాకినాడ జిల్లా అన్నవరంలో కార్తీక పున ్నమి సందర్భంగా భక్తులు విశేషంగా తరలివచ్చారు.

ఆయా ప్రాంతాల్లోని వైష్ణవాలయాల్లోను కార్తిక పున్నమి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి.

# ఎసిబికి పట్టుబడ్డ డిప్యూటీ తహసీల్దార్, వీఆర్వో

**ఉమ్మడి తూర్పుగోదావరి జిల్లా బ్యూరో, కిర్లంపూడిగ్రండేపల్లి, నవంబర్ 27, ప్రభాతవార్త :** కాకినాడ జిల్లా కిర్లంపూడి మండలం సోమరాయణ ంపేటకు చెందిన బుద్ధ జయ ఆదినారాయణ అనే రైతుకు పటా_దారు పాసు పుస్తకం ఇచ్చేందుకు కిర్లంపూడి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, వీఆర్వో వై.లక్ష్మీదేవి రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో ఆ రైతు ఏసీబీని ఆశ్రయించారు. ఏసీబీ అడిషనల్ ఎస్పీ సౌజన్య నేతృత్వంలో పాలెం గ్రామంలో రైతు వద్ద నుండి డబ్బులు తీసుకుంటుండగా రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, విఆర్వో వై.లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకున్నారు. ఈ సందర్భంగా ఏసిబి అడిషనల్ ఎస్పి సౌజన్య మాట్లాడుతూ సోమరాయణం పేటకు చెందిన రైతు స్పందనకు ఫిర్యాదు చేయడంతో ముందుగా వేసిన పథకం ప్రకారం రైతుతో కుదుర్చుకున్న ఒప్పందం ప్రకారం రూ.23వేలు రూపాయలు ఇస్తుండగా రెడ్ హ్యాండెడ్‌గా దాడి చేసి డిప్యూటీ తహసీల్దార్ శ్రీనివాసరావు, విఆర్వో వై.లక్ష్మీదేవిని అదుపులోకి తీసుకున్నామని తెలిపారు. ప్రభుత ్వ ఉద్యోగులు ఎవరినైనా లంచం అడిగితే రాజమండ్రిలో ఏసిబి కార్యాలయంలో సంప్రదించవచ్చునని, లేని పక్షంలో స్పందనలో ఫిర్యాదు చేయవచ్చునన్నారు. లంచం తీసుకున్నా, లంచం అడిగి లబ్ధిదారులను ఇబ్బందులు పెట్టినా కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు.



# యువగళం పాదయాత్రలో నారా లోకేష్‌తో టిడిపి జాతీయ కోశాధికారి శ్రీరాం రాజగోపాల్



**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ పునః ప్రారంభించిన యువగళం పాదయాత్రలో టిడిపి జాతీయ కోశాధికారి, ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) కూడా పాల్గొన్నారు. సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజోలు వద్ద కొనసాగుతున్న పాదయాత్రలో కొన్ని కిలోమీటర్లు తాతయ్య పాదయాత్రచేశారు. ఈసందర్భంగా ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఇంతకాలం వంచన, మోసాలు, అవినీతి, అక్రమ పనులకు ఆలవాలంగావున్న ఆంధ్రప్రదేశ్‌కు రాబోవు రోజుల్లో మంచి జరుగాలంటే భవిష్యత్తుకు గ్యారెంటీ కావాలంటే, మహిళలు అన్ని రంగాల్లో అభ్యున్నతి సాధించాలంటే నారా చంద్రబాబునాయుడు తిరిగి ముఖ్యమంత్రి కావాల్సిన అవసరం ఎంతైనా ఉన్నదన్నారు. పాదయాత్రలో తాతయ్యతోపాటు మున్సిపల్ కౌన్సిలర్ స్వేరం సైదేశ్వరరావు, ఇర్రి నరసింహారావు, టిడిపి నాయకులు గెల్లా వైకుంఠేశ్వరరావు, కావేటి కోటి పాల్గొన్నారు. వైఎస్‌ఆర్ కాంగ్రెస్ పార్టీ వారు అధికార దుర్వినియోగానికి పాల్పడుతూ వాలంటీర్ వ్యవస్థను అడ్డుపెట్టుకొని ప్రజల వ్యక్తిగత సమాచారాన్ని సేకరిస్తున్నారని విచారణ జరిపి తగు చర్యలు తీసుకోవాలని కోరుతూ టిడిపి నాయకులు సోమవారం జగ్గయ్యపేట తహసీల్దార్ మాన్నే సూర్యారావుకు వినతిపత్రం సమర్పించారు. జగ్గయ్యపేట ప్రాంతంలో వాలంటీర్లు ప్రజల్ని భయపెడుతూ, బ్లాక్‌మెయిల్ చేస్తూ అమ్మఒడి, పింఛన్లు, ఆసరా వంటి పథకాలు రావాలంటే సహకరించాలని బలవంతపెడుతూ వేలిముద్రలు స్వీకరించటంతోపాటు ఓటిపి కూడా చూస్తారన్నారు.

# అభివృద్ధే జగన్ ప్రభుత్వ పరమావధి

## ఎమ్మెల్యే సామినేని ఉదయభాను

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** ఆంధ్రప్రదేశ్‌లో అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను అద్వితీయంగా నిర్వహించటమే పరమావధిగా ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి పరిపాలన కొనసాగుతోందని ఈక్రమంలో కోట్లాది రూపాయల నిధులతో ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట నియోజకవర్గంలో అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయని ప్రభుత్వవిప్, టిటిడి బోర్డు డైరెక్టర్, ఎంఎల్‌ఏ సామినేని ఉదయభాను తెలిపారు. సోమవారం పట్టణంలో జరుగుతున్న పలు అభివృద్ధి పనులను ఆయన పరిశీలించారు. 31వ వార్డులో రూ.75 లక్షలతో నిర్మించబోవు కమ్యూనిటీ భవనం, జాతీయ రహదారిపక్కన రూ.35 లక్షలతో నిర్మించనున్న మినీపార్కు, 150 అడుగుల ఎత్తున జాతీయ జెండా స్తూప నిర్మాణ పనులను ఆయన మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్రతో కలిసి పరిశీలించారు. జగ్గయ్యపేట ప్రభుత్వ ఆసుపత్రికి మరొక కొత్త హంగు రాబోతోందని రూ.12 లక్షలతో వాటర్ ఫౌంటేన్ నిర్మాణానికి శ్రీకారం చుడుతున్నామని అన్నారు. తెలుగుదేశం పార్టీ వారు ఓటర్ల పరిశీలన పేరుతో ప్రజల వ్యక్తిగత సమాచార వివరాలను చట్టవిరుద్ధంగా సేకరిస్తున్నారని వైఎస్‌ఆర్‌సిపి నాయకులు జగ్గయ్యపేట తహసీల్దార్ మన్నే సూర్యారావుకు సోమవారం ఫిర్యాదుచేశారు.

# మృత్యుంజయునికి ప్రత్యేక అభిషేకాలు

**శ్రీకాళహస్తి, నవంబర్ 27 ప్రభాతవార్త** శ్రీకాళహస్తీశ్వరాలయంలో వెలసిన మృత్యుంజయ స్వామికి సోమవారం ప్రత్యేకాభిషేకాలు, అలంకారాలు నిర్వహించారు. ఆలయంలో వారంలో ప్రతి రోజూ ఏదో ఉత్సవం నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం ఉదయం నుంచి అంగరంగ వైభవంగా పూజలు నిర్వహించారు. ఇక్కడి మృత్యుంజయ స్వామి ఆలయంలో వర్షాభావంతో ఈ ప్రాంతాలు తల్లడిల్లుతున్నపుడు ఇక్కడ స్వామికి పూజలు నిర్వహించే వారు.ఎవరైనా ప్రాణాపాయ స్థితిలో ఉన్నపుడు నివృత్తి కోసం పూజలు నిర్వహించటం ఆనవాయితి. ఈ నేపధ్యంలో సోమవారం శివయ్యకు ప్రీతిపాత్రమైన రోజు కాబట్టి షోడషాభిషేకాలు నిర్వహించారు. స్వామికి పాలు, పంచామృతం, చందనం, విభూది, పర్చకర్పూరంతో అభిషేకాలు నిర్వహించారు.ఈ అభిషేకాలకు భక్తుల నుంచి విశేష స్పందన వచ్చింది. అనంతరం పలు రకాల సుగంధ పరిమళపుష్పాలు, గజమాలలు, వెండి నాగాభరణలతో శోభాయమానంగా అలంకరించి ధూప,దీపనైవేద్యాలను మహా మంగళ హారతులిచ్చారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు.



**3వేలకు పైగా రాహుకేతు పూజలు-విశేష సంఖ్యలో అభిషేకాలు..** శ్రీకాళహస్తీశ్వరాలయంలో సోమవారం రికార్డు స్థాయిలో పూజలు,అభిషేకాలు జరిగాయి. సుమారు 30వేల మందికి పైగా భక్తులు దర్శనం చేసుకున్నారు. అయితే వచ్చిన భక్తులకు ఎలాంటి ఇబ్బంది లేకుండా ఆలయ ఛైర్మన్ అంజూరుతారకశ్రీనివాసులు, ఆలయ ఇఓ కెఎస్.రామారావులు పర్యవేక్షించారు. ఆలయంలో రుద్రహోమం 3, నిత్యకళ్యాణం 8, మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం 72, సుప్రభాతసేవ 28, చండీహోమం 9, శనీశ్వరస్వామి అభిషేకాలు 10, అర్చనలు 126, అక్షరాభ్యాసాలు 1, స్వామిఅమ్మవార్ల అభిషేకాలు 281, మృత్యుంజయస్వామి అభిషేకాలు 4, ఆశీర్వాదం 1, గోపూజ 47 మంది జరిపించుకోగా, రాహుకేతు పూజలను పరిశీలిస్తే రూ.500లు రాహుకేతు పూజలు 2460, రూ.750 పూజలు 923, రూ.1,500పూజలు 286, రూ.2500పూజలు 190, రూ.5వేల పూజలు 63 జరిగినట్లు అధికారులు వివరించారు. ఇక ప్రసాదాలు లడ్డు, వడ, పులిహోర, జిలేబి, పెద్దలడ్డులు కలపి మొత్తం 36,475కొనుగోలు చేయగా, శీఘ్రదర్శనం 2664మంది, ప్రత్యేకదర్శనం 3024మంది దర్శించుకున్నారు. కేశఖండన కర్ణభూషణాలు 106 జరినట్లు దేవస్థానం ప్రకటించింది.

# శ్రీగురుధామ్‌లో కన్నుల పండువగా కార్తీక పౌర్ణమి జ్వాలా తోరణం

**జగ్గయ్యపేట, నవంబర్ 27, ప్రభాతవార్త :** కార్తీక పౌర్ణమి సందర్భంగా ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బలుసుపాడు గ్రామంలోని శ్రీగురుధామ్‌లో విశేషమైన కార్యక్రమాలు సంప్రదాయసిద్ధంగా వైభవంగా జరిగాయి. సోమవారం ఉదయం అభిషేకాది అర్చనలు, ప్రత్యేక పూజల్లో పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు. ప్రముఖ తాత్వికులు, శ్రీగురుధామ్ వ్యవస్థాపకులు, డాక్టర్ అబ్దుల్ కలాం అంతర్జాతీయ పురస్కార గ్రహీత గెంటేల వెంకటరమణ-వసంతలక్ష్మి గురుదంపతుల ఆధ్వర్యంలో శ్రీశివానందగురు ఎడ్యుకేషనల్-కల్చరల్ ట్రస్టు ప్రతినిధులు ఏర్పాటుచేసిన జ్వాలా తోరణ ప్రవేశం, మీనాక్షి-సుందరేశ్వరుల కళ్యాణ వేడుక కార్యక్రమాలు పండు వెన్నెల్లో అద్వితీయంగా జరిగింది. గెంటేల ఆనంద శంకర-వెంకట హార్షిత పీటలపై ఆశీనులై కళ్యాణ వేడుకను శాస్రోక్తంగా నిర్వహించారు. కార్తీక దీపోత్సవం, క్షీరామృతపాన కార్యక్రమాలను భక్తులు నిర్వర్తించి సద్గురు మూర్తిని దర్శించుకున్నారు. వెంకటరమణ భక్తులకు కార్తీక పౌర్ణమి సందేశం అందిస్తూ అనుగ్రహభాషణ చేశారు. మన ఆనందాన్ని ప్రపంచానికి, ఇతరులకు అందించటమే జ్యోతి ప్రజ ్వలనలోని అంతర్యమని పేర్కొన్నారు. మంచి ఆలోచనే శివార్చన, దీపారాధన, జాగరణ అవుతుందన్నారు. మనసు పవిత్రంగా ఉండటమే కావాల్సిందని, పరమాత్మ ఏమి ఇచ్చినా దాన్ని స్వీకరించే విధంగా మనసు ఉండాలన్నారు. ప్రతి మనసులో అంతరాత్మ ప్రబోధించే మంచి ఆలోచనే శివార్చనగా దీపారాధనగా, జాగరణగా అంతరంగంలోని పవిత్రతకు సంకేతంగా నిలవాలన్నారు. మనలోని జ్యోతికి ప్రతీకగా దీపాలు వెలిగిస్తామన్నారు.



# భక్తి శ్రద్ధలతో గిరి ప్రదక్షిణ - వేలాదిగా తరలివచ్చిన భక్తులు

**ఇంద్రకీలాద్రి, నవంబర్ 27, ప్రభాతవార్త** కార్తీకమాసం పౌర్ణమి సందర్భంగా బెజవాడ దుర్గమ్మ ఆలయం వద్ద భక్తులు సోమవారం పెద్ద ఎత్తున తరలివచ్చి గిరి ప్రదక్షణలు చేశారు. ముందుగా శ్రీ స్వామి అమ్మవార్లను పల్లకిలో వేంచేపు చేసి ఆలయ పాత గాలిగోపురం వద్ద వేంచేసి యున్న శ్రీ కామధేను అమ్మవారి వద్దనుండి గిరి ప్రదక్షిణను భక్తుల జయ జయ ధ్వానాల మధ్య ప్రారంభించారు. వేదమంత్రాల పఠనం, దుర్గమ్మ నామస్మరణలతో కుమ్మరిపాలెం మీదుగా నాలుగు స్తంబాల సెంటర్, సితార, కబేళా, పాలఫ్యాక్టరీ, చిట్టినగర్, కొత్తపేట, నెహ్రు బొమ్మ సెంటర్, బ్రాహ్మణవీధి, ఘాట్‌రోడ్డుల మీదుగా తరలి తిరిగి ఆలయానికి చేరుకున్నారు. కార్యక్రమంలో ట్రస్ట్‌బోర్టు మెంబర్‌లు, ఇంజనీరింగ్ అధికారులు, ఎఇఓ పి చంద్రశేఖర్, ఇతర ఆలయ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు. ప్రదక్షిణలో ఆద్యంతం జరిగిన సాంస్కృతిక కార్యక్రమాల నడుమ శ్రీ స్వామి అమ్మవార్లకు అడుగడుగునా టెంకాయలు, హారతులు సమర్పించి మొక్కుకున్నారు.

**- దుర్గమ్మ సేవలో వివిపి:** దుర్గమ్మను సోమవారం మాజీ డిపార్ట్‌మెంట్ ఆఫ్ డిఫెన్స్ ఆర్ అండ్ డి చైర్మన్, కేంద్ర రక్షణ మంత్రి సాంకేతిక సలహాదారు డా. జి. సతీష్‌రెడ్డి రాష్ట మంత్రి రోజా దర్శించుకున్నారు. దుర్గమ్మ దర్శనం చేసుకున్న ఆయనకు వేదాశీర్వచనం తో పాటు ప్రసాదం,



అలంకృతులైన మల్లేశ్వర స్వామివార్లు

శేషవస్త్రం, మెమెంటోలను అధికారులు అందజేశారు.

**- తిథి ద్వయం పౌర్ణమి సందర్భంగా భక్తుల రద్దీ:** బెజవాడ దుర్గమ్మ ఆలయంలో కార్తీక పౌర్ణమి మిగులు తిథి సందర్భంగా భక్తుల సందడి పెరిగింది. భక్తులు పెద్దఎత్తున తరలి వచ్చి దుర్గమ్మను దర్శించుకున్నారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా ఇఓ కెఎస్ రామారావు పలు చర్యలు తీసుకున్నారు. ఈ సందర ్భంగా శ్రీ అమ్మవారి ఖడ్గమాలార్చన, లక్ష కుంకుమార్చన, శ్రీచక్రనవణార్చన, చండీహోమం, శాంతికళ్యాణం, ఇతర ఆర్జిత సేవలలో భక్తులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

**- వేదోక్తంగా సహస్ర లింగార్చన:** అర్చకస్వాములు లోకసంక్షేమార్థం సహస్ర లింగార్జనను సోమవారం నిర్వహించారు. నమక చమకం, రుద్రం, మంత్రపఠనంతో అర్చించి శ్రీసూక్తం, పుష్పసూక్తం పఠిస్తూ ఉదయం 9 గంటల నుండి పాలు, పెరుగు, పంచామృతాలు, పండ్లరసాలతో అభిషేకించిన తరువాత వర్ణమయ పుష్పాలతో అలంకృతులను చేసి ధూప, దీప నివేదనలందించారు.

ఈ సహస్ర లింగార్చన ఆర్జిత సేవా టికెట్టు రు.500 లు, నెలకు రు.5,116ల టికెట్టు, అలాగే ఊంజల్ సేవకు రు.50ల టికెట్టు చెల్లించి భక్తులు పాల్గొనవచ్చు. సాయం సంధ్యాకాలంలో శ్రీ స్వామి అమ్మవార్లకు పల్లకీ సేవ నిర్వహించారు.

అలాగే సాయం సంధ్యాకాలంలో సహస్ర దీపాలంకార సేవను నిర్వహించారు. సహస్ర దీపకాంతులతో శోభిల్లుతూ శ్రీ స్వామి అమ్మవార్లు భక్తులను అనుగ్రహించారు.

భక్తులు ఈ కార్యక్రమంలో పాల్గొని దీపాలు వెలిగించారు.

**- మధురంగా సాగిన శివ లీలామృత ప్రవచనాలు:** దుర్గమ్మ ఆలయంలో జరిగిన సాంస్కృతిక కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు డా చింతా వెంకట శివరామకృష్ణ కుమార్ ప్రవచించిన శివ లీలామృతం భక్తులను భక్తి తన్మయత్వంలో ఓలలాడించింది.

# న్యాయ సేవా రత్న అవార్డు అందుకున్న విశ్రాంత జిల్లా జడ్జి కిష్టప్ప



**అనంతపురం, నవంబర్ 27 ప్రభాతవార్త బ్యూరో** జాతీయ న్యాయ దినో త్సవం సందర్భంగా న్యూఢిల్లీ, ఆంధ్రభవన్‌లో ఈ నెల 26న జరిగిన ప్రత్యేక కార్యక్రమంలోలీగల్ సర్వీసెస్ రైట్స్ ప్రొటెక్షన్ ఆధ్వర్యంలో ఆంధ్రప్రదేశ్ బిసి క మిషన్ సభ్యులు రిటైర్డ్ జిల్లా జడ్జి యం.కిష్టప్పకి ఆంధ్రాభవన్ అధికారులు న్యాయసేవా రత్న అవార్డు ఇచ్చి సత్కరించారు. ఇదే కార్యక్రమంలో సీనియర్ ఫ్రీలాన్స్ జర్నలిస్టు తిప్పినేని రామదాసప్ప నాయుడు రాసిన పేదల న్యాయమూర్తి కిష్టప్ప పుస్తకాన్ని ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కడప, చిత్తూరు, అన్నమయ్య, అనంతపురం జిల్లాల నుంచి బిసి, సంఘాల ప్రముఖులు పిబి లక్ష్మిప్రసన్నకుమార్, మానిగే భాస్కరనాయుడు, పాతపాళెం సభాపతినాయుడు, కొల్లి దేవేంద్ర, ఆంధ్రభవన్ డియస్‌పిఎస్ మహబూబ్‌బాషా తదితరులు పాల్గొన్నారు.

వార్త


మనుషుల వెనుక చెప్పే మాటలను వారి ముఖాల మీదనే చెబితే సమాజం నిలబడడం కష్టం.

- బాల్జాక్

# విషమిస్తున్న విషసంస్కృతి!


ఆటపాటల్లో, విద్య, వైద్య, సాంకేతిక రంగాల్లో దేశయువత ఎంతో కీర్తిప్రతిష్ఠలు సంపాదించింది. భారత్‌ను ప్రపంచ పటంలో విశిష్టస్థానంలో ఉంచుతున్నదని ఒకపక్క సంతోషిస్తుంటే మరొకపక్క అనైతిక కార్యక్రమాలకు మాదక ద్రవ్యాల రవాణా, వినియోగం, వ్యాపారాలకు దేశాన్ని అడ్డాగా మారుస్తున్నారనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. దేశంలో ఇటీవల పట్టుబడుతున్న మాదకద్రవ్యాల విక్రయాలు, అక్రమ మద్యం సరఫరాలతో పెరుగుతున్న నేరాలు దేశప్రతిష్ఠను మంటగల్పుతున్నాయనే ఆవేదన వ్యక్తం అవుతున్నది. అందులోనూ ఇటీవల పట్టుబడుతున్న భారీస్థాయి మాదకద్రవ్యాలు, రవాణా చేస్తున్న కొందరు విద్యార్థుల, మరికొందరు సినీ, రాజకీయ ప్రముఖుల పేర్లు వింటుంటే విస్మయం కలుగుతుంది. ఈవ్యాపారం లో కీలకపాత్ర వహిస్తున్న నైజీరియన్లు పట్టుబడుతున్న ప్పుడు ఎందరి పేర్లో వెలుగులోకి వస్తున్నాయి. అయితే సాక్ష్యాధారాలు లేకపోవడంతో వెల్లడించలేకపోతున్నట్లు చెబుతున్నారు. మానవ సమాజాన్ని కాటేస్తున్న ఈ మాదక ద్రవ్యాల వ్యాపారం దేశవ్యాప్తంగా చాపకింద నీరులా విస్తరించిపోతున్న విషయం ఏనాడో గుర్తించారు. మరొకపక్క గంజాయి లాంటి మత్తుపదార్థాల ఉత్పత్తులు తెలుగు రాష్ట్రాల్లో భారీగా జరుగుతున్నాయి. ప్రధానంగా ఖమ్మం, వరంగల్‌తోపాటు శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం తదితర జిల్లాల్లో సాగు విస్తారంగా పెరిగిపోతున్నది. గతంలో కొందరు రాజకీయ నాయకుల పాత్ర ఉన్నట్లు కూడా వెలుగుచూసింది. ఇక కొకైన్, బ్రౌన్‌షుగర్, చెరీస్ వంటి మాదకద్రవ్యాల వినియోగం అదుపు లేకుండా పెరిగిపోతున్నది. గతంలో ఎక్కడో మూలనో, సందు గొందుల్లో ఎంతో రహస్యంగా ఈ వ్యాపారం జరిగేది. మాదకద్రవ్యాలు విక్రయించేవారు కానీ, వాడకందార్లు కానీ పోలీసులు అంటే హడలెత్తిపోయేవారు. పట్టుబడితే జీవిత కాలం జైలులోనే ముగిసిపోతుందని భయపడేవారు. రానురాను పోలీసులన్నా, ఎక్సైజ్ అధికారులన్నా భయభక్తులు సన్నగిల్లడం చట్టంలో లొసుగులతో తప్పించుకోవడంసుల భం అనే భావన పెరిగిపోవడంతో క్రమేణా ఒక వ్యూహం ప్రకారం వాడకందారులను పెంచుకుంటున్నారు. ఈవ్యాపారం బాగా లాభసాటిగా మారిపోవడంతో యువత ఇందులో ప్రవేశిస్తున్నది. ఈ మాదకద్రవ్యాల విషవలయంలో బలైపోతున్నది యువతీయువకులే. అందులోనూ మధ్య తరగతి, ఎగువ మధ్యతరగతి కుటుంబాలకు చెందినవారే. సమాజంపై ఎంతటి తీవ్ర ప్రభావం చూపుతున్న ఈ మద్యం, మాదకద్రవ్యాల వినియోగాన్ని, వ్యాపారాన్ని పాలకులు నిరోధించడంలో విఫలమవుతున్నారేమోన నిపిస్తున్నది. ఈ అనర్థాలన్నింటికి మూలం మద్యం అనేది కాదనలేని వాస్తవం. కానీ ప్రభుత్వాలకు మద్యాదాయమే మహా ప్రసాదంగా మారిపోయింది. యేడాది యేడాదికి పెంచుకుంటూపోతున్నారు. సమాజం ఏమైనా ప్రజారోగ్యం ఏమైనా తమకేమి అన్నట్లు ఆదాయమే లక్ష్యంగా ప్రభుత్వాలు దిగజారిపోయాయి. మద్యం వ్యాపారుల మధ్య పోటీపెట్టి రుసుము పెంచుకుంటున్నారు. దీంట్లో పెట్టిన పెట్టుబడిని తిరిగి రాబట్టుకునేందుకు కొందరు వ్యాపారులు నక్షత్రహోటళ్లు, క్లబ్‌లు, పబ్ యజమానులు వినియోగదారులను ఆకర్షించేందుకు రకరకాల పద్ధతులను అవలంబిస్తున్నారు. అందులో భాగంగా ఎక్కువ కిక్ ఇచ్చేందుకు మద్యంలో, సిగరెట్‌లలో మాదకద్రవ్యాలను నింపి అందిస్తున్నారు. దీనికితోడు దేశంలోని కొన్ని నగరాల్లో రష్యా, ఉజ్బెకిస్థాన్ తదితర దేశాల నుంచి అందమైన యువతులను తీసుకువచ్చి నాట్యం పేరుతో అర్ధ నగ్నంగా చిందులు వేయిస్తున్నారు. మద్యం, మాదకద్రవ్యాల మత్తులో వారు ఏంచేస్తున్నారో వారికే తెలియకుండా పోతున్నది. గతవారంలో ఆంధ్రప్రదేశ్ ప్రకాశంజిల్లాలో ఒక మెడికల్ కాలేజీలో విద్యార్థుల మధ్య ఏర్పడిన వివాదం ఎంతటి తీవ్ర పరిస్థితులకు దారితీసిందో చూస్తుంటే ఆవేదన కలగకతప్పదు. మెడిసిన్ లాంటి ఉన్నత విద్యను అభ్యసిస్తున్న విద్యార్థులు ఒకరిపై ఒకరు దాడులు చేసుకున్న విడియోను టీవీల్లో చూసినవారంతా విస్తుపోతున్నారు. అక్కడే కాదు ఆతర్వాత కర్నూలు జిల్లాలో ఒక కాలేజీలో విద్యార్థుల వద్ద మాదకద్రవ్యాలు పట్టుబడ్డాయి. ఇక నక్షత్రాల హోటళ్లలో, క్లబ్‌ల్లో జరిగే కార్యక్రమాల్లో పాల్గొనడం ఒక స్టేటస్ సింబల్‌గా మారిపోయింది. అదే నాగరికత అనిభావించి అందులో మునిగితేలుతున్నారు. పండుగల సందర్భంగా కొందరు పబ్ యజమానులు ఏర్పాటు చేస్తున్న ప్రత్యేక కార్యక్రమాల్లో ప్రదర్శిస్తున్న నృత్యాలు, వెకిలి చేష్టలు విషసంస్కృతికి పరాకాష్టగా చెప్పొచ్చు. మొత్తం మీద ఇదే మనసంస్కృతిగా భావించేదురదృష్టపు రోజులు దాపురించాయి. నగరాల్లోనే కాదు పట్టణాలుదాటి క్రమేపీ జిల్లాలు, మండలాలు, చివరకు గ్రామాలకుకూడా ఈ పాశ్చాత్య సంస్కృతి ప్రభావం సోకుతుంది. గ్రామీణ జనజీవన స్రవంతిలో భాసిల్లుతున్న మనసంస్కృతి, సంప్రదాయాలు నాగరికత వెల్లువలో కొట్టుకుపోతున్నాయి. వాటి స్థానంలో డిస్కో, కేబరే, క్లబ్, రికార్డు డాన్సులు ప్రత్యక్షమవుతున్నాయి. ఇందులో మాదకద్రవ్యాలు చోటు చేసుకుంటుండడంతో యువత బలైపోతున్నది. తెలుగు రాష్ట్రాల్లోనే కాదు దేశవ్యాప్తంగా ఈ సంస్కృతి అంతకంతకు మించిపోతున్నది. మరొకపక్క లైంగిక నేరాలు పెరిగిపోతున్నాయి. దేశవ్యాప్తంగా జరుగుతున్న హత్యల్లో సెక్సువల్‌కు సంబంధించిన నేరాలు అధికశాతం ఉన్నట్లు పోలీసుల రికార్డులే వెల్లడిస్తున్నాయి. ఈ నేరాలు పెరగడానికి ఈ విషసంస్కృతి కూడా ఒకకారణమని అధికారులుకూడా అంగీకరిస్తున్నారు. ఈ విషసంస్కృతిని రూపుమాపేందుకు ప్రభుత్వంతోపాటు ప్రజలు, స్వచ్ఛంద సంస్థలు, మేధావులు నడుం కట్టాలి. ప్రజల భాగస్వామ్యమే మన సంస్కృతి పరిరక్షణకు ఏకైక మార్గం.

ధర్మాత్ముడైన మనిషి మంచి గంధపు చెట్టు వంటివాడు. తనను నరికే గొడ్డలికి కూడా అది సువాసన ఇస్తుంది.



తులసీదాస్

మన జీవితాలను ప్రకాశవంతం చేసుకోవచ్చని మహాత్ముల జీవితాలు గుర్తు చేస్తాయి.



లాంగ్‌ఫెలో

# తగ్గిపోతున్న గుణాత్మక రాజకీయాలు!

**నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.**

డాక్టర్ కందగట్ల శ్రవణ్‌కుమార్

తెలంగాణలో నేటి పరిస్థితుల్లో రాజకీయాలు అనేక మలుపులకు దారి తీస్తున్నాయి. ఎందుకంటే 1980-90 సంవత్సరాలలో రాజకీయాలు చాలా గుణాత్మకంగా ఉన్నాయి. కానీ ఇప్పుడు అవి గుణాత్మకంగా కంటే 'పరిమాణాత్మకంగా' మారుతున్నటువంటి తరుణం నేడు కనిపిస్తుంది. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లు అనే నినాదం నుండి ప్రజలు ఎన్నికలకు వాడుకునే ఓటు బ్యాంకుగా మారుతున్నటువంటి రాజకీయాలు నేడు తెలంగాణలో చూస్తున్నాం. రాజకీయాలంటే డబ్బు, మద్యం, పలు ప్రలోభాలకు గురి చేయడం, అమలు చేయని వాగ్దానాలు, హామీలు ఇవ్వడం, అవసరాల కోసం పార్టీలు మారడం వారి గెలుపుకై మరొక పార్టీని నిందించడం, కుల, మతాల విద్వేషాలను రెచ్చగొట్టడం, అవసరమైనప్పుడు వాటిని మచ్చిక చేసుకోవడం లాంటి అనేక అంశాలు నేడు రాజకీయాల్లో చూస్తున్నాం. కానీ ఇలాంటి రాజకీయాలు దీర్ఘకాలికంగా ఎటువంటి ప్రయోజనాలను ఇవ్వవు. సమాజంలో ఉన్నటువంటి నేటి యువత వీటిని గమనిస్తూ రాజకీయాలు అంటే ఇదే అనే సందేహంలో కూడా ఉండే ప్రమాదం ఉంటుంది. ముఖ్యంగా తెలంగాణ లాంటి రాష్ట్రంలో గత పదేళ్లలో జరుగుతున్నటువంటి రాజకీయాలు అనేక పరిణామాలకు చోటు చేసుకున్నాయి. ఈ పరిణామాల దృష్ట్యా గుణాత్మక రాజకీయాలు తెలంగాణలో తగ్గిపోతున్నాయని ప్రజలలో నేడు చర్చ జరుగుతుంది. సాధారణంగా చాలా కాలం నుండి రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థుల్లో ఎక్కువ శాతం మంది నేరచరిత నేపథ్యం ఉన్న అభ్యర్థులకు పార్టీలు టికెట్స్ కేటాయిస్తున్నాయి. ఇటీవల 'ఫోరం ఫర్ గుడ్ గవర్నెన్స్' ప్రకటించినటువంటి నివేదిక ప్రకారం 119 నియోజకవర్గాల్లో బిఆర్ఎస్, కాంగ్రెస్, బిజెపి, ఎంఐఎం ఈ నాలుగు పార్టీల నుండి మొత్తం 360 మంది అభ్యర్థులు పోటీలో ఉంటే వారిలో 226మందికి నేరచరిత్ర ఉంది అని పేర్కొన్నారు. బిఆర్ఎస్‌లో 50 మందిపై 120కేసులు నమోదు అయితే, కాంగ్రెస్ పార్టీలో 84 మందిపై 540 కేసులు, బిజెపిలో 78 మందిపై 549 కేసులు, ఎంఐఎంలో ఆరుగురుపై 11 కేసులు ఉన్నాయని పేర్కొన్నారు. అయితే నేరచరిత్ర ఉన్న అభ్యర్థులకు టికెట్లు ఇవ్వడం వల్ల ప్రజల్లో నాయకులపై పార్టీలపై విశ్వాసం తగ్గిపోయే అవకాశం ఉంది. సమాజంలో ఉన్న ప్రజలకు యువతకు పార్టీలపై అభ్యర్థులపై నమ్మకం సన్నగిల్లే ప్రమాదం కూడా ఉంటుంది. కాబట్టి రాజకీయ పార్టీలు మంచి అభ్యర్థులను తమ అభ్యర్థులుగా ప్రకటిస్తే మంచిదని ప్రజలు చాలారోజుల నుంచి అభిప్రాయపడుతున్నారు. ఎన్నికలంటే డబ్బుతో కూడుకున్న వ్యవహారం అని పోటీ చేయడానికి అభ్యర్థులలో లక్షల్లో కాకుండా కోట్లలో ఆదాయం ఆస్తులు ఉండాలనే భావన నేటి యువతలో, ప్రజల్లో కూడా ప్రస్తుత పార్టీలు ఒక అభిప్రాయాన్ని ఏర్పరుస్తున్నాయి. ఎందుకంటే ఒకప్పుడు తక్కువ ఖర్చుతో పోటీచేసి అభ్యర్థి గుణగణాలు, వెనుక ఉన్న పార్టీ బట్టి గెలిచేవారు. కానీ ఇప్పుడు ఓటర్లకు డబ్బు, మద్యం, పలు, అవసరాలు తీర్చి ఓటు బ్యాంకులు సాధించుకోవాలని పలు పార్టీలు ప్రయత్నిస్తున్నాయి. కాబట్టి ఎన్నికల్లో ఖర్చుచేసే డబ్బు కూడా విపరీతంగా పెరిగింది. ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఎందుకంటే ఉత్తరాది రాష్ట్రాల్లో ఒక ఎమ్మెల్యే కావడానికి లక్షల్లో మాత్రమే ఖర్చుచేస్తే సరిపోతుంది. కానీ తెలంగాణ లాంటి రాష్ట్రంలో లక్షల్లో ఖర్చు చేసినా కనీసం కార్పొరేట్ కూడా అవ్వలేరని ముఖ్యంగా ఇది తెలంగాణ రాష్ట్రంలో ఇతర రాష్ట్రాల కంటే ఈపరిస్థితి ఎక్కువ ఉందని తెలుస్తుంది. ఈ మధ్య కాలంలో ఎన్నికల సంఘం ఐదురాష్ట్రాలు ఎన్నికల కోడ్ సందర్భంగా తనిఖీల్లో విలువైన వస్తువులు, నగదు, మద్యం, డ్రగ్స్, ఆభరణాలు స్వాధీనం చేసినట్టు పేర్కొంది. అందులో అత్యధికంగా తెలంగాణలోనే దాదాపు 659 కోట్ల నగదును పట్టుకున్నారని తెలిసింది.



అంటే దేశంలోనే తెలంగాణ రాష్ట్రంలో పట్టుకున్న నగదు కానీ, ఖర్చుపెట్టే డబ్బు కానీ ఎక్కువ ఉందని అర్థమవుతుంది. ఇలా కొనసాగితే సామాన్యులు, మధ్యతరగతి ప్రజలు ఎన్నికల్లో పోటీచేసే అవకాశం లేకుండాపోతుంది. ప్రజాస్వామ్యంలో సాధారణ మనిషి కూడా పోటీ చేసేస్థాయికి ఎదిగినప్పుడే ఆ రాజకీయాలు గుణాత్మకంగా సాగినట్టుకానీ ఆ పరిస్థితులు నేడు తెలంగాణలో కనిపించడం లేదు. అమలు కానీ హామీలు, వాగ్దానాలు ఈ మధ్య అన్నిపార్టీలు ఒక పార్టీనిచూసి మరొకటి ప్రజలకు అధికారంలోకి వస్తే అమలు కానీ ఉచిత హామీలు, వాగ్దానాలు చేస్తూ ప్రజలను సోమరులుగా చేసే తప్పుడు హామీలను కూడా ఇస్తున్నాయి. ప్రజల జీవన ప్రమాణాలు పెంచడానికి, దేశఆర్థిక, సామాజిక పరిస్థితులను మార్చడానికి కావలసినటువంటి కొన్ని పథకాలు, ప్రజాసంక్షేమం కోసం కొన్ని విధానాలను ప్రజలు కోరుకుంటున్నారు అవి కాకుండా కులాలవారీగా, మతాలవారీగా, సంఘాలవారీగా పలువాగ్దానాలు అన్ని పార్టీలు ఇస్తున్నాయి. వాటి అమలు సాధ్యాసాధ్యాలని పట్టించుకోవడం లేదనే విమర్శ అన్ని పార్టీలకు ఉంది. రాజకీయాల్లో పోటీ చేసే అభ్యర్థులు కానీ పార్టీ ముఖ్య నాయకులు తమ పార్టీ అధికారంలోకి వస్తే ఏం చేస్తుంది? ఎలా రాష్ట్రాన్ని ముందుకు తీసుకెళ్లుతుంది? అని ఒక దూరదృష్టితో కూడిన విజన్‌ని ప్రజల్లో చెప్పకుండా ఇతర పార్టీలను దూషిస్తూ, ఇతర పార్టీలకు సంబంధించినటువంటి అంశాలను ఎక్కువగా ఫోకస్ చేస్తూ వ్యక్తిగత విమర్శలు, దూషణలు తోటే ప్రచారాన్ని చేస్తున్నాయి. ప్రజలకు చేయాల్సినటువంటి పనులను గాలికి వదిలేసి ఎక్కువ మంది నాయకులు పక్కపార్టీలను నిందిస్తూ ప్రచారాన్ని సాగిస్తున్నాయి. దీనివల్ల ప్రజలు ఏం కోరుకుంటున్నారు, వారికి ఏంచేయాలనే ఒక లక్ష్యం పూర్తిగా అందరికి చేరదు. ఎందుకంటే రాజకీయాల్లో వ్యక్తిగత విమర్శలకంటే సామాజిక సంక్షేమం కోసం చెప్పే మాటలే ప్రజల్ని ఆలోచింపచేస్తాయి. ఎన్నికలంటే ప్రచారాలు ఓటు బ్యాంకును తమ వైపునకు తిప్పుకునే విధంగా చేసే వాగ్దానాలు, హామీలు డిక్లరేషన్లు ఉంటాయి. ప్రజలు కూడా వీటిని తమ ప్రాంతాలకు సంబంధించినటువంటి అభివృద్ధి కోణంలోనే చూడాలేతప్ప కుల, మత, సంఘాలవారీగా తమ అవసరాలు తీర్చేవిధంగా గానీ, డబ్బు కోసం, మద్యం కోసం ఓటు వేస్తే ఐదు సంవత్సరాలు బాధపడాల్సివస్తుంది. పోటీచేసే వ్యక్తి బలమైన వ్యక్తి లేకపోతే బలమైన పార్టీ నుండి వచ్చాడా అనే విషయాన్ని ఆలోచించకుండా గెలిపిస్తే మంచి చేస్తాడా? మన సమస్యలపై పోరాడుతాడా అనే విషయాన్ని గమనించి డబ్బు తీసుకోకుండా నిజాయితీగా ఓటు వేసే చైతన్యం ఓటర్లలో మరింత రావాల్సిన అవసరం ఉంది. కొంతమంది ప్రలోభాలకు లొంగి డబ్బు తీసుకొని ఓటు వేస్తే ఆ ప్రభావం మీద ప్రజలందరిపై కూడా పడే ప్రమాదం ఉంది. చివరగా పది సంవత్సరాలకు ముందు ఉన్న రాజకీయాలకు నేటి రాజకీయాలకు చాలా వ్యత్యాసం ఉందని చాలా మంది ప్రజలు బాధపడుతున్నారు. ఎందుకంటే అప్పుడు, ఇప్పుడు జరుగుతున్నటువంటి వ్యత్యాసాన్ని ప్రజలు గమనించారు. రాజకీయాలంటే కేవలం ప్రజలని ఐదేళ్లకోసారి తప్పుడు వాగ్దానాలు ఇస్తూ ఓట్లుపడే వరకు వారికి కావలసిన హామీలు ఇస్తూ తర్వాత గాలికి వదిలేసే రాజకీయ వ్యవస్థ ఉన్నంతకాలం ఈ సమాజంలో రాజకీయాల పట్ల అందరికీ మంచి అభిప్రాయం ఏర్పడదు. అదే విధంగా పనిచేయని సంక్షేమం కోసం పోరాడని, అమలు కానీ హామీలను ఇస్తున్న రాజకీయ నాయకులను, పార్టీలను చిత్తుగా ఓడించాల్సినటువంటి బాధ్యత ఓటర్లపై కూడాఉంది. నేర చరిత ఉన్న రాజకీయ నాయకులకు పార్టీ టికెట్లు ఇవ్వకుండా ఎన్నికల సంఘం కూడా తగుచర్యలు తీసుకోవాల్సిన అవసరం ఉంది. రాజకీయాల్లో డబ్బు, మద్యం తీసుకోకుండా ప్రతి ఒక్కరూ విధిగా బాధ్యతలు నిజాయితీగా ఓటు వేసినప్పుడే ప్రశ్నించడానికి అవకాశం ఉంటుంది. పనిచేయకుండా అమలు కాని వాగ్దానాలు ఇస్తే ఓటర్లు కూడా ఓడిస్తారనేటువంటి ఒక అభిప్రాయాన్ని కూడా రాజకీయ నాయకుల్లో బలంగా కలిగిస్తే ఓటర్లు కొంత విజయం సాధించినట్లే. ఓ రకంగా గుణాత్మక రాజకీయాలు కూడా రాజకీయాలను ప్రభావితం చేయడంతోపాటు సుపరిపాలనను కూడా కొంతవరకు ఉపయోగపడతాయనే అంశాన్ని ప్రతి ఒక్కరు గ్రహించి ముందు ఓటుని నిజాయితీగా బాధ్యతాయుతంగా వినియోగించుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ●

# అక్షరాస్యత శాతాన్ని పెంచడం ఆవశ్యకం

డి.జె.మోహన్

ఒక వ్యక్తి ఆర్థిక, సామాజిక, సాంఘిక అభివృద్ధి ఆ వ్యక్తి విద్యాస్థాయి మీద ఆధారపడి ఉంటుందనేది కాదనలేని నిజం. ఇది వ్యక్తికే కాకుండా కుటుంబానికి, ప్రాంతానికి, దేశానికి, ప్రపంచానికి ఆపాదించవచ్చు. అభివృద్ధి చెందిన దేశాలలో ఉండే ప్రజల అక్షరాస్యతా శాతం కచ్చితంగా అభివృద్ధి చెందుతున్న దేశాలలో నివసించే ప్రజల అక్షరాస్యత కంటే ఎక్కువగానే ఉంటుంది. అక్షరాస్యతా శాతాన్ని లెక్కించడానికి అక్కడ ఉండే ప్రజలలో చదవడం, రాయడం వచ్చే వారిని అక్షరాస్యులుగా పరిగణిస్తున్నారు. ఇది ఒకకోణం మాత్రమే. మరో కోణంలో చూస్తే ఇప్పుడున్న ప్రపంచ ప్రజల ఆలోచనా సరళిలో విప్లవాత్మకమైన ఆధునిక పోకడలు వచ్చిచేరాయి. అందువలన అక్షరాస్యులు నిర్వచనాన్ని మార్చవలసిన అవసరం ఉంది. కానీ ఇప్పుడున్న గణాంకాలన్నీ కూడా కేవలం పై రెండు అంశాల ప్రాతిపదికనే లెక్కించబడ్డాయి. ముందుగా ఈ గణాంకాలు ఎలా ఉన్నాయో చూస్తే ప్రపంచవ్యాప్తంగా 2020 సంవత్సరం ప్రాతిపదికగా సుమారు 763 మిలియన్ల మంది యువకులు, పెద్దలకు ప్రాథమిక అక్షరాస్యతా నైపుణ్యాలు లేవు. 15 సంవత్సరాలపైబడి ఉండే పురుషుల అక్షరాస్యతా రేటు 90 శాతం కాగా, స్త్రీలు 82.7 శాతంతో పురుషుల కంటె కొంచెం తక్కువ శాతంతో వెనుకబడి ఉన్నారు. దేశానికి, దేశానికి ఈ గణాంకాలలో కొంత తేడా ఉండడం మనం గమనించవచ్చు. ఈ గందరగోళానికి కారణం చాలా దేశాలు ప్రతిసంవత్సరం తమ అక్షరాస్యతను నివేదించవు. అలాగే చాలా దేశాలు అక్షరాస్యతగా అర్హత పొందే వాటిపై సరిపోలని నిర్వచనాలను కలిగి ఉన్నాయి. అభివృద్ధి చెందిన దేశాలు దాదాపు ఎల్లప్పుడూ 96శాతం లేదా అంత కంటే ఎక్కువ వయోజన అక్షరాస్యత రేటును నమోదు చేస్తుంటే దీనికి విరుద్ధంగా తక్కువ అభివృద్ధి చెందిన దేశాలు సగటు అక్షరాస్యత రేటు 65శాతం మాత్రమే నమోదు చేశాయి. నేషనల్ స్టాటస్టికల్ ఆఫీస్(ఎన్.ఎస్.ఓ)వారు విడుదల చేసిన డేటా ప్రకారం 2021 నాటికి భారతదేశ సగటు అక్షరాస్యత రేటు 77.70 శాతంగా నమోదయింది. ఇందులో పురుషులు 84.70శాతం స్త్రీలు70.30శాతంగా ఉన్నారు. అలాగే 2019-21లో జాతీయ కుటుంబ ఆరోగ్య సర్వే (ఎన్.హెచ్.ఎఫ్.ఎస్)-5 విడుదల చేసిన గణాంకాల ప్రకారం 15 నుండి 49 సంవత్సరాల వయస్సుగల పురుషులలో 87.4 శాతం, మహిళల్లో 71.5శాతం అక్షరాస్యత కలిగి ఉన్నారు. 2011 జనాభా లెక్కల ప్రకారం దేశ మొత్తం జనాభాలో 76.34 కోట్ల మంది అక్షరాస్యులు ఉన్నారు. వీరిలో పురుషులు 43.46 కోట్లు కాగా మహిళల 32.8 కోట్ల మంది ఉన్నారు. దేశం మొత్తం అక్షరాస్యత శాతం 72.9 శాతం. ఇందులో పురుషుల అక్షరాస్యత రేటు 80.89 శాతం, స్త్రీల అక్షరాస్యతరేటు 64.64శాతం జాతీయస్థాయిలో 16.25శాతం పాయింట్లు లింగ వ్యత్యాసాన్ని ఇదిసూచిస్తుంది. రాష్ట్రాల వారీగా చూసుకుంటే కేరళ 96.2 శాతంతో అత్యధిక అక్షరాస్యత రేటు కలిగిన రాష్ట్రంగానూ, ఆంధ్రప్రదేశ్ 66.4 శాతంతో చివరనఉంది. ఆంధ్రప్రదేశ్‌లో పురుషుల అక్షరాస్యత రేటు 73.4 శాతం, స్త్రీల అక్షరాస్యత రేటు 59.5 శాతంగా నమోదు చేయబడింది. తెలంగాణలో సగటు అక్షరాస్యతరేటు 72.8 శాతం వీరిలో పురుషుల అక్షరాస్యతా రేటు 80.5శాతం, మహిళల అక్షరాస్యతరేటు 65.1 శాతంగా ఉంది. మనదేశంలో మొత్తం అక్షరా స్యత రేటు 77.7 శాతం. ఇందులో గ్రామీణ ప్రాంతాల రేటు 73.5 శాతంగానూ, పట్టణ ప్రాంతాలరేటు 87.7శాతంగా ఉంది. గ్రామీణప్రాంతంలో ప్రాథమిక స్థాయివరకు 20.9శాతం, అప్పర్ ప్రైమరీవరకు 17.2 శాతం సెకండరీ, హైయర్ సెకండరీ వరకు 24.9శాతం, గ్రాడ్యుయేషన్ వరకు 5.7శాతం చదివిన వారు ఉన్నారు. ఇదే పట్టణ ప్రాంతాలలో తీసుకుంటే ప్రాథమికస్థాయివరకు 14.7శాతంఉన్నతస్థాయి వరకు 14శాతం, సెకండరీ స్థాయి వరకు 35.8శాతం, గ్రాడ్యుయేషన్ స్థాయివరకు 21.7శాతం మంది చదివినవారు ఉన్నారు. మనదేశం వందశాతం అక్షరాస్యత రేటు సాధించడానికి ఎన్నోసవాళ్లు ఎదుర్కోవాలి. అన్నిటికన్నా పెద్దసవాళ్లు పేదరికం, ఆర్థిక అసమానత. పేదలు కేవలం పొట్ట పోషించుకోవడం పైనే దృష్టి పెడతారు. అలాగే గిరిజన ప్రాంతాలలో నివసించే ప్రజలు, సామాజికంగా కట్టు బాట్లు, మూఢనమ్మకాలు ఎక్కువగల కొన్ని వర్గాలలో బాలికలను బడికి పంపించరు. అధిక జనాభా కూడా ఒక అడ్డంకిగా నిలుస్తుంది. విద్య ఉమ్మడి జాబితాలో ఉన్న కారణంగా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు విద్యపై ఎక్కువ బడ్జెట్‌ని కేటాయిస్తున్నాయి. అందరికి పాఠశాలను అందుబాటు లోకి తెచ్చింది. అయినా ప్రజలలో అవగాహన, చైతన్యం లేనంత వరకూ వందశాతం అక్షరాస్యత సాధించడం కష్టం. ●

# ఆర్థిక విధానాల్లో లోపంవల్లే పెరుగుతున్న పేదరికం!




సిహెచ్ వి ప్రభాకర్‌రావు

ఎన్నికలు రాగానే అన్ని పార్టీలకు, నాయకులకు ప్రజల పేదరికం, సమస్యలు గుర్తుకొస్తాయి. అన్ని రోజులు ఒకేలా ఉండయని, ప్రజలు కూడా ఎంతో కొంత తమ బాగోగుల గురించి ఆలోచిస్తారనే ఇంగితజ్ఞానం లేని రాజకీయ పార్టీలు, ఓట్లు దండుకోవడానికి ఎన్ని పాట్లుపడాలో అన్నీ ఫీట్లు వేస్తారు. ప్రతి మనిషికి కావాల్సిన కూడు, గుడ్డ, నీడ కల్పించడంలో విఫలం అయిన ప్రభుత్వాలు, మళ్లీ ఎన్నికల్లో అవే హామీలను కొత్త పేర్లతో గుప్పిస్తూ ప్రజలను మోసం చేయడానికి ధైర్యంగా ముందుకు వస్తున్నాయి. పింఛన్లు, రైతుబంధు, దళిత బంధు, బిసిబంధు, మరో బందు అనే పేర్లతో ప్రజలకు వ్యక్తిగత సహాయం చేసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలనే లక్ష్యంతో ఎన్నికల్లో పోటీ చేస్తున్న రాజకీయ పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేకపోవడంతో, దేశ ప్రగతి తిరోగమన దిశలో సాగుతుందనే ప్రచారం జరుగుతుంది. ఆర్థిక విధానాలలో ముందుచూపులేని ఉపాధి కల్పన విధానాలు లేకపోవడమే యువతకు, నిరుద్యోగులకు శాపంలా మారింది. కాంగ్రెస్, బిజెపి పార్టీలు గత 75సంవత్సరాలుగా కేంద్రంలో కాంగ్రెస్, తెలుగుదేశం, బిఆర్ఎస్, డిఎంకె, సమాజ్‌వాది పార్టీ, ఆర్‌జెడి, కమ్యూనిస్టుపార్టీలు రాష్ట్రాల్లో అధికారంలో ఉన్నా, రోజురోజుకూ దేశంలో పేదరికం పెరిగిపోతుంది. గతంలో ఇందిరా గాంధీ పేదరికాన్ని నిర్మూలించాలి అనే నినాదంతో అధికారంలోకి వచ్చినా, ఆ తరువాత కాలంలో మారిన ప్రపంచ పరిస్థితుల నేపథ్యంలో ఆర్థిక సరళీకరణ విధానాల నేపథ్యంలో ప్రచారం పెరిగింది. ప్రసార, సమాచార మాధ్యమాల పెరుగుదలతో ప్రపంచమంతా ఒక కుగ్రామంలా మారిందనే ప్రచారం జరుగుతుంది. కానీ అదే కాలంలో పేదరికం కూడా అంతకంటే వేగంగా పెరుగుతుంది. భారతదేశంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేయలేని పనులను చేసి, ప్రజలకు మరింత ఉన్నతమైన జీవితాన్ని అందిస్తాననే హామీతో అధికారంలోకి వచ్చిన బిజెపి పాలనలో గత తొమ్మిదిన్నర ఏళ్లలో దేశంలో పేదరికం పెరిగింది. కానీ తగ్గలేదు. అంకెల గారడీతో ప్రజలను నమ్మించే ప్రయత్నం చేసినా, ఇటీవల దేశప్రధానే స్వయంగా 80కోట్ల మంది ప్రజలకు ఉచితంగా మరో ఐదేళ్లపాటు ప్రతి ఒక్కరికి ఐదు కిలోల బియ్యం ఇస్తామని చేసిన ప్రకటనే దేశ ప్రజల ఆర్థిక స్థితికి అద్దంపడుతుంది. అధికారంలో ఉన్నవారు ఎవరైనా క్షేత్రస్థాయిలో జరుగుతుంది మాత్రం ఒకటే. పేదవారి



జీవితాలు మరింత పేదరికంలో మగ్గిపోవడమే. భారతదేశ ఆర్థిక ప్రగతి శరవేగంతో పరిగెడుతుందని, ప్రపంచంలో ఐదోవ ఆర్థిక వ్యవస్థగా ఏదిగామని, మరో రెండేళ్లలో ఐదు ట్రిలియన్లకు ఎదుగుతామని, ఇదో గొప్ప విజయమని బిజెపి ప్రభుత్వం, నాయకులు ప్రచారం చేసుకొంటున్నారు. అలాగేరాష్ట్రాలలో ఉన్న ఆయా పార్టీల ప్రభుత్వాలు కూడా తమహయాంలో రాష్ట్ర ప్రగతి మూడుపువ్వులు, ఆరుకాయలుగా ఎదిగిందని ప్రజలు ఎంతో అభివృద్ధి చెందారని ప్రకటించుకొంటున్నాయి. దేశం ప్రపంచంలోనే గొప్పగా అభివృద్ధి చెందుతుందనే ప్రచారం జరుగుతున్నా వాస్తవానికి దేశంలో ప్రజల పరిస్థితి రోజురోజుకూ దిగజారిపోతుందని ప్రభుత్వ లెక్కలే చెపుతున్నాయి. ఐక్యరాజ్యసమితి, ఐఎంఎఫ్ కానీ దేశంలోని గణాంకశాఖ విడుదల చేస్తున్న వివరాలను పరిశీలించినా ఈ విషయం స్పష్టం అవుతుంది. ఈ నేపథ్యంలో దేశంలోని ఐదురాష్ట్రాల ఎన్నికల్లో నాలుగు రాష్ట్రాల ఎన్నికలు పూర్తయ్యాయి. తెలంగాణలో మరో రెండు, మూడు రోజుల్లో ఎన్నికలు జరగబోతున్నాయి. అన్ని మిజోరాం మినహా మిగతా నాలుగు రాష్ట్రాలలో బిజెపి, కాంగ్రెస్ పోటీ చేస్తుంది. తెలంగాణలో మాత్రం బిఆర్ఎస్ అధికారంలో ఉండి, కాంగ్రెస్‌తో పోటీ ఇస్తుంది. అన్ని పార్టీల ఎన్నికల మేనిఫెస్టోలుచూస్తే, పేర్లు మారి పథకాలు ప్రకటించారే కానీ మూల సమస్యలైన నిరుద్యోగం, పేదరికం విషయంలో ఎలాంటి ప్రయోజనాత్మక కార్యక్రమాలు చేపడతామనే అంశాన్ని మాత్రం దాటవేస్తున్నాయి. మహిళలకు వృద్ధులకు, వితంతువులకు, దివ్యాంగులకు ఇప్పుడు ఇస్తున్న ఆర్థిక సహాయాన్ని మరింత పెంచుతామనే హామీ తప్ప యువతకు, నిరుద్యోగులకు శాశ్వత సంపాదన కలిగించే పథకాలు ఏవీ ఈ ఎన్నికల ప్రణాళికలో లేకపోవడం, ఆయా పార్టీలకు సరైన ఆర్థిక విధానాలు లేవని, తాత్కాలికంగా కొన్నివర్గాలకు లంచంగా, సంక్షేమ పథకాల పేర ఇచ్చి, అధికారంలోకి రావడమే పార్టీల పరమావధిగా కనబడుతుంది. పేదల దుస్థితిని ఆర్థిక దృష్టితో కాకుండా, మత, జాతుల పేర కూడా కొన్ని పార్టీలు విభజించి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నాయి. ఒక పార్టీని బూచిగా చూపి మరోపార్టీ అల్పసంఖ్యాకులను, దళితులను, విడదీసి, ఎన్నికల్లో లబ్ధి పొందాలని చూస్తున్నారు. ఆర్థికంగానే కాకుండా విద్య, వైద్యంలో కూడా పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయి. పేదరికానికి విద్య ప్రధానం అన్నమాట కూడా నిజమే. స్వాతంత్ర్యం వచ్చి 75 సంవత్సరాలు పూర్తయినా, ఇంకా వీరికి సరైన విద్యావకాశాలు కల్పించడంలో ప్రభుత్వాలు విఫలం అవుతున్నాయి. ఎన్నికల ప్రణాళికలో ఎన్ని హామీలు ఇచ్చినా, నిజాయితీతో ప్రజలలోని పేదరికాన్ని తొలగించిన రోజే దేశ, రాష్ట్ర ప్రగతికి అవకాశం ఉంటుంది. సరైన ఆర్థిక విధానాలు లేక రోజురోజుకూ సంక్షేమ పథకాల వ్యయం పెరిగిపోయి, ఆర్థిక పరిస్థితి దిగజారిపోయి, దేశమే పేద దేశంగా మారి, మళ్లీ యాభై దశకంలోని పరిస్థితి రాకుండా చూడవచ్చని పరిశీలకులు భావిస్తున్నారు. ●

# ప్రజావాక్కు



## నాయకులు సర్దుకుపోవాలి

కాంగ్రెస్ పార్టీలో గ్రూపు రాజకీయాలు, అసమ్మతి అసంతృప్తి, అవగాహనారాహిత్యం వంటివిఎక్కువగా ఉంటాయి. ఎన్నికల్లో విజయం సాధించిపార్టీ అధికారంలోకివస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్టుకోవటం వలనఇవన్ని మరింత ఎక్కువ అవుతాయి. ఈకారణంగా ప్రభుత్వాలు కూడా పతనమవుతుం టాయి. ఆ మధ్య కర్ణాటక, మధ్యప్రదేశ్, పంజాబ్‌రాష్ట్రాలలో అదే జరిగింది. అయితే తెలంగాణలో అలాజరగకుండా జాగ్రత్తపడాలి. రాష్ట్రంలో ఒకవేళ పార్టీ అధికారంలోకి వస్తే ముఖ్యమంత్రి పదవి కోసం కొట్టాడుకోవడం, అసమ్మతినిరాజేయటం, అసంతృప్తితో పార్టీకి రాజీనామా చేయడం వంటి పనులకు స్వస్తి పలకాలి. ముఖ్యమంత్రి ఎవరైనా వారికి మద్దతు పలికి పాలనలో వారికి సహకారం అందించాలి. ప్రజలకిచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను పకడ్బందిగా అమలు చేయాలి. అవినీతికి తావులేని స్వచ్ఛమైన పాలన అందించాలి. అలాఅయితేనే బట్టి విక్రమార్క చేసిన పాదయాత్రకి, రేవంత్‌రెడ్డి, బిఆర్ఎస్ ప్రభుత్వంపై చేసిన పోరాటాలకి, కొనుగోలు వ్యూహాలకు, కార్యకర్తలు పడ్డ శ్రమకి తగిన ఫలితం లభించినట్టు అవుతుంది.

-ఎమ్.ఎస్.శర్మ, హైదరాబాద్

## తారుమారైన అంచనాలు

భారత్ క్రికెట్ జట్టు 1983, 2011 వరల్డ్ కప్ మ్యాచ్‌లనే కాకుండా ఇంకా చాలా వన్డే మ్యాచ్‌లను శనివారం తేదీల్లో ఆడి గెలిచింది. టీమ్ ఇండియాకి శనివారం అచ్చొచ్చినరోజు. 2023 వరల్డ్ కప్‌ఫైనల్ మ్యాచ్‌ను కూడా శనివారం నిర్వహించి ఉంటే బాగుండేది. శనివారం సెంటిమెంట్‌తో భారత జట్టు వరల్డ్ కప్‌ను కచ్చితంగా గెలుచుకుని ఉండేది. అది జరగలేదు. టీమ్ ఇండియా కోట్లాది మంది భారతీయులను తీవ్ర నిరాశకు గురి చేసింది. స్వదేశంలో అదీ ప్రధానమంత్రి పేరుతో ఉన్న మైదానంలో టీమ్ ఇండియా ఓడిపోయింది. వరల్డ్‌కప్ ప్రారంభానికి చాలాముందునుంచే ఈమెగా టోర్నమెంటు విజేతలం మనమే వరల్డ్‌కప్ మనదే అంటూ ఎంతో నమ్మకంతో చెప్పుకుంటూ వచ్చారు. అయితే చివరికి ఏమైంది అంచనాలు తప్పయ్యాయి.

-మిథునం, హైదరాబాద్

## విచ్చలవిడిగా వీధికుక్కలు

విచ్చలవిడిగా వీధి కుక్కలు పట్టణాల్లో, గ్రామాల్లో విస్తరించి ఉన్నాయి. కావున వెంటనే అధికారులు, ప్రభుత్వం వాటిపై చర్యలుతీసుకోవాలి. పెద్దవాళ్లు, చిన్నపిల్లలు స్కూల్ నుండి వచ్చే వాళ్లకు చాలా భయంగా మారింది. కుక్కలపై ప్రభుత్వం తగిన చర్యలు తీసుకోవాలి.

- దేవులపల్లి రమేశ్, నంగునూర్, సిద్దిపేటజిల్లా

## మద్దతుగా నిలవాలి

భారత రాజ్యాంగం ప్రకారం 25 సంవత్సరాలు నిండిన వారు ఎవరైనా సరేఎన్నికల్ల పోటీ చేయవచ్చు. కానీ ఇప్పుడున్న సమాజంలో డబ్బు బలం లేకుండా ఎన్నికల్లో పోటీ చేయడం కష్టం. అందువల్ల యువత రాజకీయాల్లోకి రాలేకపోతున్నారు. ఒకవేళ స్వతంత్ర అభ్యర్థులుగా బరిలోకి దిగిన వారిపై కొంత మంది రాజకీయ నాయకులు వారికున్న అధికారమదంతో దాడులు చేయించడం, వేధింపులకు గురి చేయడం వంటి నీచమైన పనులు చేస్తున్నారు. ప్రస్తుతమున్న అసమర్థ రాజకీయ నాయకుల పనితీరుకు ఇది నిదర్శనం. ఇందుకు కొల్లాపూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేస్తోన్న శిరీష అనే అమ్మాయే ఇందుకుఉదాహరణ. ప్రస్తుతం తనుఇలాంటి వేధింపులనే ఎదుర్కొంటోంది. అందరి నాయకులవలె ఎన్నికల్లో గెలవడానికి అడ్డదారులు తొక్కి, కోట్ల రూపాయలను ఖర్చు చేయకుండా ప్రజలు ఇచ్చి చందాలతో ఎన్నికల ప్రచారం చేస్తూ నేటి యువతికి ఆదర్శంగా నిలుస్తోంది. అసలు తను గెలుస్తుందో లేదో తనకే తెలీదు. కానీ ప్రచారంలో ప్రజల నుంచి ఎక్కువ ఆదరణ వస్తుండడంతో ఇతర పార్టీల అభ్యర్థులు తనకి అడ్డంకులు సృష్టిస్తున్నారు. రాజకీయం అనేది వారసత్వం కాదు. అది పౌరసత్వం అనే విషయాన్ని అందరూ గుర్తుంచుకోవాలి.

-కూరపాటి శ్రావణ్, హైదరాబాద్

## ఆశపోతుల ఆరాటం

అసెంబ్లీ ఎన్నికల్లో కాకుంటె లోక్‌సభ ఎన్నికల్లో పోటీ చేసేందుకు అవకాశాలు ఉంటాయి. కాని అవకాశాల కోసం ఎవరూ ఎదురు చూడడంలేదు. తమకంత ఓపిక లేదన్నట్టుగా ప్రవర్తిస్తున్నారు. టికెట్ ఇవ్వలేదని తెలిసిన వెంటనే కోపోద్రేక్తులు అవుతున్నారు. సొంత పార్టీ వారినే తిడుతూ నిన్నమొన్నటి వరకు విమర్శించిన పార్టీలోకి వెళ్లి చేరుతున్నారు. వీరు నిజంగా పార్టీ విధేయులై ఉంటే ఇలా ఎప్పటికీ చేయరు. టికెట్ ఎవరికిచ్చినా పార్టీ గెలుపుకోసం పనిచేస్తారు.

-ఎం.శ్రీనివాస్, హైదరాబాద్

## కబ్జాలను అరికట్టండి

గత కొన్నేళ్లుగా పలువురు చెరువులను ఆక్రమించుకుంటున్నారు. యంత్రాలు పెట్టి చదును చేసి నిర్మాణాలను చేపడుతున్నారు. భూముల ధరలు పెరగడంతో చివరికి రహదారులను కూడా కబ్జా చేసి దారుణాలకు పాల్పడుతున్నారు. స్థానిక అధికారులు సర్వేచేసి ఆక్రమణలను తొలగించాలి. భూ కబ్జాలు చేసి స్థిరనివాసం ఏర్పర్చుకుంటున్నవారిని కఠినంగా శిక్షించాలి.

-తూలుగు రమణారావు, విజయనగరం జిల్లా

ఎడిట్ పేజీకి.. ఆర్థిక, సాంఘిక, రాజకీయ పరిణామాలకు సంబంధించిన విశ్లేషణాత్మక వ్యాసాలు పంపగోరేవారు ఈ కింది ఈ మెయిల్ చిరునామాకు పంపగలరు. e-mail : editpage@vaartha.com

# ఇజ్రాయెల్-హమాస్ కాల్పుల విరమణ పొడిగింపు?

## సజావుగా సాగిన బందీల విడుదల



**జెరూసలేం, నవంబరు 27:** హమాస్-ఇజ్రాయెల్ మధ్య మరికొంత కాలం కాల్పుల విరమణ కొనసాగే అవకాశాలున్నాయి. ఆదివారంరాత్రి హమాస్ నుంచి కాల్పుల విరమణ పొడిగింపు ప్రతిపాదన రాగా ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు కూడా కొంత సానుకూలంగానే స్పందించారు. తొలుత అంగీకరించిన నాలుగు రోజుల కాల్పుల విరమణ, బందీల మార్పిడి ఒప్పందం కాలాన్ని మరింత పొడిగించాలని ఆదివారం రాత్రి హమాస్ కోరింది. ఈ మేరకు ఒక ప్రకటన విడుదల చేసింది. ఈ విషయాన్ని టైమ్స్ ఆఫ్ ఇజ్రాయెల్ కథనంలో పేర్కొంది. తాత్కాలిక కాల్పుల విరమణ మరికొంతకాలం పొడిగించాలని తాము ఆశిస్తున్నట్లు పేర్కొంది. ఇజ్రాయెల్ జైళ్లలో మగ్గుతున్న మరింత మంది పాలస్తీనీయులను విడిపించడం కోసం దీనిని కోరుతున్నట్లు పేర్కొంది. ఇప్పటికే కుదుర్చుకున్న సంధి గడువు సోమవారం రాత్రితో ముగియనున్నది. ఇప్పటికే ఖతార్, పశ్చిమ దేశాల మధ్యవర్తిత్వంతో ఇజ్రాయెల్-హమాస్ మధ్య తాత్కాలిక కాల్పుల విరమణ ఒప్పందం జరిగింది. అక్టోబరు 7న హమాస్ కిడ్నాప్ చేసిన వారిలో దాదాపు 50 మంది మహిళలు, పిల్లలను వదిలిపెట్టగా ఇక ఇజ్రాయెల్ జైళ్లలోని 150 మంది పాలస్తీనా వాసులను విడుదల చేయాల్సి ఉంది. కాగా ఆదివారంనాటికి 39 మందిని హమాస్, 117 మంది ఇజ్రాయెల్ విడుదల చేసినట్టయింది. ఇక ఈ ఒప్పందాన్ని మరికొంత కాలం కొనసాగించాలంటే హమాస్ ప్రతిరోజు 10 ఇజ్రాయెలీలను విడిచిపెట్టాల్సి ఉంది. ప్రతి ఒక్క బందీకి బదులుగా ముగ్గురు పాలస్తీనా వాస్తులను ఇజ్రాయెల్ విడిచిపెట్టాల్సి ఉంటుంది.

అంతకుముందు హమాస్ ప్రతినిధి ఒకరు ఓ ఆంగ్ల వార్తాసంస్థతో మాట్లాడుతూ తమ గ్రూపు కాల్పుల విరమణను మరో రెండు నుంచి నాలుగు రోజులు పొడిగించుకోవాలని భావిస్తున్నట్లు చెప్పారు. ఈ లెక్కన హమాస్ మరో 40 మంది వరకు బందీలను విడుదల చేసేందుకు సుముఖంగా ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్ కూడా ఇటీవల మాట్లాడుతూ సంధి కొనసాగడం, ఆగిపోవడం అనేది కేవలం హమాస్‌పై ఆధారపడి ఉందని ఇజ్రాయెల్‌పై కాదని పేర్కొన్నారు. ఈ సంధితో హమాస్ బలపడుతుందని తెలిసినా కానీ, బందీల సురక్షిత కోసం ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు అంగీకరించారని పేర్కొన్నారు. మరోవైపు హమాస్ ప్రకటన వచ్చిన కొద్దిసేపటికే ఇజ్రాయెల్ ప్రధాని నెతన్యాహు ఓ వీడియో సందేశం విడుదల చేశారు. తాను సంధి పొడిగింపునకు సానుకూలంగానే ఉన్నట్లు అమెరికా అధ్యక్షుడు జోబైడెన్‌కు వెల్లడించానని తెలిపారు. ఒక్కసారి సంధి ముగిశాక ఐడిఎఫ్ భూతల ఆపరేషన్ పునఃప్రారంభమవుతుందన్నారు. ఇక హమాస్‌ను గాజాలో నామరూపాల్లేకుండా చేస్తామని వెల్లడించారు. ఈ ఆపరేషన్‌లో తాము విజయం సాధిస్తామన్నారు.

# లెస్బోస్ ద్వీపం సమీపంలో మునిగిపోయిన కార్గోషిప్

## 14 మంది గల్లంతు



**ఇస్తాంబుల్, నవంబరు 27:** 'టైటానిక్' సినిమాలో ఆ భారీ నౌక ఎలా మునిగిందో అందరూ చూసే ఉంటారు. అది ఒక మంచుకొండను ఢీకొని సముద్రంలో మునిగింది. సరిగ్గా అలాంటి సీన్ మరోసారి పునరావృతమైంది. కాకపోతే ఇక్కడ మునిగింది కార్గో షిప్. అప్పటివరకూ తన ప్రయాణాన్ని సజావుగా కొనసాగించిన ఆ నౌక ఒక్కసారిగా బోల్తా పడి ముగిపోయింది. బలమైన ఈదురు గాలుల కారణంగానే ఈ ప్రమాదం సంభవించినట్లు తేలింది. లెస్బోస్ ద్వీపం సమీపంలో ఈ ఘటన జరిగింది. ఆ వివరాల్లోకి వెళితే ఉప్పుతో లోడ్ చేయబడిన ఈ కార్గో షిప్ ఈజిప్ట్‌లోని దేఖీలా నుంచి ఇస్తాంబుల్‌కు బయలుదేరింది. ఇది ప్రభుత్వానికి చెందిన ఓడ. ఇందులో మొత్తం 14 మంది సిబ్బంది ఉన్నారు. వారిలో ఇద్దరు సిరియన్ పౌరులు, నలుగురు భారతీయులు, ఎనిమిది మంది ఈజిప్షియన్లు ఉన్నారు. ఈ నౌక ఎక్కడైతే మునిగిందో అక్కడ ఈదురు గాలుల వేగం 'బ్యూఫోర్టు స్కేల్‌లో' 9-10కి చేరుకోవడంతో శనివారమే గ్రీస్‌లోని అనేక ప్రాంతాల్లో నౌకలు పోర్టులకే పోర్టులకే పరిమితమయ్యాయి. కానీ ఈ కార్గోషిప్ మాత్రం వాతావరణ పరిస్థితుల్ని లెక్క చేయకుండా తన ప్రయాణాన్ని కొనసాగించింది. ఈ క్రమంలోనే ఆదివారం తెల్లవారుజామున లెస్‌బోస్‌కు నైరుతి దిశలో 4.5 నాటికల్ మైళ్ల (8.3 కి.మీ.) దిగువకు ఈ కార్గో షిప్ పడిపోయింది. దీంతో అందులోని 14 మంది సిబ్బంది గల్లంతయ్యారు.

ఈ కార్గోషిప్ మునిగిన విషయం తెలిసి ఐదు కార్గోషిప్‌లు, మూడు కోస్ట్‌గార్డ్ నౌకలు, వైమానిక దళం, నేవీ హెలికాప్టర్‌లతోపాటు నేవీ ఫ్రిగేట్ సంఘటనా స్థలానికి చేరుకుని సహాయక చర్యల్లో నిమగ్నమయ్యాయి. ఇదిలా ఉండగా ఆలివర్ తుఫాన్ అడ్రియాటిక్ సముద్రం నుంచి గ్రీస్‌వైపు కదులుతున్నందున వాతావరణ శాఖ 'పరిస్థితులు అధ్వాన్నంగా ఉన్నాయని' శనివారమే హెచ్చరికలు జారీ చేసింది. బహుశా ఈ హెచ్చరికల్ని సీరియస్‌గా తీసుకొని ఉంటే.. ఆ కార్గో షిప్ మునిగిపోకుండా సురక్షితంగా ఉండేది.

# స్టూడెంట్ వీసాకు అమెరికా కొత్త నిబంధనలు

## దరఖాస్తుల దుర్వినియోగాన్ని అరికట్టడానికే మార్పులు



**న్యూఢిల్లీ, నవంబరు 27:** అమెరికాలో చదువులకు వీసా కోసం దరఖాస్తు చేసుకునే భారత విద్యార్థులకు ముఖ్య గమనిక. విద్యార్థి వీసాల దరఖాస్తులకు యుఎస్ ఎంబసీ కొత్త నిబంధనలు తీసుకొచ్చింది. ఈ మార్పులు సోమవారం నుంచి అమలులోకి వచ్చాయి. ఎఫ్, ఎం, జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే విద్యార్థులు ఈ మార్పులను గుర్తుంచుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం వెల్లడించింది. ఈ వీసాల అకడెమిక్, ఒకేషనల్, ఎక్స్ఛేంజ్ స్టూడెంట్స్ కోసం జారీ చేస్తుంటారు. వీసా దరఖాస్తుల్లో మోసాలు, అపాయింట్‌మెంట్ సిస్టమ్ దుర్వినియోగాన్ని అరికట్టేందుకే ఈ నిబంధనలు తీసుకొచ్చినట్లు యుఎస్ ఎంబసీ తెలిపింది.

**కొత్త నిబంధనలు ఇలా..** ఈ వీసాల కోసం దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు అధికారిక వెబ్‌సైట్‌లో తమ ప్రొఫైల్ క్రియేషన్, వీసా అపాయింట్‌మెంట్ షెడ్యూల్ చేసుకునేప్పుడు సొంత పాస్‌పోర్టు సమాచారాన్నే వినియోగించాలి. తప్పుడు పాస్‌పోర్టు నంబరు ఇస్తే ఆ దరఖాస్తులను వీసా అప్లికేషన్ సెంటర్ల వద్ద తిరస్కరిస్తారు. అలాంటి వారి అపాయింట్‌మెంట్లను రద్దు చేస్తారు. వారు వీసా ఫీజులను కూడా కోల్పోవాల్సి ఉంటుంది. తప్పుడు పాస్‌పోర్టు నంబరుతో ప్రొఫైల్ క్రియేట్ చేసుకున్నవారు మళ్లీ సరైన నంబరుతో కొత్త ప్రొఫైల్‌ను క్రియేట్ చేసుకోవాలి. అప్పుడు అపాయింట్‌మెంట్ కోసం బుక్ చేసుకోవాలి. ఇందుకోసం మళ్లీ వీసా ఫీజులను చెల్లించాల్సి ఉంటుంది. పాత పాస్‌పోర్టు పోవడం లేదా చోరీకి గురైతే కొత్త పాస్‌పోర్టు తీసుకున్నవారు, కొత్తగా పాస్‌పోర్టును పునరుద్ధరించుకున్న వారు పాత పాస్‌పోర్టుకు సంబంధించిన ఫొటోకాపీ లేదా ఇతర డాక్యుమెంటేషన్లను అందించాలి. అప్పుడే వారి అపాయింట్‌మెంట్‌ను ప్రాసెస్ చేసేందుకు అనుమతి లభిస్తుంది.

ఎఫ్, ఎం వీసాల కోసం దరఖాస్తు చేసుకునేవారు తప్పనిసరిగా స్టూడెంట్ అండ్ ఎక్స్ఛేంజ్ విజిటర్ ప్రోగ్రామ్ ధ్రువీకరించిన స్కూల్ లేదా ప్రోగ్రామ్‌లో తమ పేర్లను నమోదు చేసుకోవాలి. ఇక జె వీసాల కోసం దరఖాస్తు చేసుకునే వారు అమెరికా విదేశాంగశాఖ అనుమతి ఉన్న సంస్థ నుంచి స్పాన్సర్‌షిప్‌ను పొందాలి. స్టూడెంట్ వీసా కోసం దరఖాస్తు చేసుకోవాలని భావిస్తున్న విద్యార్థులు ఈ మార్పులను దృష్టిలో పెట్టుకోవాలని అమెరికా రాయబార కార్యాలయం సూచించింది. ఈ యేడాది అమెరికా ఎంబసీ రికార్డు స్థాయిలో భారతీయుల వీసాలను ప్రాసెస్ చేసిన విషయం తెలిసిందే.

# సాయుధ తిరుగుబాటు అంచున సియారా లియోన్

## దేశవ్యాప్తంగా కర్ఫ్యూ..!



**సియేర్రా లియోన్,నవంబరు 27 :** మరో ఆఫ్రికా దేశం సాయుధ తిరుగుబాటు అంచుకు చేరింది. ఆదివారం సియర్రా లియోన్‌లో అరాచకం చోటు చేసుకుంది. ఇప్పటికే తిరుగుబాట్లతో సతమతమవుతున్న ఆఫ్రికా ఖండం ఇప్పుడు మరో ప్రభుత్వం కూల్చివేతను చవిచూసేందుకు సిద్ధమైంది. తాజాగా సియారా లియోన్ ఆదివారం గుర్తుతెలియని సాయుధులు మిలటరీ బ్యారక్స్‌పై దాడి చేసి ఆయధాలను అపహరించారు. అంతేకాదు. పలు జైళ్లపై దాడులు చేసి భారీ సంఖ్యలో ఖైదీలను విడిపించుకుంటూన్నరు. ఈ విషయాన్ని అక్కడి ప్రభుత్వంలోని సివిక్ ఎడ్యుకేషన్ మినిస్టర్ ధ్రువీకరించారు. సాయుధులు ఫ్రీ టౌన్ పడెంబా రోడ్‌లోని జైలును కూడా బద్దలు కొట్టారని వెల్లడించారు. 'ఈ పరిస్థితిని తప్పించేందుకు మా దళాలు ఎదురు దాడులు చేస్తున్నాయి. సాయుధులు కొందరు ఖైదీలను అదుపులోకి తీసుకుంటుండగా మిగిలిన వారిని వదిలేస్తున్నారు' అని ఎక్స్ ఖాతాలో పేర్కొన్నారు. ఈపరిణామాల నేపథ్యంలో ఆదివారం ఉదయం నుంచి దేశవ్యాప్తంగా నిరవధిక కర్ఫ్యూ విధిస్తున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. అధ్యక్షుడు జులియస్ మాదా బయో ఈ ఘటనలను బ్యారెక్స్ వద్ద భద్రతా ఉల్లంఘనలుగా అభివర్ణించారు. గుర్తుతెలియని దుండగులు సైనిక ఆయుధాగారాన్ని స్వాధీనం చేసుకోవడానికి యత్నించారని ఆయన పేర్కొన్నారు. ఈ ఘటనపై పశ్చిమాఫ్రికా ఆర్థిక సమూహం ఆందోళన వ్యక్తం చేసింది. 'సియోర్రా లియోన్‌లో ఆయుధగారాన్ని ఆక్రమించుకుని శాంతిని భగ్నం చేయడానికి యత్నాలు జరుగుతున్నట్లు తెలిసింది. అక్కడి ప్రభుత్వంలో రాజ్యాంగవ్యతిరేకంగా జరిగే ఏ మార్పును మేము సహించం' అని పేర్కొంది. మరోవైపు దేశ సైనికులు భారీ ఆయుధాలతో ఫ్రీ టౌన్ నగరానికి చేరుకున్నట్లు అంతర్జాతీయ పత్రికలు కథనాలు వెలువరించాయి. దాడి చేసిన వారిలో చాలా మందిని ఇప్పటికే అరెస్టు చేసినట్లు ఆ దేశధ్యక్షుడు ప్రకటించారు. ఆఫ్రికాలోని సాహిల్ ప్రాంతంలో ఇప్పటికే బుర్కినా ఫాసో, మాలి, చాడ్, సూడాన్ సైనిక పాలనలోకి జారిపోయారు. ఇటీవల నైగర్ పూర్తిగా సైనిక పాలకుల చేతిలోకి వెళ్లిపోయింది. ఇక ఈ ఏడాది జూన్‌లో సియర్రా లియోన్‌లో జరిగిన ఎన్నికల్లో అధ్యక్షుడు బయో తిరిగి ఎన్నికయ్యారు.

ఈఎన్నికలో పారదర్శకత లోపించింది. అంతర్జాతీయ పరిశీలకు మొదటి నుంచి తీవ్ర ఆరోపణలు చేస్తున్నారు. ఇక అమె రికా, ఐరాపా సమాఖ్య, తిరుగుబాట్లు జరిగే కొద్ది రష్యా, వాగ్నర్ గ్రూపు ప్రాబల్యం గణీయంగా పెరుగుతోంది. పశ్చిమ దేశాల ఆందోళనకు ఇదే ప్రథమ కారణం.

# సరిహద్దుల్లో టెన్షన్.. సైన్యాన్ని దించిన కిమ్!



**ప్యాంగాంగ్,నవంబరు 27 :** ఉత్తర కొరియా తన సరిహద్దుల్లో గస్తీ కేంద్రాలను పునరుద్ధరిస్తున్నట్లు దక్షిణ కొరియా ఆరోపించింది. ఉత్తర కొరియా తన నిఘా ఉపగ్రహాన్ని కక్ష్యలో ప్రవేశపెట్టిన వేళ ఉత్తర కొరియా, దక్షిణ కొరియాల మధ్య వివాదం ముదురుతున్నట్లు కనిపిస్తోంది. సరిహద్దుల్లో ఉద్రిక్తతలు మరింత రాజుకున్నాయి. 2018నాటి ఓ ఒప్పందం ప్రకారం సరిహద్దులో తొలగించిన గస్తీ కేంద్రాలను ఉత్తర కొరియా పునరుద్ధరిస్తున్నట్లు సియోల్ ఆరోపించింది. సైన్యంతోపాటు భారీ ఎత్తున ఆయుధాలనూ మోహరించినట్లు పేర్కొంది. సైనిక ఘర్షణలను తగ్గించేందుకు గాను 2018 నాటి ఓ ఒప్పందం ప్రకారం ఇరుదేశాలు గతంలో తమ సరిహద్దుల్లో 11 చొప్పునా గార్డు పోస్టులను తొలగించాయి. ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగానికి ప్రతిగా 2018 నాటి ఈ ఒప్పందాన్ని పాక్షికంగా నిలిపేస్తున్నట్లు దక్షిణ కొరియా ఇటీవల ప్రకటించింది. దీన్ని కనీసం రక్షణ చర్యగా పేర్కొంటూ తమ నిఘా విమానాలు తిరిగి సరిహద్దుల్లోని నోఫ్లై జోన్‌లో ఎగురుతాయని తెలిపింది. దీన్ని ఉత్తర కొరియా తప్పుపట్టింది. ఇకపై ఆ ఒప్పందానికి తాము కట్టుబడి ఉండబోమని తెలిపింది. ఈ క్రమంలో సరిహద్దుల్లో గస్తీ కేంద్రాల పునరుద్ధరణ, కందకాల నిర్మాణం వంటి పనులను గుర్తించినట్లు ద.కొరియా సైన్యం మీడియాకు తెలిపింది. ఉత్తర కొరియా అక్కడ సైన్యాన్ని, భారీ ఆయుధాలను మోహరించినట్లు గుర్తించినట్లు చెప్పింది. ఈ పరిణామల నడుమ సరిహద్దుల్లో ఉత్తర కొరియా కార్యకలాపాలను నిశితంగా పరిశీలించాలని దక్షిణ కొరియా అధ్యక్షుడు యూన్‌సుక్ యోల్ తన సైన్యాన్ని ఆదేశించినట్లు అధ్యక్షకార్యాలయం తెలిపింది. ఎటువంటి పరిస్థితులనైనా ఎదుర్కొనేందుకు దృఢమైన సంసిద్ధతను కొనసాగించాలని సూచించారు. ఇదిలా ఉండగా ఉత్తర కొరియా నిఘా ఉపగ్రహ ప్రయోగాన్ని దోఇన కొరియా, అమెరికా తదితరదేశాలు తీవ్రంగా ఖండించిన విషయం తెలుసిందే. దీన్ని శాంతిభద్రతలకు విఘాతం కలిగించే రెచ్చగొట్టే చర్యగా పేర్కొన్నారు.



# గుజరాత్‌లో వడగండ్ల వాన..పిడుగుపాటుకు 20మంది మృతి

**గాంధీనగర్,నవంబరు 27:** గుజరాత్‌లో ఉరుములు, మెరుపులతో భారీ వర్షం కురిసింది. పలు చోట్ల పిడుగులుపడి 20 మంది ప్రాణాలు కోల్పోయినట్లు అధికారులు వెల్లడించారు. అకాల వర్షాలతో గుజరాత్ రాష్ట్రం అతులాకుతలమైంది. రాష్ట్ర వ్యాప్తంగా పలు చోట్ల ఆదివారం వర్షం కురిసింది. కొన్నిచోట్ల వడగండ్లు పడ్డాయి. ఇక పలు ప్రాంతాల్లో పిడుగులు పడి 20మంది మృతిచెందినట్లు రాష్ట్ర ఎమర్జెన్సీ ఆపరేషన్ సెంటర్ అధికారులు సోమవారం వెల్లడించారు. గుజరాత్ మొత్తం 252 తాలుకాలో 234చోట్ల ఉరుములు, మెరుపులతో కూడిన భారీ వర్షాలు కురిశాయి. సూరత్, సురేంద్రనగర్, ఖేడా, తాపి, భరూచ్‌లో16గంటల్లో రికార్డుస్థాయిలో 50-117మి.మీ వర్షపాతం నమోదైంది. రాజ్‌కోట్, మోర్బీ జిల్లాల్లో కొన్ని వడగండ్లు కురిశాయి. దీంతో పంటలకు తీవ్ర నష్టం వాటిల్లింది. వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు నీటమునిగాయి. సౌరాష్ట్ర ప్రాంతంలో ఫ్యాక్టరీలు మూతబడ్డాయి. దాహోద్ జిల్లాలో పిడుగు పాటుకు నలుగురు, భరూచ్‌లో ముగ్గురు, తాపిలో ఇద్దరు మృతిచెందినట్లు అధికారులు తెలిపారు. అహ్మదాబాద్, అమ్రేలీ, సూరత్, సురేంద్రనగర్ తదితర ప్రాంతాల్లో పిడుగులు పడి మరో11 మంది మరణించినట్లు పేర్కొన్నారు. అకాల వర్షాలతో పలువురు మృతి చెందడంపై కేంద్ర హోంమంత్రి అమిత్ షా దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. మృతుల కుటుంబాలకు సానుభూతి ప్రకటించారు. అటు రాజస్థాన్, మహారాష్ట్రలోనూ నిన్నటి నుంచి వర్షాలు కురుస్తున్నాయి. ఈశాన్య అరేబియా సముద్రంలో తుఫాను ఏర్పడే అవకాశాలున్నట్లు భారత వాతావరణశాఖ వెల్లడించింది. దీంతో గుజరాత్, రాజస్థాన్‌లోని కొన్ని ప్రాంతాల్లో సోమవారం కూడా వర్షాలు కురిసే అవకాశముందని ఐఎండీ అంచనా వేసింది.

# ఉత్తరకాశీ టన్నెల్..31 మీటర్ల వర్టికల్ డ్రిల్లింగ్ పూర్తి

**డెహ్రాడూన్, నవంబర్ 27:** ఉత్తరకాశీలోని సిల్క్యారా సొరంగంలో ప్రస్తుతం నిలువుగా డ్రిల్లింగ్ జరుగుతోంది. ఇప్పటి వరకు 31 మీటర్ల మేర డ్రిల్లింగ్ జరిగినట్లు అధికారులు చెప్పారు. సుమారు 86 మీటర్ల కింద 41 మంది కార్మికులు చిక్కుకుని ఉన్నారు. ఆ కార్మికులను రక్షించేందుకు వర్టికల్ డ్రిల్లింగ్ చేస్తున్న విషయం తెలిసిందే. 800, 900 మిల్లిమీటర్లు లేదా 1.2 మీటర్ల వెడల్పు ఉన్న పైప్‌లైన్ వేసేందుకు డ్రిల్లింగ్ జరుగుతోంది. అయితే ప్రస్తుతం ఉత్తరాఖండ్‌లో వాతావరణం అనుకూలంగా లేదు. రాబోయే రెండు రోజుల్లో వర్షాలు, స్నోఫాల్ ఉంది, నవంబర్ 27వ తేదీన వర్ష సూచన ఉన్నట్లు వెదర్‌శాఖ వార్నింగ్ ఇచ్చింది. దాదాపు 100 గంటల్లో 86 మీటర్ల లోతు డ్రిల్లింగ్ చేయనున్నట్లు రోడ్లశాఖ అదనపు కార్యదర్శి అహ్మద్ తెలిపారు. ఒకవేళ ఎటువంటి ఆటంకం ఎదురుకాకుంటే అనుకున్న సమయానికి డ్రిల్లింగ్ పూర్తి అవుతుందన్నారు. అయితే ఏదో ఒక దశలో మాత్రం డ్రిల్లింగ్ మెషీన్ నీడిల్‌ను మార్చాల్సి ఉంటుందన్నారు. మాన్యువల్ డ్రిల్లింగ్ పైప్‌లో ఏర్పడే శిథిలాల్ని తొలగిచేందుకు ర్యాట్ హోల్ మైనింగ్ టెక్నిక్ ద్వారా తొలగించనున్నారు. భారతీయ ఆర్మీకి చెందిన మద్రాస్ ఇంజనీరింగ్ గ్రూపుకు చెందిన ఇంజినీర్ల బృందం డ్రిల్లింగ్ పనులు పర్యవేక్షిస్తుంది. ఈ బృందంలో ఆరు మంది స్పెషలిస్టులు ఉన్నారు.



# గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ సహకారం అవసరం

## సిజెఐ జస్టిస్ చంద్రచూడ్

**హైదరాబాద్, నవంబరు 27ప్రభాతవార్త :** ప్రతి ఒక్కరిని న్యాయం అందించేందుకు గ్లోబల్ సౌత్‌లోని దేశాల మధ్య న్యాయపరంగా సహకారం అవసరమని సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి (సిజేఐ)జస్టిస్ డివై చంద్రచూడ్ అన్నారు. యాక్సెస్ టూ ఎయిడ్ అనే అంశంపై సోమవారం ఢిల్లీలో జరిగిన గ్లోబల్ సౌత్ దేశాల న్యాయమూర్తులు, న్యాయ నిపుణులు, న్యాయాధికారుల అంతర్జాతీయ సదస్సులో ఆయన కీలకోపన్యాసం చేశారు. జాతీయ న్యాయసేవల సంస్థ, ఇంటర్నేషనల్ లీగల్ ఎయిడ్ ఫౌండేషన్, యూనిసెఫ్, యూఎన్ డెవలప్ మెంట్ ప్రోగ్రామ్ సంయుక్తంగా ఈ అంతర్జాతీయ సదస్సు ఏర్పాటు చేశాయి. ఈ సందర్భంగా చంద్రచూడ్ మాట్లాడుతూ న్యాయ సహాయం అందించే విషయంలో గ్లోబల్‌నార్త్ గుత్తాధిపత్యం కనిపిస్తోందన్నారు. ఆర్థిక, వాణిజ్య సంబంధాలకు అతీతంగా గ్లోబల్ సౌత్ దేశాల మధ్య న్యాయ అవసరాలు విస్తరించేందుకు ఈ సదస్సు తోడ్పడుతుందని చెప్పారు. అందువల్ల ఈ సదస్సు తొలి అడుగుగా చరిత్రాత్మకం కానుందన్నారు. ఈ సదస్సు ద్వారా 69 దేశాల మధ్య న్యాయవ్యవస్థల మధ్య పరస్పర సహకారాన్ని అందించేందుకు తోడ్పడుతుందని చంద్రచూడ్ విశ్వాసం వ్యక్తం చేశారు.

# కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు నేను గ్యారంటీ

## మాజీ ఎంపి విజయశాంతి

**మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారు**

**బిసిలకు సీట్లు ఇవ్వరుకాని సిఎంను ఎలా చేస్తారని బిజెపిపై ఫైర్**

**ఇబ్రహీంపట్నంలో కాంగ్రెస్ పార్టీ భారీ రోడ్ షో**

**కాంగ్రెస్‌కే ఓటు వేయలని రోడ్‌షోకు వచ్చిన ప్రజలతో అమ్మవారిపై ప్రమాణం చేయించిన విజయశాంతి**

**ఇబ్రహీంపట్నం, నవంబర్ 27, ప్రభాతవార్త:** కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీలకు అధికారంలోకి వచ్చిన వెంటనే అమలయ్యేల నేను గ్యారంటీ అని మాజీ ఎంపి, కాంగ్రెస్ పార్టీ క్యాంపెయిన్ కమిటీ కో ఆర్డినేటర్ విజయశాంతి ప్రజలకు హామీనిచ్చారు. అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి కాంగ్రెస్ ఆరు గ్యారంటీలకు సంబంధించి తాను గ్యారంటిగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసారు. ఎన్నికల ప్రచారంలో బాగంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డిని గెలిపించాలని సోమవారం ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ కేంద్రంలో నిర్వహించి రోడ్ షోలో విజయశాంతి ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం అంబేద్కర్ చౌరస్తాలో ప్రజలను ఉద్దేశించి ఆమే మాట్లాడుతూ మోడీ, కెసిఆర్ కుల రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కులాలలు మతాల పేరుతో రాజకీయం చేస్తున్నవారిని ప్రజలు గమనించాలన్నారు. బిసిలకు సీట్లు ఇవ్వని బిజెపి బిసి సిఎం చేస్తామని చెప్పాడం హాస్యస్పదంగా ఉందన్నారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలనలో ప్రజలు అదోగతి పాలయ్యారని విమర్శించారు. పేదల బ్రతుకులు మార్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని తెలంగాణలో అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. కేసిఆర్‌కు రెండు సార్లు అధికారం ఇస్తే రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసారని విమర్శించారు. తెలంగాణలో బాగుపడింది కెసిఆర్ కుటుంబం ఆ పార్టీ ఎమ్మెల్యేలు మాత్రమేనని అన్నారు. కెసిఆర్, మోడీ మధ్య రహస్య ఒప్పందం ఉందని లేకపోతే కవితను లిక్కర్ స్కాంలో ఎందుకు అరెస్టు చేయడంలేదని ప్రశ్నించారు. కాంగ్రెస్ బిజెపిని ఘోరంగా ఓడించాలని ప్రజలకు విజయశాంతి పిలుపునిచ్చారు.



సోమవారం ఇబ్రహీంపట్నంలో జరిగిన రోడ్ షోలో పాల్గొన్న కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు

**కాంగ్రెస్ అభ్యర్థి మల్‌రెడ్డి రంగారెడ్డి మాట్లాడుతూ**

కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన వెంటనే సోనియా గాంధి ప్రకటించిన ఆరు గ్యారంటీలను అమలు చేస్తామని, ఆరు గ్యారంటీలకు తాను గ్యారంటీగా ఉంటానని బాండ్ పేపర్‌పై సంతకం చేసి మరీ ప్రజలకు హామినిచ్చారు.

అధికారంలోకి రాగానే మహాలక్ష్మి పథకం ద్వార మహిళలకు ప్రతి నెల రూ.2500లు, రూ.500లకే వంట గ్యాస్, ఆర్టీసి బస్సులో ఉచిత ప్రయాణం, అదేవిదంగా ఇళ్లు లేని పేదలకు ఇంటి స్థలం, నిర్మాణానికి రూ.5లక్షల ఆర్థిక సాయం అందజేస్తున్నట్లు తెలి పారు.చేయూత పథకం ద్వార నెలకు రూ.4వేల పింఛన్, ఆరోగ్య శ్రీ ద్వార రూ.10లక్షల వరకు వైద్యం, గృహాజ్యోతి పథకం ద్వార ప్రతి కుటుంబానికి 200ల యూనిట్ల ఉచిత కరెంటు ఇవ్వన్నున్నట్లు చెప్పారు.రైతు భరోస ద్వార రైతులకు రూ.15వేలు పంట పెట్టుబడి సహాయం, వ్యవసాయ కూలీలకు రూ.12వేలు ఆర్థిక సహాయం, వరి పంటకు ప్రతి క్వింటాకు రూ.5వందలు బోనస్ ఇవ్వన్నుట్లు చెప్పారు.యువవికాసం సథకం ద్వార విద్యార్థులకు రూ.5లక్షల విద్యా భరోస, ప్రతి మండలంలో తెలంగాణ ఇంటర్నేషనల్ పాఠశాలలు ఏర్పాటు చేయనున్నట్లు హామీనిచ్చారు. ఇబ్రహీంపట్నంలో రోడ్లన్ని అద్వానంగా ఉన్నాయని ఎలాంటి అభివృద్ధి జరగలేదన్నారు.మంచిరెడ్డి కిషన్ రెడ్డి భూ బకాసూరుడని ఆరోపించారు. ఇబ్రహీంపట్నం అభివృద్ధి కాంగ్రెస్ పార్టీ తోనే సాధ్యమన్నారు. ప్రజలందరు కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి అధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు.

మల్‌రెడ్డి రంగారెడ్డి , విజయశాంతి సమక్షం లో బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, మేతరి సంఘం జిల్లా అధ్యక్షుడు ఇందూరి శ్రీనివాస్ కాంగ్రెస్ పార్టీలో చేరారు. రోడ్ షోలో టిపిసిసి ప్రదాన కార్యదర్శి చిలుక మదుసూధన్ రెడ్డి, ఇబ్రహీంపట్నం మున్సిపాలిటీ చైర్‌పర్సెన్ కప్పరి స్రవంతి, సీనియర్ నాయకులు గురునాథ్ రెడ్డి,మల్‌రెడ్డి రామ్ రెడ్డి, కప్పరి లక్ష్మయ్య, కొత్తకుర్మ మంగమ్మశివకుమార్, మండల అధ్యక్షుడు జడల రవీందర్ రెడ్డి, మున్సిపాలిటీ అధ్యక్షులు అకుల ఆనంద్, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు, మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# 900 అక్రమ అబార్షన్లు చేసిన డాక్టర్ అరెస్ట్



**బెంగళూరు, నవంబర్ 27:** అక్రమరీతిలో అబార్షన్లు చేసిన ఓ డాక్టర్‌ను, ల్యాబ్ టెక్నీషియన్‌ను కర్ణాటక పోలీసులు అరెస్ట్ చేశారు. గత మూడేళ్ల నుంచి ఆ డాక్టర్ సుమారు 900 మందికి అక్రమంగా అబార్షన్లు చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. డాక్టర్ చందన్ బల్లాల్‌తో పాటు టెక్నీషియన్ నిసార్‌ను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. మైసూర్ జిల్లాలో ఉన్న ఆసుపత్రిలో పేషెంట్ నుంచి 30 వేలు తీసుకుని అబార్షన్ చేసినట్లు ఆరోపణలు ఉన్నాయి. గత వారమే ఆ ఇద్దర్నీ అదుపులోకి తీసుకున్నారు. ఈ కేసులో హాస్పిటల్ మేనేజర్ మీనా, రెసెప్షనిస్ట్ రిజ్మా ఖాన్‌ను ఇప్పటికే అరెస్టు చేశారు. అబార్షన్ల రాకెట్‌కు సంబంధించిన సమాచారాన్ని పోలీసులు రిలీజ్ చేశారు.




# ఆటోల్లో పరిమితికి మించి ప్రయాణికులను తరలిస్తే చర్యలు తప్పవు

## ఎస్పి ప్రశాంతి హెచ్చరిక




ప్రభాతవార్త-ఏలూరు : ఆటోలలో పరిమితికి మించి ప్రయాణికులను గాని విద్యార్థిని, విద్యార్థులను తరలిస్తే చట్ట ప్రకారం ఆటో డ్రైవర్లపై కేసులు నమోదు చేస్తామని ఏలూరు జిల్లా ఎస్పీ డి.మేరీ ప్రశాంతి హెచ్చరించారు. సోమవారం ఏలూరు అమీనాపేటలో ఉన్న పోలీస్ కల్యాణ మండపంలో ఆటో డ్రైవర్లతో నిర్వహించిన అవగాహన సదస్సుకు ఎస్పీ ప్రశాంతి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఏలూరు టౌన్ పరిధిలో స్పెషల్ డ్రైవ్ నిర్వహించి, ఆటో యూనియన్లు రహదారి ప్రమాదాల నివారణకు చర్యలు చేపట్టాలన్నారు. విద్యార్థిని విద్యార్థులను సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని, విద్యార్థిని విద్యార్థుల తల్లిదండ్రులు డ్రైవర్లపై నమ్మకంతో ఆటోలలో పిల్లల్ని పంపిస్తున్నట్లు వివరించారు. మీ పిల్లల పట్ల మీరు ఎంత శ్రద్ధ వహిస్తారో ఎదుటివారి పిల్లలపై కూడా అంతకంటే ఎక్కువ శ్రద్ధ వహించి సురక్షితంగా గమ్యస్థానాలకు చేర్చాలని అన్నారు. ఏలూరు టౌన్ పరిధిలో ఎక్కువగా వ్యాపార సంస్థలు మరియు విద్యాసంస్థలు ఉన్న కారణంగా ఆటో డ్రైవర్లు ఆటోలను ట్రాఫిక్కుఅవరోధం కలిగించకుండా ట్రాఫిక్ నియమ నిబంధనలో తప్పనిసరిగా పాటించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ట్రాఫిక్ సీఐ వరప్రసాద్, ట్రాన్స్పోర్ట్ అధికారులు, డిటిఆర్బి ఎస్ఐ కే.రాంబాబు, మరియు పోలీసు అధికారులు ఆటో డ్రైవర్లు ఆటో యూనియన్ నాయకులు పాల్గొన్నారు.

# ట్రిపుల్ ఐటీ లో 2 వేల మందికి ఉచిత కంటి వైద్య చికిత్సలు





నూజివీడు, నవంబరు26 ప్రభాతవార్త: అశ్విని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా' స్థానిక ట్రిపుల్ ఐటి ఆధ్వర్యంలో, హెల్పింగ్ హాండ్స్ నూజివీడు వారి సహకారంతో ఆదివారం ఉచిత నేత్ర వైద్య చికిత్స లు నిర్వహించారు. ఉదయం నుంచి సాయంత్రం వరకు నిర్వహించడం జరిగిందని డా. శ్రీనివాస్ పేర్కొన్నారు.ఎ. గీతా శ్రీనివాస్, డా. చైతన్య అరవింద్ ., డా.నిఖిల మీనాక్షి ., చైతన్య కంటి ఆసుపత్రి, విజయవాడ వారి పర్యవేక్షణలో కే.పి.రాజు, నీలిమ ఆప్టికల్, వుయ్యూరు వారి సిబ్బందిచే, హెల్పింగ్ హాండ్స్ వాలంటీర్స్ 50 మంది సహకారంతో నిర్వహించబడింది. ఉచిత కంటి పరీక్షలు, ఉచిత కళ్లజోళ్ల పంపిణి, ఉచిత కంటి ఆపరేషన్లు, ఉచిత మందుల పంపిణి ఈ శిబిరం ప్రత్యేకత. శిబిరంలో, కంటి పరీక్షలకు 11 కౌంటర్లు, మందుల పంపిణీ కి ఒక కౌంటర్, కళ్లజోళ్ల పంపిణి కి రెండు కౌంటర్లు, ఆపరేషన్లు కు ఒక కౌంటర్, రిజిస్ట్రేషన్లకు 7 కౌంటర్ ఏర్పాటు చేశారు.ఈ సదుపాయాన్ని నుజివీడు విద్యార్థులు, టీచింగ్ నాన్ టీచింగ్ ఫ్యాకల్టీ, పరిసర గ్రామాల ప్రజలు వినియోగించుకున్నారు. ముందస్తు రిజిస్ట్రేషన్ 1800లు మంది చేసుకొనగ, మొత్తం 2 వేల మంది సదుపాయాన్నిఉపయోగించుకున్నారు. క్యాంపస్ నందు ఉచిత కంటి చికిత్సలు శిబిరాన్ని ఏర్పరచుకోవడానికి సహకరించిన ఆర్ జి కే టి నూజివీడు యాజమాన్యం వారికి అశ్విని ఫౌండేషన్ ఆఫ్ ఇండియా వారు కృతజ్ఞతలు తెలియజేశారు.

# జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన ముసునూరు విద్యార్థిని



ముసునూరు, నవంబరు26 ప్రభాతవార్త: స్థానిక ఏపీ ఆర్ గురుకుల బాలికల పాఠశాలలో చదువుతున్న ఒక విద్యార్థిని జాతీయస్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల ప్రధాన ఆచార్యులు కే. ప్రవీణ ఆదివారం తెలిపారు. ఇటీవల అన్నమయ్య జిల్లా చిట్వేల్ లో జరిగిన 14 సంవత్సరాల లోపు బాల బాలికల రాష్ట్రస్థాయి పోటీలకు తమ పాఠశాల నుంచి 4 మంది విద్యార్థినీలు హాజరు కాగా ఉమ్మడి కృష్ణాజిల్లా తరపున మూడో స్థానంలో విజయం సాధించారు. పి జ్యోతి , 9వ తరగతి చదువుతున్న విద్యార్థిని జాతీయ స్థాయికి ఎంపికైనట్లు ఆమె వివరించారు. వచ్చే జనవరి 23వ తేదీన రాజంపేటలో నిర్వహించే జాతీయస్థాయి కబడ్డీ పోటీలలో జ్యోతి పాల్గొంటుందని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సదరు విద్యార్థినీని పాఠశాల ఉపాధ్యాయులు, పి .ఈ. టి నాగమల్లేశ్వరి అభినందించారు.

# సేనాధిపతిని సత్కరించిన ఏపీయూడబ్ల్యూజే నేతలు




కైకలూరు నవంబర్ 27 (ప్రభాతవార్త) ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి సేన దినపత్రిక అధినేత ఏవి శ్రీనివాసరావుని సోమవారం కైకలూరు పట్టణంలోని ఆయన నివాసం వద్ద కలిసి ఏపీయూడబ్ల్యూజే జిల్లా నేతలు ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాల విభజన అనంతరం మన కైకలూరు నియోజకవర్గం ఏలూరు జిల్లాలో కలిశాక ప్రప్రథమంగా జరిగిన జిల్లా నూతన కార్యవర్గంలో 6 జిల్లా పదవులు సాధించుకువచ్చిన ఏపీయూడబ్ల్యూజే రాష్ట్ర కోశాధికారి, సేనాధిపతి ఏవి శ్రీనివాసరావుకి హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేస్తూ ఇలాంటి నేతలు మన కైకలూరు లో వుండటం గర్వించదగ్గ విషయమన్నారు. అనంతరం సేనాదిపతి మాట్లాడుతూ యూనియన్ బలోపేతానికి నిరంతరం కృషి చేయాలని సూచించారు. సత్కరించిన వారిలో ఏపీయూడబ్ల్యూజే ఏలూరు జిల్లా సంయుక్త కార్యదర్శి పెద్ది సురేష్, స్మాల్ అండ్ మీడియం న్యూస్ పేపర్స్ అసోసియేషన్ జిల్లా జనరల్ సెక్రటరీ కురెళ్ళ కిషోర్, ఎలక్ట్రానిక్ మీడియా సంయుక్త కార్యదర్శి సత్యవోలు శ్రీనివాసరావు, కార్యవర్గ సభ్యులు అంకెం రాము,నరహరిశెట్టి శ్యాంబాబులు ఉన్నారు.

# అంతర్జాతీయ స్థాయిలో బంగారు పతకం సాధించిన విద్యార్థి రవికార్తీక్




జంగారెడ్డిగూడెం – ప్రభాతవార్త : ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన అంతర్జాతీయ పారా స్విమ్మింగ్ పోటీల్లో ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన బుడిగిన రవికార్తీక్ బంగారు పతకం సాధించి అంతర్జాతీయ స్థాయిలో భారత త్రివర్ణ పతాకాన్ని రెపరెపలాడించాడు. మరో ఈవెంట్లో వెండి పతాకం సాధించి రాష్ట్ర కీర్తి ప్రతిష్టలు చాటి చెప్పాడు. బుడిగిన రవి కార్తీక్ ఈ నెల 7 నుంచి 14వ తేది వరకు ఈజిప్టు రాజధాని కైరోలో జరిగిన సిటీ పారా స్విమ్మింగ్ వరల్డ్ సిరీస్-ఈజిప్టులో రెండు విభాగాల్లో వంద మీటర్ల బటర్ ఫ్లై స్ట్రోక్, జూనియర్ విభాగంలో బంగారు పతకం, వంద మీటర్ల బ్రీస్ట్ స్ట్రోక్ జూనియర్ విభాగంలో వెండి పతకం సాధించాడు. రవి కార్తీక్ సాధించిన మొట్టమొదటి ఇంటర్నేషనల్ మెడల్స్ ఇవి. గతంలో జాతీయ పారా స్విమ్మింగ్ కాంపిటేషన్-2021 బెంగళూరులో జరగగా రవికార్తీక్ మూడు బంగారు పతకాలు, అదే ఏడాది ఉదయ్పూర్లో జరిగిన పోటీల్లో మూడు బంగారు పతకాలు, 2022లో గౌహతిలో జరిగిన పోటీల్లో మూడు బంగారు పతకాలు సాధించాడు. ఎస్ఏపీ ఆధ్వర్యంలో ఎర్ర కాలువ జలాశయంలో నిర్వహించిన జల క్రీడల్లో ప్రాథమికంగా కోచ్లు రాజేష&, కృష్ణమూర్తి వద్ద స్విమ్మింగ్ నేర్చుకుని వారి సలహా, సూచనలతో 2021వ సంవత్సరంలో ఎస్ఏపీ ఆధ్వర్యంలో ఏలూరు స్విమ్మింగ్ పూల్లో బి.గణేష్ వద్ద నేర్చుకుంటూ కోచ్లు సలహా మేరకు ఇప్పుడు హైదరాబాద్ జియాన్ స్పోర్ట్స్లో జాన్ సిద్ధిక్ వద్ద తర్ఫీదు పొందుతున్నాడు. రవి కార్తీక్ అంతర్జాతీయ స్థాయిలో భారత కీర్తి ప్రతిష్టలు ఇనుమడింపజేస్తూ బంగారు, వెండి పతకాలు సాధించడం పట్లసోమవారం పలువురు క్రీడాభిమానులు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రవికార్తీక్కు అన్ని విధాల ప్రోత్సాహాన్ని అందిస్తున్న అతని తండ్రి సీనియర్ న్యాయవాది బుడిగిన నాగేంద్రకుమార్ను, అంతర్జాతీయ విజేత రవికార్తీక్ను జంగారెడ్డిగూడెంలో సోమవారం పలువురు ప్రముఖులు అభినందించారు.

# పంట భూములకు వెళ్లేందుకు కల్వర్టు నిర్మించండి



చాట్రాయి, నవంబర్ 27, ప్రభాతవార్త : పంట భూములకు వెళ్లేందుకు రహదారులకు వాగులు అడ్డంగా ఉండడంతో వ్యవసాయ ఉత్పత్తులు ఇంటికి చేర్చుకునేందుకు ఇబ్బందిగా మారిందని కల్వర్టులు నిర్మించి రైతులను ఆదుకోవాలని చాట్రాయి మండలం ఆరుగొలనుపేట రైతులు కోరుతున్నారు. నల్ల రాళ్లరోడ్డులో మూడు వాగులు ఉండటం వల్ల వర్షాలు పడిన సమయంలో రాకపోకలకు ఇబ్బందిగా మారిందని రైతులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఈ రహదారిలో సుమారు 1000 ఎకరాలు వరకు సాగు భూములు ఉండగా రైతులందరికీ ఇదొక్కటే రహదారి కావడంతో అన్నదాతలు అష్ట కష్టాలు పడుతున్నారు. నిత్యం వందలాది వాహనాలు తో పాటు పశువులను కూడా ఈ రోడ్డు నుండి మేత కోసం పొలాలకు తీసుకు వెళ్లాల్సి ఉంది. భారీగా వర్షాలు పడిన సమయంలో ఈ రోడ్డులో వెళ్లాలంటే సాహసం చేయాలనే చెప్పాలి. ఈ రోడ్డులో మోతాల చెరువుకి వెళ్లే వాగు, బేపనగుంట వాగు, పంగిడి చెరువుకి వెళ్లే లోతు వాగులు ఉన్నాయి. వర్షాలు అధికంగా వచ్చినప్పుడు రోడ్డుకు గండి పడుతుండటంతో వాహనాల రాకపోకలు కూడా వీలులేని పరిస్థితి ఏర్పడుతుంది. గండ్లు పడకుండా కలవట్లేదు నిర్మాణం చేస్తే రైతులు తమ వ్యవసాయ ఉత్పత్తులను ఇంటికి చేర్చుకునేందుకు అనువుగా ఉంటుందని రైతులు కోరుతున్నారు. అయితే ఈ సమస్యపై ఆరుగొలను పేట గ్రామస్తులు పలుమార్లు అధికారులకు విజ్ఞాపన పత్రాలు అందజేసినా ప్రయోజనం శూన్యమైందని ఉన్నతాధికారులు ఈ సమస్యపై దృష్టి పెట్టి రైతులకు మేలు చేసేందుకు తగు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

# జిల్లాలో "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమాన్ని విజయవంతం చేయాలి

- డిసెంబర్ 15 నుండి అడుదాం - ఆంధ్రా క్రీడా పోటీలు ప్రారంభం
- క్రికెట్, కబడ్డీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ లలో క్రీడా పోటీలు
- 15 సంవత్సరాలు నిండిన వారు ఆన్ లైన్ లో పేర్లు నమోదు చేసుకోవాలి.
-నేటి (27.11.2023) నుండి దరఖాస్తులకు ఆహ్వానం
- జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి



భీమవరం: నవంబర్ 27 ప్రభాతవార్త : "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలను జిల్లాలో విజయవంతం చేయాలని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి అధికారులను అదేశించారు.సోమవారం స్థానిక కలెక్టరేట్ స్పందన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ మరియు నోడల్ అధికారి ఎస్ రామ్ సుందర్ రెడ్డి "ఆడుదాం ఆంధ్ర" కార్యక్రమం సమాచారం, మస్కట్ లోగో గోడ ప్రతులను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 15 ఏళ్లు పైబడిన యువత క్రీడల యందు పాల్గొనేందుకు ప్రోత్సహించడం, ఆరోగ్యకరమైన జీవన శైలి, మంచి అలవాట్లు అలవర్చుకోవడం, వారికి క్రీడల యందు మక్కువ ఏర్పడే లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ఆడుదాం ఆంధ్ర క్రీడల పోటీలను ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్నదన్నారు. అన్ని వయసుల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. ఇందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. దీనిలో భాగంగా పురుషులు, మహిళల కోసం 5 విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నాను. వాటిలో 1) షటిల్ బ్యాడ్మింటన్, 2) క్రికెట్, 3) కబడ్డీ, 4) ఖో-ఖో, 5) వాలీబాల్ ఉన్నాయన్నారు. ఇదే విధంగా అన్ని స్థాయిలలో పోటీ లేని మూడు అదనపు క్రీడలను కూడా నిర్వహించడం జరుగుతుందన్నారు. వాటిలో మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఉన్నాయని తెలిపారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ/వార్డు సచివాలయాల పరిధిలో నివాసంగా ఉండాలన్నారు. అలాగే. వారి ఆధార్ కార్డ్ లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో పోటీలకు నమోదుచేసుకోవచ్చన్నారు. ఈ క్రీడా పోటీలు మొదటిగా గ్రామ/వార్డుస్థాయిలోనిర్వహించబడతాయని, వీటిలో గెలుపొందిన జట్టులను మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నియోజకవర్గాల స్థాయిలో, నియోజకవర్గాల వారీగా ఎంపికైన విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీలు డిసెంబర్ 15 నుండి ప్రారంభమయ్యి ఫిబ్రవరి 3న విశాఖపట్నంలో నిర్వహించే ముగింపు కార్యక్రమంతో ముగుస్తాయన్నారు.ఈ క్రీడల్లో పాల్గొనే ఔత్సాహికులు డిసెంబర్ 27వ తేదీ నుండి www.aadudamandhra.ap.gov.in ద్వారా ఆన్ లైన్లో కానీ, 1902 నెంబర్ కు కాల్ చేసి గానీ లేదా గ్రామ వాలంటీర్ల ద్వారా డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గ్రామీణా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు క్రికెట్, కబాడి, ఖో ఖో, వాలీబాల్, బ్యాడ్మింటన్ లో దాగివున్న వారి నైపుణ్యాలను ప్రదర్శించుకొనుటకు మంచి అవకాశాలు కల్పిస్తోందని, ఇందులో బాగంగా జిల్లాలో గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయిలలో నిర్వహించే అడుదాం - ఆంధ్రా క్రీడల పోటీలను ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా అధికారులు మరియు స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేసేందుకు కృషి చేయాలన్నారు. నియోజకవర్గ స్థాయి, జిల్లాస్థాయి, రాష్ట్రస్థాయి పోటీల్లో విజేతలకు మాత్రమే నగదు బహుమతులు అందివ్వడం జరుగుతోందన్నారు. టోర్నమెంట్లను వేదికల వద్ద నిర్వహించడానికి ఆర్గనైజింగ్ కమిటీలు మరియు టోర్నమెంట్ల నిర్వహణకు సాంకేతిక కమిటీలు ప్రతి గ్రామం/వార్డు సెక్రటేరియట్ స్థాయి/మండల స్థాయి/అసెంబ్లీ నియోజకవర్గ స్థాయి/జిల్లా స్థాయిలో ఇప్పటికే ఏర్పాట్లు సన్నద్ధం చేయడం జరిగిందన్నారు. ఆడుదాం ఆంధ్ర క్రీడా పోటీల నిర్వహణకు నోడల్ అధికారిగా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి వ్యవహరిస్తారని జిల్లా కలెక్టర్ తెలిపారు. కార్యక్రమంలో డిఆర్ఓ శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, డియస్పి బి. శ్రీనాథ్, హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్ సి ఆనంద్ కుమార్, చీఫ్ కోచ్ డాక్టర్ ఎం.దుర్గారావు, తదితరులు పాల్గొన్నారు.

# 100 కోట్ల విలువైన 46 వేలు మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశాం : జెసి లావణ్య



ప్రభాతవార్త-ఏలూరు : జిల్లాలో ధాన్యం కొనుగోలు కేంద్రాల ద్వారా ఇంతవరకు 100 కోట్ల రూపాయల విలువైన 46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని కొనుగోలు చేశామని జిల్లా ఇంచార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి చెప్పారు. వట్లూరులోని ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సోమవారం ఇంచార్జి కలెక్టర్ సందర్శించి ధాన్యం కొనుగోలు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా లావణ్యవేణి మాట్లాడుతూ జిల్లాలోని రైతులు దళారుల బారిన పడకుండా జిల్లాలోని 267 రైతు భరోసా కేంద్రాల ద్వారా కనీస మద్దత్తు ధరకు రైతుల నుండి ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నామన్నారు. రబీలో 4 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు లక్ష్యానికి గాను, ఇంతవరకు 46 వేల మెట్రిక్ టన్నుల ధాన్యంను 6210 మంది రైతుల నుండి కొనుగోలు చేశామని, ఇంతవరకు 3. 50 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేశామని, 59.04 కోట్ల రూపాయలు బ్యాంకుల వద్ద జమ చేసే ప్రక్రియలో ఉందన్నారు. అత్యధికంగా ఉంగుటూరు మండలంలో 27 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేశామన్నారు. రైతుల నుండి ధాన్యం సేకరణ నిమిత్తం 28 లక్షల 1512 గొనె సంచులను రైతు భరోసా కేంద్రాల వద్ద రైతులకోసం అందుబాటులో ఉంచామన్నారు. రైతులు తమ ధాన్యాన్ని ఆర్బీకే కేంద్రాలకు అప్పగించిన వెంటనే రైస్ మిల్లులకు తరలించడం జరుగుతుందని, ఇందుకోసం 1638 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ధాన్యం రవాణా చేసే వాహనాలు కదలికలను పర్యవేక్షించేందుకు గాను జీపీఎస్ విధానాన్ని ఆయా వాహనాలకు అమర్చడం జరిగిందని, వాహనం లోడింగ్ ఐన 24 గంటలలోగా రైస్ మిల్లులలో అన్ లోడింగ్ చేయవలసి ఉంటుందని, వీటిని కస్టోడియన్ అధికారులు పర్యవేక్షించడం జరుగుతుందన్నారు. ఈ సందర్భంగా తేమ కొలిచే యంత్రం, వెయింగ్ మెషిన్లను ఇంచార్జి కలెక్టర్ పరిశీలించి, రిజిస్టర్లను తనిఖీ చేశారు. గ్రామ సర్పంచ్ రత్నకుమారి, జిల్లా రైస్ మిల్లర్ల అధ్యక్షులు ఆళ్ల సతీష్ చౌదరి ప్రభృతులు పాల్గొన్నారు.

# డిసెంబర్ 8న భీమవరం కు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి.....



భీమవరం నవంబర్ 27 ప్రభాతవార్త : ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి డిసెంబర్ 8వ తేదీన భీమవరం రానున్నారు. విద్యార్థులకు సంబంధించి ఫీజు రియంబర్స్మెంట్ కు విద్యా దీవెన పథకంలో నిధులను భీమవరం బహిరంగ సభ నుండి బటన్ నొక్కి విడుదల చేయనున్నారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి పర్యటన ఖరారు కావడంతో రాష్ట్ర ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ పి ప్రశాంతి, ఎస్పీ యు రవిప్రకాష్ లు సోమవారం ఏర్పాట్లను పరిశీలించారు. ముందుగా హెలికాప్టర్ దిగడానికి అనువైన ప్రాంతాన్ని, అదే మాదిరిగా బహిరంగ సభ జరిగే ప్రాంతాలను వారు పరిశీలించారు. రూట్ మ్యాప్ కు సంబంధించి సీఎంఓ నుండి క్లియరెన్స్ రావాల్సి ఉండడంతో ఎంపిక చేసిన ప్రాంతాలను అధికారులు సీఎంఓ కార్యాలయానికి పంపడం జరిగింది. కాగా 2019 ఎన్నికలకు ముందు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ప్రజాసంకల్ప యాత్రలో భీమవరం రావడం జరిగింది. ఆయన ముఖ్యమంత్రి గా అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా జరిగే ఈ పర్యటన విజయవంతం చేయడానికి ప్రభుత్వ విప్, ఎమ్మెల్యే గ్రంధి శ్రీనివాస్ పకడ్బందీగా ప్రణాళిక రూపొందించే పనిలో పడ్డారు. ఈ కార్యక్రమంలో జిల్లా జాయింట్ కలెక్టర్ రామ సుందర్ రెడ్డి, భీమవరం డిఎస్పి బి శ్రీనాథ్, ఆర్డిఓ శ్రీనివాసులు రాజు, పలువురు సిఐలు, ఎస్సైలు, ఏఎంసీ చైర్మన్ కోటిపల్లి బాబు, కొల్లి ప్రసాద్, కడలి ధర్మారావు,ఏ ఎస్ రాజు, చిన్నమిల్లి వెంకటరాయుడు, కోళ్ల బాలకృష్ణ, జిల్లా కొండయ్య, తిరుమాని ధనుంజయ, చిగురుపాటి సందీప్ తదితర నాయకులు పాల్గొన్నారు.

# గడ్డి యంత్రంతో ఎంతో లాభం



చాట్రాయి, నవంబర్ 27, ప్రభాతవార్త : గడ్డి యంత్రాల వల్ల ఎన్నో లాభాలు ఉన్నాయని రైతులు అంటున్నారు. గతంలో యంత్రాలు లేకపోవడం వల్ల వరి కోత కోసి కుప్పలు వేసి ఆ తరువాత నూర్చి ధాన్యం ఇంటికి తీసుకువచ్చే వాళ్ళము అని నేడు యంత్రాలు రావటం వల్ల వ్యవసాయానికి ఇబ్బందులు తగ్గాయని పలువురు తెలియజేస్తున్నారు. వరి కోత యంత్రాల వల్ల తక్షణమే ధాన్యం ఒడ్డుకు చేరుకుంటుందని ఆ తర్వాత గడ్డి ఉండలు చుట్టి ఇంటికి చేర్చేందుకు రెండు రోజులకే పూర్తి అవుతుందని పలువురు తెలియజేస్తున్నారు. వరి కోత యంత్రాలు గత ఆరు సంవత్సరాలు పైబడి నుండే ఉ ఒడగా గడ్డి చుట్టే యంత్రాలు ఇటీవల రావడం వల్ల రైతులకు ఎంతగానో మేలు జరుగుతుందని పలువురు ఆనందం వ్యక్తం చేస్తున్నారు. ఈ ప్రభుత్వం ఇటీవల సబ్సిడీపై ట్రాక్టర్లు విడుదల చేయగా దీంతో పాటు గడ్డి యంత్రాలను కూడా ఇవ్వడంతో ఈ ప్రాంత రైతులకు ఎంతగానో ఉపయోగపడుతున్నాయి. యంత్రాలకు గిరాకీ ఎక్కువ ఉండటంతో చాలామంది టాక్టర్ యజమానులు గడ్డి చుట్టే యంత్రాలను కొనుగోలు చేస్తున్నారు. గడ్డి కట్టలు కట్టి తయారు చేయటంతో ట్రాక్టర్ పై లోడ్ చేసి వెంటనే ఇంటికి చేర్చుకునే అవకాశాలు ఏర్పడ్డాయని పలువురు తెలియజేస్తున్నారు. గతంలో గడ్డి ఇంటికి చేరాలంటే కూలీలు సహాయంతో కట్టలు కట్టి ఇంటికి చేసేసరికి చాలా సొమ్ము ఖర్చు అయ్యేది అని ఈ యంత్రాల వల్ల వ్యయం కూడా తగ్గిందని పలువురు తెలియజేస్తున్నారు. వరిగడ్డిని ఉండలుగా చుట్టినందుకు ఒక చుట్టకు 30 రూపాయలు చొప్పున వసూలు చేస్తున్నారని దీనివల్ల నష్టం లేదని రైతుల అభిప్రాయపడుతున్నారు. ఒకపక్క వాతావరణం హడావుడి చూస్తుండగా గడ్డి యంత్రాలకు డిమాండ్ పెరిగింది. ఉండలు చుట్టుకుని పశుగ్రాసాన్ని ఇంటికి చేర్చుకునేందుకు రైతులు హడావుడి చేస్తున్నారు. ఏది ఏమైనాగడ్డి యంత్రాలు రైతులకు ఎంతగానో ఉపయోగపడ్డాయని పలువురు అభిప్రాయపడుతున్నారు.

## ఆయుధ కర్మాగారం నిర్మాణం చేపడితే సహించేది లేదు

జీలుగుమిల్లి-ప్రభాతవార్త : గిరిజన చట్టాలకు వ్యతిరేకంగా ఆయుధ కర్మాగార నిర్మాణం చేపడితే ఊరుకునేది లేదని గిరిజనులు సోమవారం మండలంలోని దాట్లవారిగూడెం లో ఆందోళనకు దిగారు. ఈ సందర్భంగా ఆదివాసి నాయకుడు మడకం శేషారావు మాట్లాడుతూ గ్రామసభలు నిర్వహించకుండా గ్రామంలో తీర్మానాలు చేయకుండానే ఏజెన్సీ ప్రాంతాల్లో పిసా చట్టాలను అమలు చేయకుండా నాయకులు అధికారులు ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్నారని ఆయన అన్నారు, ఏజెన్సీలోని గిరిజన చట్టాలను అమలు చేయకుండా నేవీ ఆయుధ కర్మాగారం ఎలా నిర్మిస్తారని ఆయన ప్రశ్నించారు. ఏజెన్సీ ప్రాంతంలో ఏదైనా చేయాలంటే గ్రామసభ తీర్మానాలు తప్పనిసరి అని అన్నారు. తమకు తెలియకుండానే సర్వేలు అన్నీ అయి పోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ ఆయుధ కర్మాగారం నిర్మాణానికి సుమారు 1166 ఎకరాలు భూమి కావాలని అధికారులు సర్వే జరిపినట్లు ఆయన తెలిపారు. ప్రజాభిప్రాయ సేకరణ జరగకుండా పరిశ్రమ ఏర్పాటుపై నాయకులు అధికారులు తమను



మోసం చేస్తున్నారని ఆయన అన్నారు. ఈ ఆయుధ కర్మాగారం నిర్మిస్తే ఐదు గ్రామాలు సుమారు 700 కుటుంబాలు నిరాశ్రయులవుతారని ఆయన అన్నారు. ఈ ఆయుధ కర్మగార నిర్మాణాన్ని తామంతా పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ కోర్స వెంకటేశ్వరావు. తెల్లం సోమరాజు, కూరం కుమారస్వామి, పాయం శ్రీను, మొడియం మల్లేశ్వరి, కణితి ధనలక్ష్మి, అధిక సంఖ్యలో గిరిజనులు పాల్గొన్నారు.


వార్త

**విలేకరులు కావలెను**

వార్త తెలుగుదిన పత్రిక నందు పని చేయుటకు ఏలూరు, పశ్చిమ గోదావరి జిల్లాలకు సంబంధించి వివిధ మండల కేంద్రాలలో పని చేయుటకు విలేకరులు కావలెను.

ఏలూరు జిల్లా...

ఏలూరు అర్బన్, ఏలూరు ఎడ్యుకేషన్, పెదవేగి, దెందులూరు, పెదపాడు, చింతలపూడి, ఉంగుటూరు, భీమడోలు, ద్వారకా తిరుమల రూరల్, నూజివీడు అర్బన్, కలిదిండి, బుట్టాయగూడెం.

పశ్చిమ గోదావరి జిల్లా...

భీమవరం అర్బన్, భీమవరం క్రైం, తాడేపల్లిగూడెం అర్బన్, తాడేపల్లిగూడెం రూరల్, పెంటపాడు, తణుకు, ఇరగవరం, పెనుగొండ, ఆచంట, యలమంచిలి, వీరవాసరం, ఆకివీడు

ఆసక్తి గల అభ్యర్థులు ఈ క్రింది అడ్రస్‌కు సంప్రదించవలెను.
వార్త ప్రధాన కార్యాలయం, తాడేపల్లిగూడెం, జువ్వలపాలెం, పెంటపాడు మండలం
ఫోన్: 94403 74577


## ఆడుదాం..ఆంధ్రా క్రీడోత్సవాలను విజయవంతం చేయాలి : జెసి లావణ్య


### -క్రికెట్, కబాడీ, ఖోఖో, వాలీబాల్, బ్యాడ్మింటెన్ లలో క్రీడా పోటీలు

ప్రభాతవార్త-ఏలూరు : గ్రామ, వార్డు సచివాలయ స్థాయి నుంచి రాష్ట్రస్థాయి వరకు నిర్వహించే ఆడుదాం..ఆంధ్రా టోర్నమెంట్ ను విజయవంతంచేయాలని ఇన్ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో సోమవారం ఆడుదాం ఆంధ్రా లోగో, మస్కట్ ను ఇన్ఛార్జి కలెక్టర్ బి.లావణ్యవేణి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యమంత్రి ప్రత్యేక శ్రద్ధతో రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహిస్తున్న "ఆడుదాం ఆంధ్ర" క్రీడోత్సవాలను జిల్లాలోని అన్ని గ్రామ, మండల నియోజకవర్గ స్థాయిలో విజయవంతం చేయాలన్నారు. 15 ఏళ్లు పైబడిన అన్ని వయస్సు గల వారిని క్రీడలలో భాగస్వామ్యం చేయడం ద్వారా శారీరక, మానసిక దృఢత్వం, ఆనందాన్ని సొంతం చేసుకోవడం, క్రీడా సంస్కృతిని విస్తృతం చేసే దిశగా ప్రభుత్వం అడుగులేస్తోందన్నారు. అందుకోసం రాష్ట్ర ప్రభుత్వం గ్రామీణ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు వివిధ దశల్లో క్రీడా పోటీలను నిర్వహిస్తోందన్నారు. అందులో భాగంగా పురుషులు, మహిళల కోసం 5 విభాగాల్లో వేర్వేరుగా క్రీడా పోటీలు నిర్వహిస్తోందన్నాను. బ్యాడ్మింటన్, క్రికెట్, కబడ్డీ, ఖో-ఖో, వాలీబాల్ లతో పాటు అన్ని స్థాయిలలో మూడు అదనపు గేమ్‌లను కవర్ చేస్తుందన్నారు. 3 కె మారథాన్, యోగా, టెన్నికాయిట్ ఆ ప్రాంతంలోని ప్రసిద్ధ సాంప్రదాయ ఆటలను గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా, రాష్ట్ర స్థాయిల్లో నిర్వహించడం జరుగుతోందన్నారు. క్రీడాకారులు సంబంధిత గ్రామ, వార్డు సచివాలయాల నివాసంగా ఉండాలన్నారు. అలాగే వారి ఆధార్ కార్డ్ లేదా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం జారీ చేసిన ఏదైనా గుర్తింపు కార్డుతో పోటీలకు నమోదు చేసుకోవచ్చున్నారు. మండల స్థాయిలో నిర్వహించిన పోటీల్లో విజేతలకు నియోజకవర్గాల స్థాయిలో



నియోజకవర్గాల వారీగా ఎంపికైన విజేతలకు జిల్లా స్థాయిలో పోటీలు నిర్వహించడం జరుగుతుందన్నారు. జిల్లాలో 2023 డిసెంబర్ 15 నుండి క్రీడా పోటీలు జరుగుతాయన్నారు. గ్రామీణ వార్డు, మండల, నియోజకవర్గ ,జిల్లా మరియు రాష్ట్ర స్థాయిలో డిశంబరు 15 నుంచి 2024 ఫిబ్రవరి 3వ తేదీ వరకు క్రీడలను నిర్వహించ బడతాయన్నారు. 2024 ఫిబ్రవరి 3వ తేదీన విశాఖపట్నంలో రాష్ట్రస్థాయి సంబరాలతో ముగుస్తుందన్నారు. ఈ క్రీడల్లో పాల్గొనే ఔత్సాహికులు డిసెంబర్ 27వ తేదీ నుండి ఆన్ లైన్లో కానీ, 1902 నెంబర్ కు కాల్ చేసి గానీ లేదా గ్రామ వాలంటీర్ల ద్వారా డోర్ టు డోర్ క్యాంపెయిన్ లో గానీ రిజిస్ట్రేషన్ చేసుకోవచ్చన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా గ్రామ స్థాయి నుండి రాష్ట్ర స్థాయి వరకు గ్రామీణా ప్రాంతాల్లో ఉన్న ప్రజలు క్రికెట్, కాబడి, ఖో ఖో,వాలీబాల్, బ్యాడ్మింటన్ లో దాగివున్న వారి నైపుణ్యాలను ప్రదర్శించుకొనుటకు మంచి అవకాశాలు కల్పిస్తోందని, అందులో బాగంగా జిల్లాలో డిసెంబర్ 15 నుండి గ్రామ సచివాలయ, మండల, నియోజకవర్గ, జిల్లా స్థాయి లలో నిర్వహించే అడుదాం - ఆంధ్రా క్రీడల పోటీలను ఎలాంటి చిన్న పొరపాట్లు జరగకుండా అధికారులు మరియు స్థానిక సర్పంచులు, ప్రజా ప్రతినిధులతో సమన్వయం చేసుకొని విజయవంతం చేసేందుకు అన్ని చర్యలు చేపట్టడం జరుగుతోందన్నారు.

## మద్దిలో అంజన్నకు లక్ష తమలపాకు పూజ



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : మండలంలోని గుర్వాయిగూడెం శ్రీమద్ది ఆంజనేయస్వామి వారి ఆలయంలో కార్తీక మాస మహోత్సవాల్లో భాగంగా సోమవారం అర్చకులు లక్ష తమలపాకు అర్చన కార్యక్రమాన్ని నిర్వహించారు. అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని స్వామివారిని దర్శించుకున్నారు. కార్తీక సోమవారం కావడంతో భక్తులు ఆలయంలోని ఉసిరి చెట్టు వద్ద దీపాలు వెలిగించి, పూజలు జరిపారు. ఆలయానికి వచ్చిన భక్తులు హనుమాన్ చాలీసా పారాయణలు నిర్వహించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆకుల కొండలరావు ఆధ్వర్యంలో పర్యవేక్షకులు జవ్వాది కృష్ణ, కురగంటి రంగారావు భక్తులకు విస్తృత ఏర్పాట్లు చేశారు.

## శ్రీ రామలింగేశ్వరస్వామిని, సోమేశ్వర స్వామిని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీ రంగనాథరాజు

పెనుమంట్ర, నవంబర్-27, ప్రభాతవార్త: పెనుమంట్ర మండలం నత్తా రామేశ్వరం పార్వతీ సమేత శ్రీ రామలింగేశ్వరస్వామిని, జుత్తిగ శ్రీ ఉమా వాసుకి రవి సోమేశ్వర స్వామి వార్లను దర్శించుకున్న మాజీమంత్రి జిల్లా పార్టీ అధ్యక్షులు ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాథరాజు దర్శించుకున్నారు. కార్తీక సోమవారం కావడంతో స్వామి వార్లకు శ్రీ రంగనాథరాజు ప్రత్యేక పూజలు చేశారు. ఆలయానికి చేరుకున్న ఆయనకు ఆలయ అధికారులు వేద పండితులతో స్వాగతం పలికారు. ఆలయంలో ప్రత్యేక పూజల అనంతరం వేదపండితులు ఆశ్వీరచనాలు పలికి స్వామి వారి తీర్థప్రసాదం అందజేశారు. భక్తులకు ఎటువంటి ఇబ్బందులు రాకుండా అన్ని ఏర్పాట్లు పూర్తి చేసినట్టు ఆలయ నిర్వహణ అధికారులు తెలిపారు.




## చంద్రబాబు విడుదల కోరుతూ మొక్కును తీర్చుకున్న రావూరి కృష్ణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు స్కిల్ డవలప్‌మెంట్ కేసులో అక్రమంగా జైలుకు పంపిన కారణంగా ఆయన త్వరగా విడుదల కావాలని కోరుతూ మొక్కుకున్న మొక్కును సోమవారం జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ అధ్యక్షులు రావూరి కృష్ణ ద్వారకాతిరుమల శ్రీవేంకటేశ్వరస్వామి వారికి తలనీలాలు సమర్పించుకుని మొక్కును తీర్చుకున్నారు. చంద్రబాబు నాయుడు విడుదలైన సందర్భంగా రావూరి కృష్ణ ద్వారకాతిరుమల వెంకటేశ్వరస్వామి వారి సన్నిధిలో కుటుంబ సమేతంగా దర్శించి తలనీలాలు సమర్పించుకున్నారు. స్వామివారిని దర్శించుకుని పూజలు జరిపించారు.



## పారిజాతగిరిలో కార్తీక పౌర్ణమి పూజలు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం గోకుల తిరుమల పారిజాతగిరి శ్రీవేంకటేశ్వరస్వామి వారి దేవస్థానంలో కార్తీక మాస పౌర్ణమి, సోమవారం సందర్భంగా ఆలయం వద్ద భక్తులు గోవింద నామస్మరణతో మార్మోగింది. ఆలయ ప్రధానార్చకులు నల్లూరు రవికుమారాచార్యులు ఆధ్వర్యంలో స్వామివారికి విశేష అర్చనలు జరిపారు. ఈ సందర్భంగా భక్తులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ధ్వజస్తంభం వద్ద అధిక సంఖ్యలో మహిళా భక్తులు దీపారాధనలు నిర్వహించారు. జంగారెడ్డిగూడెంకు చెందిన గుండు గణేష్ - పావని దంపతులు వారి చిన్నారి దీక్షితకు పటిక బెల్లం తులాభారం నిర్వహించారు. అయ్యప్ప , భవానీ, గోవింద దీక్షదారులు విశేష సంఖ్యలో స్వామివారిని దర్శించుకున్నారు. ఈ సందర్భంగా ఆలయంలో సాయంత్రం కృత్తిక దీపోత్సవ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నామని ఆలయ కార్యనిర్వహణాధికారి మానికల రాంబాబు తెలిపారు. భక్తులకు దర్శన ఏర్పాట్లను ఆలయ ఈవో రాంబాబు పర్యవేక్షించారు.



## మృతుని కుటుంబానికి పరామర్శ



**నిడమర్రు, నవంబరు 27, ప్రభాతవార్త :** నిడమర్రు మండలానికి చెందిన టీడీపీ సీనియర్ నాయకుడు అంబళ్ళ వెంకటేశ్వరరావు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. ఈ సందర్భంగా సోమవారం వారి కుటుంబ సభ్యులను జనసేన ఉంగుటూరు నియోజకవర్గ పత్సమట్ల ధర్మరాజు పరామర్శించారు. వెంకటేశ్వరరావు కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేశారు. ఆయన వెంట జనసేన నాయకులు ఉన్నారు.

## కార్మిక, కర్షక డిమాండ్ల సాధనకు మహాధర్నా




జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : కార్మిక, కర్షఖ డిమాండ్ల సాధనకై విజయవాడలో ఈ నెల 27, 28వ తేదిల్లో జరగనున్న మహాధర్నాలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి గురునాథరావు సోమవారం పాల్గొన్నారు. ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అధ్యక్షుడు వడ్డే శోభనాద్రీశ్వరరావు ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో కిసాన్ కాంగ్రెస్, రైతులు, కార్మికులు, పెద్ద ఎత్తున పాల్గొన్నారు. ఏలూరు జిల్లా నుంచి గర్నాథరావు నాయకత్వంలో సోమవారం పలువురు కాంగ్రెస్ నాయకులు తరలివెల్ళారు. మోడీని గద్దె దించండి... దేశాన్ని కాపాడండి అనే ప్రధాన నినాదంతో జరుగుతున్న ఈ మహాధర్నాకు రాష్ట్రం నలుమూలల నుంచి పలు ప్రజాసంఘాలు, పార్టీల వారు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నడింపల్లి నానిరాజుకు అభినందనలు



జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణానికి చెందిన నడింపల్లి నానిరాజు అమెరిక్ యూనివర్సిటీ, ఢిల్లీ డైరెక్టర్ జనరల్ వైస్‌చైర్మన్ ద్వారా డాక్టరేట్‌ను అందుకున్నారు. ఈ నెల 26వ తేదిన ఈ అవార్డు స్వీకరించారు. అవార్డు గ్రహీత నాని తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు నడింపల్లి సత్యనారాయణ రాజు (తెలుగుదేశం రాజు) కుమారుడు. ఈ సందర్భంగా సోమవారం స్థానిక అప్ల్యాండ్ క్షత్రియ సేవా సమితి కార్యాలయంలో అధ్యక్షుడు పెన్మెత్స రంగరాజు అధ్యక్షతన జరిగిన సమావేశంలో డాక్టరేట్ గౌరవ పురస్కారాన్ని స్వీకరించిన నడింపల్లి నానిని అప్ల్యాండ్ క్షత్రియ సేవా సమితి ప్రధాన కార్యదర్శి నంబూరి రామచంద్రరాజు, గోరింట విజయరామరాజు, గౌరవాధ్యక్షుడు పేరిచర్ల జగపతిరాజు, దండు ధనరనాజు తదితరులు నాని రాజుకు, ఆయన తండ్రి తెలుగుదేశం రాజుకు అభినందనలు తెలిపారు. నాని రాజు మరిన్ని సేవా కార్యక్రమాలు చేస్తూ అంతర్జాతీయ స్థాయిలో పలు అవార్డులు స్వీకరించాలని ఆకాంక్షించారు.

## ధరణి జయహెూలో నృత్యప్రదర్శన

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ప్రజాకళాకారుడు ఎల్‌ఆర్ కృష్ణబాబు నృత్య సారథ్యంలో జంగారెడ్డిగూడెంలో కనీవినీ ఎరుగని రీతిలో జరుగుతున్న ధరణి జయహెూ నృత్యప్రదర్శనను విజయవంతం చేయడానికి అందరూ సహకరించాలని చింతలపూడి ఎమ్మెల్యే ఉన్నమట్ల ఎలీజా అన్నారు. సోమవారం స్థానిక క్యాంపు కార్యాలయంలో నృత్యప్రదర్శన కరపత్రాన్ని ఆయన విడుదల చేశారు. నృత్య నిర్వాహకులు ఎల్ఆర్.కృష్ణబాబు మాట్లాడుతూ అతి త్వరలో జంగారెడ్డిగూడెంలో 3333మంది విద్యార్థులతో ధరణి జయహెూ అనే భారీ నృత్యప్రదర్శన ఏర్పాటు చేశామన్నారు. వీరందరికీ శిక్షణనిస్తున్నామని, త్వరలోనే తేదిని ప్రకటిస్తామన్నారు. జెడ్పీటీసీ పోల్నాటి బాబ్జీ, వైసీపీ యూత్ జిల్లా అధ్యక్షుడు పడమటి గిరిబాబు గౌడ్, సీఐ పి.రాజేష్&, అలుగు ఆనంద్ శేఖర్, డాక్టర్ సుబ్బారావు,



వైసీపీ నాయకులు బత్తిన చిన్న, ఎల్‌వీఆర్, ముప్పిడి అంజి, సంకు సురేష్, నౌదు అశోక్, షేక్ అక్బర్, చిప్పాడ వెంకన్న, గూడపాటి రాధాకృష్ణ, మీసాల రెడ్డి, చిటికెల అచ్యుతరామయ్య తదితరులు పాల్గొన్నారు.

## పుట్టమట్టితో శివయ్యకు ప్రత్యేక పూజలు



పెనుమంట్ర, నవంబర్-26, ప్రభాతవార్త: మండలంలోని ఆలమూరు గ్రామంలో కార్తిక పౌర్ణమి నేపథ్యంలో ఆదివారం కోదండ రామా కమిటీ ఆధ్వర్యంలో గోదావరి పుట్ట మట్టితో శివలింగం, నందీశ్వరుడు, వినాయకుడు విగ్రహాలను తయారు చేసి పడాల దామోదర్ రెడ్డి రూపపద్మ దంపతులచే పురోహితులు రాఘవులచే ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన దీపోత్సవంలో మహిళలు పాలు పంచుకున్నారు. మట్టితో తయారుచేసిన విగ్రహాలను భక్తులు అధిక సంఖ్యలో దర్శించుకున్నారు. అనంతరం కమిటీ వారు భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు. గుడిమెట్ల మధు కుమార్ రెడ్డి, గుడిమెట్ల నాగ సోమేశ్వర్ రెడ్డి, పడాల సతీష్ కుమార్ రెడ్డి, పడాల జగదీష్ అప్పిరెడ్డి పరివేక్షణలో ఈ ప్రత్యేక ఏర్పాట్లు నిర్వహించారు.

## జర జాగ్రత్త తమ్ముళ్ళు

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : ప్రయాణీకులకు, స్కూలు విద్యార్థులకు వారి గమ్యాలకు, విద్యాసంస్థలకు తరలించే సమయంలో తీసుకోవలసిన జాగ్రత్తలపై సోమవారం స్థానిక పోలీస్ స్టేషన్ ఆవరణలో సీఐ పి.రాజేష్ ఆటో డ్రైవర్లకు అవగాహన కల్పించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రతీ డ్రైవర్ బాధ్యతగా ఉండాలని సీఐ రాజేష్ వారికి సూచించారు. ఎస్సై మల్లిఖార్జునరెడ్డి, ట్రాఫిక్ ఎస్సై రామకృష్ణారావు తదితరులు పాల్గొన్నారు.



## యూత్ బాస్కెట్బాల్ ఆధ్వర్యంలో ఘనంగా కార్తీక వన సమారాధన

పెనుమంట్ర, నవంబర్-27, ప్రభాతవార్త: మండలంలోని మార్టేరు గ్రామంలో యూత్ బాస్కెట్ బాల్ అసోసియేషన్ అధ్వర్యంలో శ్రీ వేణుగోపాలం ఉన్న పాఠశాల క్రీడా మైదానం నందు సోమవారం జరిగిన కార్తీక వనసమారాధన కార్యక్రమంలో మాజీ మంత్రి, జిల్లా వైకాపా అధ్యక్షులు ఆచంట శాసనసభ్యులు చెరుకువాడ శ్రీ రంగనాధ రాజు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ వనసమారాధన కార్యక్రమంలో బాస్కెట్ బాల్ పోటీ విజేతలకు బహుమతులు అందజేశారు, ఈ సందర్భంగా రంగనాధరాజు మాట్లాడుతూ క్రీడల విజేతలకు జాతీయ అంతర్జాతీయ క్రీడాకారులకు ఈ మైదానం పుట్టినిల్లు అని అన్నారు. ఈ క్రీడా ప్రాంగణంలో ఎంతోమంది జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ఉన్నారని ఆయన అన్నారు. ఆచారం ప్రకారం ఉసిరి చెట్టుకు పూజలు నిర్వహించి యూత్ బాస్కెట్ బాల్ అధ్యక్షులు సత్తి సుబ్బారెడ్డి కార్తీక దామోదర పూజ నిర్వహించారు. ఎంపిటిసి కర్రీ అనురాధ జోగిరెడ్డి ఆధ్వర్యంలో



క్రీడా పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో యూత్ బాస్కెట్ బాల్ సెక్రటరీ కర్రీ కృష్ణారెడ్డి, మార్తేరు పంచాయతీ ఉప సర్పంచ్ మరియు వైఎస్ఆర్సిపి సీనియర్ నాయకులు కర్రి వేణుబాబు, వెలగల నగేశ్ రెడ్డి, వెలగలేరు సొసైటీ అధ్యక్షులు అల్లం భాస్కర్ రెడ్డి, కీర్తి తాతాజీ, చిర్ల కృష్ణారెడ్డి, మట్ట రాము, రాష్ట్ర పాఠశాల మౌలిక వసతుల కల్పన డైరెక్టర్ కొవ్వూరి వేణుమాధవ్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

## సీఎంఆర్ఎఫ్ చెక్కులు అందజేత

నిడమర్రు, నవంబరు 27, ప్రభాతవార్త : నిడమర్రు మండలం బువ్వనపల్లి క్యాంపు కార్యాలయంలో పలువురికి ఎమ్మెల్యే పుప్పాల శ్రీనివాసరావు (వాసుబాబు) ముఖ్యమంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను అందజేశారు. బొబ్బిలి గంగాభవాని (బావాయిపాలెం) రూ. 1.20లక్షలు, నెరుసు రాంబాబు (ఎ.గోకవరం) రూ. 80వేలు, మేడవరపు లక్ష్మీకాంతం (బొమ్మిడి) రూ. లక్ష, ఘంటా విజయకుమారి (గణపవరం) రూ. 80వేలు అందజేశారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## భక్తులతో కిటకిటలాడిన ఉమా సిద్దేశ్వరస్వామి ఆలయం




అత్తిలి - నవంబర్ 27( ప్రభాత వార్త ):పరమ శివునికి అత్యంత ప్రీతిపాత్రమైన కార్తీకమాసం అందునా సోమవారం పౌర్ణమి కలసి రావటంతో అత్తిలి ఉమ్మేసిద్దేశ్వరస్వామి వారి ఆలయం భక్తులతో కిటకిటలాడింది . తెల్ల వారు ఝామునుండి భక్తులు స్వామి వారిని బారులు తీరి దర్శించుకున్నారు. ఉమా సిద్దేశ్వరస్వామి కి భక్తులు రుద్రాభిషేకం , అమ్మవారికి కుంకుమ పూజలు జరిపారు. ఆలయ అర్చకులు ఐలూరి రాజశేఖర శర్మ , సిద్దేశ్వర శర్మ , సాయి ఆధ్వర్యంలో అర్చనలు జరిపారు. ఆలయ ప్రాంగణం అంతటా కార్తీక జ్యోతులతో ప్రకాశించింది .

## కంచుమర్రు , బల్లిపాడు లో జగన్ ఎందుకు కావాలి కార్యక్రమం

అత్తిలి - నవంబర్ 27( ప్రభాత వార్త ):అత్తిలి మండలం కంచుమర్రు సచివాలయం ,బల్లిపాడు సచివాలయం పరిధిలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి జగన్ ఎందుకు కావాలో తెలియజేస్తూ ఇంటింటా కార్యక్రమాన్ని28 న ఏర్పాటు చేసినట్లు మండల వైసీపీ అధ్యక్షుడు పైబోయిన సత్యనారాయణ తెలిపారు. వైయస్ ఆర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రతిఒక్కరూ తప్పనిసరిగా పాల్గొనాలని కోరారు.




కార్తీక పౌర్ణమి సందర్భంగా ఈడూరు వరాల వేంకటేశ్వరస్వామి వారి ఆలయంలో సహస్ర దీపాలంకరణ సేవ , 15 కేజీల హారతి కర్పూరంతో కార్తీక హారతి కార్యక్రమం నిర్వహించారు. అత్తిలి - ప్రభాత వార్త .



శోభన గిరి పై జ్వాలా తోరణం
ఆగిరిపల్లి ప్రభాతవార్త

## అయ్యప్ప స్వామికి విశేష అర్చనలు



అత్తిలి - నవంబర్ 27( ప్రభాత వార్త ): అత్తిలి రైల్వే స్టేషన్ రోడ్డులో గల బాలాజీ వేంకటేశ్వరస్వామి వారి ఆలయ ప్రాంగణంలో గల అయ్యప్ప దీక్షా మందిరంలో అయ్యప్ప దీక్ష చేపట్టిన భక్తులచే స్వామి వారికీ విశేష పూజలు జరిపారు. అభిషేకం వివిధ పుష్పాలతో పూజా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఆలయ అర్చకులు వాడపల్లి సత్యనారాయణాచార్యులు , వల్లి వెంకటేష్ ఆధ్వర్యంలో భక్తులు భజన కార్యక్రమం నిర్వహించారు.

## లోకేష్ పాదయాత్ర కోసం తరలి వెళ్లిన టీడీపీ నేతలు


అత్తిలి - నవంబర్ 27( ప్రభాత వార్త ):తణుకు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మాజీ శాసనసభ్యులు ఆరిమిల్లి రాధాకృష్ణ ఆధ్వర్యం లోకేష్ యువ గళం పాదయాత్ర కు సంఘీభావం తెలిపేందుకు తెలుగుదేశం పార్టీ నాయకులు, కార్యకర్తలు భారీగా తరలి వెళ్లారు. తణుకు లో ఆరిమిల్లి రాధాకృష్ణ జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. రాధాకృష్ణ మాట్లాడుతూ జనవరి 27 న ప్రారంభమైన యువగళం పాదయాత్ర 208 రోజులు 2852 కిలోమీటర్లు పూర్తి చేసిన తర్వాత చంద్రబాబు నాయుడు అరెస్టుతో తాత్కాలికంగా విరామం ప్రకటించారన్నారు. ఎక్కడైతే గతంలో రాజోలు నియోజకవర్గం పొదలాడ గ్రామంలో పాదయాత్ర పునఃప్రారంభమవుతోందన్నారు. యువగళం పాదయాత్రతో వైసీపీ నాయకుల గుండెల్లో రైళ్లు పరిగెడుతున్నాయని అన్నారు. గతంలో పాదయాత్రను అడ్డుకునే



విధంగా అనేక రకాల అడ్డంకులు సృష్టించి చారన్నారు. చంద్రబాబు నాయుడు ని అక్రమంగా అరెస్ట్ చేసి 53 రోజులు జైల్లో ఉంచారని ఐతే న్యాయం, ధర్మం తెలుగుదేశం పార్టీ పట్ల ,చంద్రబాబు నాయుడు పక్షాన నిలిచిందనటంలో ఎటువంటి సందేహం లేదని అన్నారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నీటిపారుదల శాఖ గట్టు ఆక్రమణ ? గ్రామస్తుల విమర్శ

అత్తిలి - నవంబర్ 27( ప్రభాత వార్త ):తణుకు మండలం ముద్దాపురం కాపుల రామాలయం వద్ద పంట కాలువ గట్టువద్ద పంచాయతీ ఆధ్వర్యంలో జేసీబి తో ఇరిగేషన్ గట్టు అక్రమంగా తవ్వకం జరుపుతున్నట్లు గ్రామస్తులు ఆరోపిస్తున్నారు. కల్యాణ మండపం కొరకు అంటూ అడ్డువచ్చిన కొబ్బరి చెట్లు తొలగించారని ఆరోపించారు. ఇరిగేషన్ అధికారులు అనుమతులు లేకుండా గట్టు వెంబడి తవ్వకాలు జరుగుతున్నా అధికార యంత్రంగం పట్టించుకోవడం లేదని ఆరోపించారు. గ్రామస్తులకు ఎటువంటి సమాచారం లేకుండా అరుళ్ల నుండి ముద్దాపురం వచ్చే కాలువ జంక్షన్ వద్ద గట్టు ఆక్రమణ గురౌతున్నట్లు తెలిపారు. గతంలోనూ గ్రామంలో చాలా చోట్ల కాలువ గట్టులను అక్రమంగా మట్టి దళారులు దొచేసుకున్న ఇరిగేషన్ అధికార యంత్రంగం పట్టించుకోవడం లేదని విమర్శించారు. ఇక్కడ ఎటువంటి నిర్దిష్ట అనుమతులు



లేకుండా తమ సొంతప్రయోజనాలు కోసం జేసిబి తో చదునుచేస్తూ గట్టును తవ్వేస్తున్న కన్నెత్తి చూడని ఇరిగేషన్ అధికారుల తీరు పట్ల మండి పడుతున్నారు.

## స్పందనలో వచ్చిన సమస్య త్వరగా పరిష్కారం కావాలి :కలెక్టర్ ప్రశాంతి



భీమవరం నవంబర్ 27 ప్రభాతవార్త : స్పందనలో వచ్చిన అర్జీలను అలసత్వం లేకుండా నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందే విధంగా నాణ్యతతో పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ పి. ప్రశాంతి అధికారులను ఆదేశించారు. ప్రతి సోమవారం స్థానిక స్పందన సమావేశ మందిరంలో నిర్వహిస్తున్న స్పందన వినతుల స్వీకరణ కార్యక్రమానికి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన అర్జీదారుల నుండి జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి, జిల్లా జాయింట్ కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, ఇంఛార్జి జిల్లా రెవెన్యూ అధికారి శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టర్ కె.సంగీత్ మాధూర్, డిఆర్డిఏ ప్రాజెక్ట్ డైరెక్టర్ ఎంఎస్ఎస్ వేణుగోపాల్, హౌసింగ్ పీడీ డాక్టర్ ఆర్.సి ఆనంద్ కుమార్, డీఎస్పీ బి.శ్రీనాథ్ అర్జీలు స్వీకరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జగనన్నకి చెబుదాం (స్పందన) కార్యక్రమంలో ప్రజల నుండి వచ్చే అర్జీలను నిబంధనల ప్రకారం నిర్ణీత సమయంలోగా పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారునికి ఇచ్చే సమాధానం పూర్తి వివరాలుతో ఉండాలన్నారు. వివిధ శాఖలలో అర్జీలపై ఆరా తీశారు. అందరు విభాగాధిపతులు ప్రజల నుంచి వచ్చే అర్జీలు పట్ల అత్యంత శ్రద్ధ వహించి పరిష్కారం చూపాలన్నారు. జగనన్నకు చెబుదాం వెబ్సైట్ ద్వారా జగనన్నకు చెబుదాం లో 1902 నంబర్ కు ప్రజలు సమస్యలను తెలియ చేయడం జరుగుతోందన్నారు. ఈ సమస్యలను అన్నింటినీ గడువు లోపు నాణ్యతతో పరిష్కరించాలన్నారు. అర్జి పరిష్కారానికి కారణమైన అంశంపై దృష్టి సారించాలన్నారు, వినతుల పరిష్కారంలో అలసత్వం చూపిస్తే ఉపేక్షించేది లేదన్నారు.రాష్ట్ర ప్రభుత్వం ప్రజల సంక్షేమం కోసం అమలుచేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవెన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు-పేదలందరికి ఇళ్ల పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, ఉపాధి అవకాశాలు, భూ వివాదాలు తదితరాలకు సంబంధించి మొత్తం 192 అర్జీలు ఈరోజు నిర్వహించిన స్పందన ద్వారా అందాయి. భీమవరం మండలం దిరుసుమర్రు నివాసి గుత్తుల సుజాత అర్జీ సమర్పిస్తూ మా తాత గారికి 62 1/2 సెంట్లు భూమి ఉందని. నేను వారికి ఏకైక వారసురాలుగా ఉన్నానని. భూమినీ ఇప్పించవలసిందిగా కోరి ఉన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్ఓ శివన్నారాయణ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా పంచాయతీ శాఖ అధికారి జివికె మల్లిఖార్జున రావు, డియస్పి బి. శ్రీనాథ్, వివిధ శాఖల జిల్లా అధికారులు, వయోవృద్ధులు సంక్షేమ అప్పిలేటు ట్రిబ్యునల్ మెంబరు మేళం దుర్గా ప్రసాదు, వివిధ శాఖల జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## వికసిత్ కార్యక్రమం ఇలా... కలెక్టర్ పి. ప్రశాంతి



భీమవరం: నవంబర్ 27 (ప్రభాతవార్త) : పశ్చిమగోదావరి జిల్లాలో మంగళవారం (28.11.2023) వివిధ మండలాల్లో నిర్వహించే వికసిత్ భారత్ సంకల్పయాత్ర కార్యక్రమాల వివరాలను జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఒక ప్రకటనలో తెలిపారు.ప్రతిరోజు ఉదయం 10.00 గంటల నుండి మధ్యాహ్నం 2.00 గంటల వరకు, మధ్యాహ్నం 2.00 గంటల నుండి సాయంత్రం 5.00 గంటల వరకు షెడ్యూల్లో తెలిపిన గ్రామాల్లో వికసిత్ భారత్ సంకల్పయాత్ర ప్రచార కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. ఈ యాత్రలో కేంద్ర ప్రభుత్వ పథకాల ప్రయోజనాలను తెలియజెప్పడంతో పాటు, ఇప్పటికే లబ్ధి పొందిన వారి నుండి అభిప్రాయ సేకరణ తీసుకోవడం జరుగుతుందన్నారు. అలాగే అర్హులైన లబ్ధిదారుల నుండి దరఖాస్తులు స్వీకరించి రుణాల మంజూరుకు చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.మంగళవారం ఉదయం భీమవరం మండలం జొన్నల గరువు, నరసాపురం మండలం కె.బేతపూడి, తాడేపల్లిగూడెం నీలాద్రిపురంలోను, మధ్యాహ్నం నుండి భీమవరం మండలం యనమదుర్రు, నరసాపురం మండలం కొప్పర్రు, తాడేపల్లిగూడెం కడియద్దంలో నిర్వహించడం జరుగుతుందన్నారు.ఈ అవకాశాన్ని స్థానిక ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఆ ప్రకటనలో జిల్లా కలెక్టర్ కోరారు.

## రోటరీ కుటుంబ సభ్యుల ప్రాంతీయ వన సమారాధన



నిడదవోలు నవంబర్ 27 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలులో రోటరీ క్లబ్ నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు ఆధ్వర్యంలో ఉమ్మడి పశ్చిమగోదావరి జిల్లా ప్రాంతీయ రోటరీ కుటుంబ సభ్యుల కార్తీక వన సమారాధన చిక్కాల రోడ్డులోని కొత్తపల్లి నాగేశ్వరరావు తోటలో ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా శాసనసభ్యులు జి శ్రీనివాస్ నాయుడు ప్రత్యేక అతిథిగా రోటరీ డిస్ట్రిక్ట్ గవర్నర్ రావూరి వెంకట సుబ్బారావు (దత్త) విశిష్ట అతిథులుగా మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ రోటరీ అసిస్టెంట్ గవర్నర్ పోలదాసు శ్రీనివాసరావు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రోటరీ కుటుంబ సభ్యులందరు ఒకే వేదిక మీదకు తీసుకువచ్చిన నిడదవోలు అధ్యక్షులు కీర్తి ఆంజనేయులు వారి సభ్యులను అభినందించారు. ఈ సందర్భంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఆటల పోటీలు నిర్వహించారు. 12 రోటరీ క్లబ్బుల నుండి సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. వివిధ పోటీలలో పాల్గొన్న విజేతలకు బహుమతులను అందజేశారు. ఈ కార్యక్రమంలో గుంటుపల్లి శివకుమార్ కాళ్ళ రాంబాబు గోపిరెడ్డి శ్రీనివాస్ పెనుగొండ రాంబాబు కొత్తపల్లి నాగేశ్వరరావు పలువురు రోటరీ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్నప్రసాదం వితరణ



నిడదవోలు నవంబర్ 27 (ప్రభాతవార్త) : తూర్పుగోదావరి జిల్లా నిడదవోలు లో ఏరియస్ కంపెనీ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా మానవతా శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ ఆసుపత్రిలోని రోగులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు .తిమ్మరాజుపాలెం లైన్స్ వృద్ధాశ్రమం నందు వృద్ధులకు స్వీట్స్ ఫ్రూట్స్ పంపిణీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బి భరత్ బాబు శీలం సాయిరాం మానవత సభ్యులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు పై ఆంక్షలు..



ప్రభాతవార్త, నవంబర్27,ఉండ్రాజవరం: ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటు వివాదంగా మారింది. ఈ వివాదం గత కొన్ని నెలలుగా కొనసాగుతుంది.గతంలో పంచాయతీ పెద్దల అనుమతితో గౌడ సంఘం ప్రతినిధులు విగ్రహ స్థాపనకు ఏర్పాట్లు చేసుకున్నారు. అదే సమయంలో అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చెయ్యడానికి సర్పంచ్ ఆలోచన చేసి నమూనాగా ముగ్గు కూడా వేయించారు. అంతలోనే అక్కడ పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చెయ్యడం కుదరదని, అప్పటి వరకు విగ్రహ ఏర్పాటుకు సహకరించిన మరో సామాజిక వర్గం అడ్డుపడటం ఆశ్చర్యం కలిగించింది. అప్పటి వరకు ఒక్కటిగా ఉన్న కాపు, గౌడ సామాజిక వర్గం ప్రజలు స్థానిక నేతల రాజకీయ చదరంగంతో బద్ద విరోధులుగా మారిపోయారు.ఒకరిపై ఒకరు పిర్యాదులతో సమస్య జిల్లా స్థాయి అధికారుల వద్దకు చేరింది. అనుమతి లేకుండా విగ్రహ ఏర్పాటు కుదరదని అధికారులు ఆంక్షలు జారిచేశారు. గ్రామంలో పెద్దలు ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. పోలీసులు, రెవిన్యూ, పంచాయతీ అధికారులు విగ్రహం ఏర్పాటు చెయ్యకుండా రోజు పహారా కాస్తూనే ఉన్నారు. నెలలు గడుస్తున్న విగ్రహం ఏర్పాటు చెయ్యడానికి వీలు కలగకపోవడంతో గౌడ వర్గీయుల్లో అసహనం పెల్లుబికింది. గ్రామంలో పదికి పైగా విగ్రహాలు ఏర్పాటు చేసినప్పుడు ఎవరు అనుమతులిచ్చారు. ఈ రోజు మా నాయకుల విగ్రహం ఏర్పాటుకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆవేదన చెందారు. ఆదివారం అర్ధరాత్రి ఉన్నపలంగా అప్పటికప్పుడువిగ్రహాన్ని ఏర్పాటు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు విగ్రహాన్ని తొలగించడానికి ప్రయత్నించగా గౌడ మహిళలు వారిని అడ్డుకున్నారు. విగ్రహాన్ని తొలగిస్తే ఆత్మాహుతికి పాల్పడతామంటూ పెట్రోల్ క్యాన్లతో నిరసనకు దిగారు. జిల్లాస్థాయి అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిస్కారం దిశగా ప్రయత్నాలు చేసారు.వివాదంలో ఉండగా విగ్రహ ఏర్పాటు చేయడం సరికాదంటూ విగ్రహానికి ముసుగు వేయించారు . విగ్రహానికి ఉన్న మూసుగును తొలగించాలని మహిళలు ఆందోళన చేపట్టారు. గ్రామంలో టిడిపికి చెందిన రెండు ఎన్టీఆర్ విగ్రహాలు, వైసీపీకి చెందిన వైయస్సార్ విగ్రహాలు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ముళ్ళపూడి హరిచంద్ర ప్రసాద్ విగ్రహం, కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రంగా విగ్రహం, ఏర్పాటు చేసినప్పుడు ఎవరు అనుమతులు ఇచ్చారు? మా సామాజిక వర్గానికి చెందిన నేతల విగ్రహాలకే ఈ ఆంక్షలు ఎందుకంటు మహిళలు అధికారులను ప్రశ్నించారు. రాజకీయ నేతల,ఉన్నత వర్గాల నేతల విగ్రహాలకు అవసరం లేని అనుమతులు బీసీ వర్గాల నేతల విగ్రహాలకు మాత్రమే వర్తిస్తాయా అంటూ అధికారులను ప్రశ్నించారు.సోమవారం తెల్లవారుజాము నుండి కొనసాగుతున్న ఆందోళన ఇంకా కొనసాగుతూనే ఉంది. గ్రామంలో పోలీసులు పెద్దఎత్తున మొహరించారు. ఏ క్షణంలో ఏమి జరుగుతుందో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## స్పందనలో అందిన అర్జీలను గడువులోగా నాణ్యతతో పరిష్కరించాలి
## -వికసిత్ భారత్ సంకల్పయాత్రలో అందరిని భాగస్వామ్యం చేయండి



ప్రభాతవార్త-ఏలూరు : జగనన్నకు చెబుదాం స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలకు సంతృప్తిస్థాయిలో సత్వర పరిష్కారం చూపాలని సంబంధిత అధికారులను ఇన్ చార్జి జిల్లా కలెక్టర్ బి. లావణ్యవేణి ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ లోని గోదావరి సమావేశ మందిరంలో జరిగిన జిల్లాస్థాయి జగనన్నకుచెబుదాం స్పందన కార్యక్రమంలో డిఆర్ఓ యం. వెంకటేశ్వర్లు, జెడ్పి సిఇఓ కె.ఎస్.ఎస్.సుబ్బారావు, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె.ఖాజావలి, డిఆర్డిఏ పిడి డా. ఆర్. విజయరాజు, డిప్యూటీ కలెక్టర్ సత్యనారాయణ లతో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు. వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల వినతులను సావదానంగా విని అర్జీలను సత్వరం పరిష్కరించవలసిందిగా ఆయా శాఖల అధికారులకు జిల్లా ఇన్చార్జి కలెక్టర్ బి. లావణ్యవేణి ఆదేశాలు జారీ చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రజలసంక్షేమం కోసం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, రెవిన్యూ, పౌర సరఫరాల సేవలు, నవరత్నాలు, పేదలందరికి ఇళ్లు పథకం కింద పట్టాల పంపిణీ, ఇళ్ల మంజూరు, పెన్షన్లు, సర్వే, భూ వివాదాలు తదితర సంబంధించిన మొత్తం 228 అర్జీలు వచ్చాయని ఆమె తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఇన్ చార్జి కలెక్టర్ బి. లావణ్యవేణి మాట్లాడుతూ స్పందనలో అందిన అర్జీలను నిర్ణీత కాలవ్యవధిలో అర్జీదారుడు సంతృప్తి చెందేస్థాయిలో పరిష్కారానికి చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో నిర్వహిస్తున్న వికసిత్ భారత్ సంకల్పయాత్ర నిర్వహణ షెడ్యూల్ ను క్షేత్రస్థాయిలో ప్రజలకు తెలిసేలా చర్యలు తీసుకోవాలని అధికారును ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ప్రజలంతా భాగస్వామ్యులు అయ్యేలా చూసి వారికి కేంద్రం అమలు చేస్తున్న ఆయా సంక్షేమ కార్యక్రమాలపై అవగాహన కలిగించాలన్నారు. ఓటర్ల జాబితా సవరణలో భాగంగా స్వీప్ కార్యక్రమాలను ముమ్మరం చేయడం ద్వారా 18 సంవత్సరాల వయస్సు నిండిన పైబడిన విద్యార్థులను ఓటర్లుగా నమోదు చేయడంపై దృష్టి పెట్టాలన్నారు.

## శాస్త్రోక్తంగా శ్రీవారి చక్రస్నానము



ఆగిరిపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త :శ్రీ శోభనాచల వ్యాగ్ర లక్ష్మీ నరసింహ స్వామి వార్ల వార్షిక బ్రహ్మోత్సవం కృత్తిక దీపోత్సవంలో భాగంగా సోమవారం శ్రీవారి ఆలయంలో శ్రీవారికి విశేష అర్చన నిత్య హెూమం వేద పారాయణ చక్ర స్నానము పూర్ణాహుతి కార్యక్రమం నిర్వహించారు. సాయంత్రం స్వామి వారికి విశేష అర్చన కృత్తికా దీపోత్సవం మౌనబలి ద్వజావరోహణము కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమాలు వేదాంతం గోపాలకృష్ణమాచార్యులు పర్యవేక్షణలో వేదాంతం శ్రీమన్నారాయణ సార్వభౌమ రొంపిచర్ల జనార్ధన్ భట్టర్ యాజ్ఞీక నిర్వహణలో ఆలయ అర్చకులు వేదాంతం శేషుబాబు జి రామ అనంత కృష్ణ లీలా మనోహర్ ప్రసాదులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో ఎన్ భవాని అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## రైతుల పక్షపాతి జగన్ శాసనసభ్యులు
## మేకా వెంకట ప్రతాప అప్పారావు



ఆగిరిపల్లి నవంబర్ 27 ప్రభాతవార్త. జగనన్న శాశ్వత భూహక్కు భూ రక్షా పథకంలో భాగంగా దశాబ్దాలుగా అనుభవదారులుగా ఉన్న పేద రైతులకు అసైన్డ్ భూములపై హక్కులు కల్పిస్తూ పట్టాలి ఇచ్చే కార్యక్రమం సోమవారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న నూజివీడు శాసనసభ్యులు మేకా వెంకట ప్రతాప అప్పారావు మండలంలో 999 మందికి శాశ్వత భూహక్కు కల్పిస్తూ పట్టాలు జారీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ చుక్కలభూముల సమస్యకు సైతం పరిష్కారం చూపిన ఘనత జగన్మోహన్ రెడ్డి దేనని అన్నారు. రైతులు సాగులో ఉన్న భూములకు పట్టాలు ఇవ్వటం వల్ల రైతు అభివృద్ధి చెందుతాడని ఉద్దేశంతో అసైన్డ్ భూములకి పట్టాలిచ్చిన ఏకైక ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో ఉదయ భాస్కర్ ఎండిఓ శంకర్రావు ఎంపీపీ అనూష జడ్పీటీసీ వీరబాబు మండల వైసీపీ అధ్యక్షులు పి నరసింహారావు జిల్లా కార్యదర్శి మచ్చా హరిబాబు, సుజన కుమారి నందూరి భాస్కర్ ప్రసాద్ వైసీపీ నాయకులు అధికారులు పాల్గొన్నారు.

## లోకేష్ యువ గళంతో జగన్ వెన్నులో వణుకు - ఎమ్మెల్యే నిమ్మల



ప్రభాతవార్త పాలకొల్లు : టిడిపి జాతీయ ప్రధాన కార్యదర్శి,యువ నాయకుడు నారా లోకేష్ యువ గళం జగన్ వెన్నులో వణుకు పట్టుకుందని పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు అన్నారు.లోకేష్ యువ గళం పాదయాత్ర సోమవారం తూర్పుగోదావరి జిల్లా రాజోలు మండలం పొదలాడ నుంచి ప్రారంభమైంది. యాత్రకు సంఘీభావంగా పాలకొల్లు ఎమ్మెల్యే నిమ్మల రామానాయుడు వందలాదిమంది టీడీపీ, జనసేన శ్రేణులతో కలిసి మోటార్ సైకిల్ ర్యాలీగా చించినాడ ఆంజనేయస్వామి విగ్రహం నుంచి బయలుదేరి వెళ్లారు. మోటార్ సైకిళ్లకు పార్టీ జెండాలు కట్టడంతో పసుపుదనంతో రెపరెపలాడాయి.చంద్రబాబు, పవన్ కళ్యాణ్ ల నాయకత్వం వర్ధిల్లాలి, ఎమ్మెల్యే నిమ్మల జిందాబాద్ అంటూ పార్టీ శ్రేణులు పెద్ద పెట్టున నినాదాలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే రామానాయుడు విలేకరులతో మాట్లాడుతూ లోకేష్ యువగళం పాదయాత్రలో రైతులు, కార్మికులు, యువత, మహిళలు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల ప్రజలు పాల్గొనేందుకు తరలి వచ్చారన్నారు. జగన్ పాలనలో ఇదేం కర్మ మన రాష్ట్రానికి అని ప్రజలందరూ టిడిపి, జనసేన కూటమి అధికారంలోకి వచ్చేందుకు ఎదురు చూస్తున్నారని తెలిపారు.టిడిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ను అన్యాయంగా, అక్రమంగా 52 రోజులు జైల్లో జగన్ ప్రభుత్వం నిర్బంధించిందన్నారు. చంద్రబాబు భవిష్యత్ గ్యారెంటీ, నారా లోకేష్ యువ గళం యాత్ర, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ పర్యటనలకు అన్ని వర్గాల ప్రజల నుంచి వస్తున్న స్పందన చూసి తట్టుకోలేక జగన్ ప్రభుత్వం కుట్రలకు పాల్పడుతుందని ఎమ్మెల్యే రామానాయుడు ఆరోపించారు. రాష్ట్రంలో జగన్ పాలనపై అన్ని వర్గాల ప్రజలు వ్యతిరేకత తో ఉన్నారన్నారు.

## నిరాదరణ కు గురైనా వృద్ధులను ఆదరించాలి



పోడూరు,నవంబర్ 27,ప్రభాత వార్త: సోమవారం మండలంలోని వేడంగి పాలెం గ్రామం లో సోమవారం విశ్వ మానవ వేదిక ప్రధాన కార్యాలయాన్ని మాజీ ఎమ్మెల్యే సి. హెచ్ సత్యనారాయణ మూర్తి(బాబ్జీ),మాజీ మంత్రి పితాని సత్యనారాయణ ప్రారంభించారు. ఈ సందర్భంగా మాజీ మంత్రి పోలీట్ బ్యూరో సభ్యులు పితాని సత్యనారాయణ మాట్లాడుతూ నిరాదరణకు గురైన వృద్ధులని ఆదరించాలని ప్రతి ఒక్కరు ప్రేమ ఆప్యాయత అనురాగంతో తల్లిదండ్రులను చూడాలని, కన్న రుణం తీర్చుకునే బాధ్యత ప్రతి బిడ్డపై ఉందని సమాజంలో మానవత్వాన్ని నింపి ఆదర్శంగా నిలవాలని అన్నారు. మాజీ ఎమ్మెల్యే డా.బాబ్జీ మాట్లాడుతూ పాలకొల్లు నియోజకవర్గంలో పలు గ్రామాల్లో విశ్వ మానవ వేదిక అధ్వర్యంలో నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఎంతో అభినందనీయం అని ఆయన కొనియాడారు.విశ్వ మానవ వేదిక అధ్యక్షులు మల్లుల సురేష్ డాక్టర్ జ్ఞానేశ్వరిలను ప్రముఖులంతా అభినందించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డ్ మెంబర్ మేకా శేషుబాబు,పాలకొల్లు వైసిపి ఇంచార్జీ గుడాల గోపి,పోడూరు జెడ్పీటీసీ సభ్యులు గుంటురి పెద్దిరాజు,ఎడ్ల తాతాజీ, బిజెపి నాయకులు ఉన్నమట్ల కపర్ది, వేడంగి గ్రామ సర్పంచ్ చెల్ల బోయిన శారద,మాజీ సర్పంచ్ యర్రంశెట్టి పద్మారావు తదితరులు వృద్ధులు, తదితరులు పాల్గొన్నారు.

## సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహ ఏర్పాటు పై ఆంక్షలు..



ప్రభాతవార్త, నవంబర్27,ఉండ్రాజవరం: ఉండ్రాజవరం మండలం తాడిపర్రు గ్రామంలో సర్దార్ పాపన్న గౌడ్ విగ్రహా ఏర్పాటు వివాదంగా మారింది. ఈ వివాదం గత కొన్ని నెలలుగా కొనసాగుతుంది.గతంలో పంచాయతీ పెద్దల అనుమతితో గౌడ సంఘం ప్రతినిధులు విగ్రహ స్థాపనకు ఏర్పాట్లు చేసుకున్నారు. అదే సమయంలో అక్కడ షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చెయ్యడానికి సర్పంచ్ ఆలోచన చేసి నమూనాగా ముగ్గు కూడా వేయించారు. అంతలోనే అక్కడ పాపన్నగౌడ్ విగ్రహం ఏర్పాటు చెయ్యడం కుదరదని, అప్పటి వరకు విగ్రహ ఏర్పాటుకు సహకరించిన మరో సామాజిక వర్గం అడ్డుపడటం ఆశ్చర్యం కలిగించింది. అప్పటి వరకు ఒక్కటిగా ఉన్న కాపు, గౌడ సామాజిక వర్గం ప్రజలు స్థానిక నేతల రాజకీయ చదరంగంతో బద్ద విరోధులుగా మారిపోయారు.ఒకరిపై ఒకరు పిర్యాదులతో సమస్య జిల్లా స్థాయి అధికారుల వద్దకు చేరింది. అనుమతి లేకుండా విగ్రహ ఏర్పాటు కుదరదని అధికారులు ఆంక్షలు జారిచేశారు. గ్రామంలో పెద్దలు ఇరువర్గాలకు నచ్చచెప్పే ప్రయత్నాలు చేస్తూ వస్తున్నారు. పోలీసులు, రెవిన్యూ, పంచాయతీ అధికారులు విగ్రహం ఏర్పాటు చెయ్యకుండా రోజు పహారా కాస్తూనే ఉన్నారు. నెలలు గడుస్తున్న విగ్రహం ఏర్పాటు చెయ్యడానికి వీలు కలగకపోవడంతో గౌడ వర్గీయుల్లో అసహనం పెల్లుబికింది.గ్రామంలో పదికి పైగా విగ్రహాలు ఏర్పాటు చేసినప్పుడు ఎవరు అనుమతులిచ్చారు. ఈ రోజు మా నాయకుల విగ్రహం ఏర్పాటుకు ఎందుకు అడ్డుపడుతున్నారని ఆవేదన చెందారు.ఆదివారం అర్ధరాత్రి ఉన్నపలంగా అప్పటికప్పుడువిగ్రహాన్ని ఏర్పాటు చేశారు.సమాచారం అందుకున్న పోలీసులు విగ్రహాన్ని తొలగించడానికి ప్రయత్నించగా గౌడ మహిళలు వారిని అడ్డుకున్నారు. విగ్రహాన్ని తొలగిస్తే ఆత్మాహుతికి పాల్పడతామంటూ పెట్రోల్ క్యాన్లతో నిరసనకు దిగారు. జిల్లాస్థాయి అధికారులు సంఘటన స్థలానికి చేరుకొని సమస్య పరిస్కారం దిశగా ప్రయత్నాలు చేసారు.వివాదంలో ఉండగా విగ్రహ ఏర్పాటు చేయడం సరికాదంటూ విగ్రహానికి ముసుగు వేయించారు . విగ్రహానికి ఉన్న మూసుగును తొలగించాలని మహిళలు ఆందోళన చేపట్టారు. గ్రామంలో టిడిపికి చెందిన రెండు ఎన్టీఆర్ విగ్రహాలు, వైసీపీకి చెందిన వైయస్సార్ విగ్రహాలు, కమ్మ సామాజిక వర్గానికి చెందిన ముళ్ళపూడి హరిచంద్ర ప్రసాద్ విగ్రహం, కాపు సామాజిక వర్గానికి చెందిన వంగవీటి రంగా విగ్రహం, ఏర్పాటు చేసినప్పుడు ఎవరు అనుమతులు ఇచ్చారు? మా సామాజిక వర్గానికి చెందిన నేతల విగ్రహాలకే ఈ ఆంక్షలు ఎందుకంటు మహిళలు అధికారులను ప్రశ్నించారు. రాజకీయ నేతల,ఉన్నత వర్గాల నేతల విగ్రహాలకు అవసరం లేని అనుమతులు బీసీ వర్గాల నేతల విగ్రహాలకు మాత్రమే వర్తిస్తాయా అంటూ అధికారులను ప్రశ్నించారు.సోమవారం తెల్లవారుజాము నుండి కొనసాగుతున్న ఆందోళన ఇంకా కొనసాగుతూనే ఉంది. గ్రామంలో పోలీసులు పెద్దఎత్తున మొహరించారు. ఏ క్షణంలో ఏమి జరుగుతుందో అని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు.

## చాట్రాయి శివాలయంలో పోటెత్తిన భక్తులు



చాట్రాయి, నవంబర్ 27, ప్రభాతవార్త : మండల కేంద్రమైన చాట్రాయిలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వర స్వామి ఆలయంలో సోమవారం భక్తులు కిక్కిరిసిపోయారు. కార్తీక పౌర్ణమి కావడంతో పాటు సోమవారం కూడా కలిసి రావడంతో భక్తులు అధిక సంఖ్యలో వచ్చి స్వామివారికి అభిషేకాలు ప్రత్యేక పూజలు గావించారు. ప్రాచీన ప్రసిద్ధిగాంచిన ఈ శివాలయంలో కాటిమాసంలో నిత్యం వేలాది మంది భక్తులతో కిటకిట లాడుతూ ఉంటుంది. అక్కడే నాగేంద్ర స్వామి దేవాలయంతో పాటు పుట్ట కూడా ఉండటంతో భక్తులు పుట్టలో పాలు పోసి స్వామివారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కార్తీక పౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్ని ఏర్పాట్లు ఆలయ కమిటీ చేసింది. దీనితో ఆలయ ప్రాంగణం అంతా శివనామస్మరణతో మారుమోగింది.



## యువగళం పాదయాత్రలో పాల్గొన్న పితాని

పెనుమంట్ర-ప్రభాతవార్త :కోనసీమ జిల్లా రాజోలులో తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ చేపట్టిన యువగళం పాదయాత్రలో మాజీ మంత్రి పితాని సత్యనారాయణ సోమవారం తన అనుచరులతో కలిసి పాల్గొని సంఘీభావం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పితాని మాట్లాడుతూ రానున్న ఎన్నికల్లో అధికారంలోకి రాబోయేది తెలుగుదేశం పార్టీ అని ధీమా వ్యక్తం చేశారు. ఈ పాదయాత్రకు పెద్ద ఎత్తున టిడిపి శ్రేణులు తరలి వెళ్లాయి.

## ఎస్ ఆర్ కె ఆర్ లో కార్తీక దీపోత్సవం




భీమవరం నవంబర్ 27 ప్రభాతవార్త :భీమవరం ఎస్ ఆర్ కె ఆర్ ఇంజనీరింగ్ కళాశాలలో కార్తీకదీపం సోమవారం రాత్రి ఘనంగా జరిగింది.కళాశాల సెక్రటరీ సాగి రామకృష్ణ నిషాంత వర్మ పూజా కార్యక్రమాలు నిర్వహించారు. పెద్ద సంఖ్యలో విద్యార్థిని విద్యార్థులు కార్తీకదీపం వెలిగించి తమ ఆధ్యాత్మికతను చాటుకున్నారు.ఈ కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ ఎం జగపతి రాజు ప్రిన్సిపల్ డాక్టర్ కె.వి మురళీకృష్ణమరాజు తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ల లో ఘనంగా రాజ్యాంగ దినోత్సవం




కాళ్ల, నవంబర్ 27(ప్రభాతవార్త) : ప్రజలందరికీ సమన్యాయం జరగాలని భారత రాజ్యాంగాన్ని రూపొందించడం జరిగిందని పలువురు వక్తలు పేర్కొన్నారు. భారత రాజ్యాంగ దినోత్సవం సందర్భంగా మండల కేంద్రమైన కాళ్లలో ఎస్సీ, ఎస్టీ ,మైనార్టీ బహుజన సమాఖ్య మండల కమిటీ వ్యవస్థాపక అధ్యక్షులు సోడా దాసి గంగయ్య ఆధ్వర్యంలో 74వ భారత రాజ్యాంగ దినోత్సవ సభ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో త హసిల్దార్ టి. కృష్ణారావు ఈవోపీఆర్డీ ఎం.బి భాస్కరరావు, వైద్యాధికారి మైలబత్తుల గులాబ్ రాజకుమార్, మాజీ ఎంపీపీ వేగేశ్న వెంకట గోపాలకృష్ణంరాజు, సిపిఎం నాయకులు గొర్ల రామకృష్ణ, అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఎస్సీ ఎస్టీ మైనార్టీ కాళ్ల మండల వ్యవస్థాపకులు సోడాదాసి.గంగయ్య , కోతాడి నరసింహమూర్తి ఎస్సీ నాయకులు తాలూరి రాజ్ కుమార్ మర్రి కృపాదానం గుర్రపు వెంకటరత్నం, కొండ రాజేష్, ఎల్.ఎన్.పురం ఉప సర్పంచ్ మైలాబత్తుల శ్రీనివాస్ ,వినోద్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

## కాళ్ళకూరు శ్రీ వేంకటేశ్వర స్వామి దేవాలయంలో దీపోత్సవం



కాళ్ల నవంబర్ 27 (ప్రభాతవార్త) : కార్తీక పౌర్ణమి సందర్భంగా పలుగ్రామాల్లో దేవాలయాలు భక్తులతో కిటకిటలాడాయి. మండల కేంద్రమైన కాళ్ళ సోమేశ్వర స్వామి దేవాలయంలో తెల్లవారుజాము నుండి స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. సీసలి షిరిడి సాయిబాబా వారి దేవాలయంలోను, కాళ్ళకూరు భీమేశ్వర స్వామి దేవాలయంలోను, స్వయంభూః శ్రీ వేంకటేశ్వర స్వామివారి దేవాలయంలోనూ కార్తీక పౌర్ణమి పూజలు నిర్వహించారు. కాళ్ళకూరు శ్రీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలో దీపోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంనకు వివిధ గ్రామములో నుండి అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు ముందుగా విశ్వక్సేన పూజ, శ్రీ స్వామి అమ్మవార్లకు బంగారు, వెండి పుష్పములతో అష్టోత్తర శతనామార్చన గావించారు. భక్తులందరికీ ఎటువంటి అసౌకర్యం కలగకుండగా కార్యనిర్వహణాధికారి మోక అరుణ్ కుమార్, సిబ్బంది తగు ఏర్పాట్లు చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామస్తులు, గ్రామ పెద్దలు, భక్తులు పాల్గొని స్వామివారి తీర్థ ప్రసాదములు స్వీకరించినారు.

## శ్రీ ఉమామలేశ్వర స్వామికి లక్ష బిల్వార్చన



వీరవాసరం, ప్రభాతవార్త , నవంబర్ 27: మండలంలోని రాయకుదురు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా మూలేశ్వర స్వామి వారి దేవస్థానము నందు ఈరోజు కార్తీక రెండవ సోమవారం సందర్భముగా గ్రామానికి చెందిన గౌడ-శెట్టిబలిజ సంఘము చే లక్ష పత్రి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా వినాయకునికి గరిక పూజ, మూలేశ్వర స్వామి వారికి మహన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, వివిధ రకముల పళ్ళ రసాలతో అభిషేకములు, రుద్ర హెూమం, లక్ష పత్రి పూజ, జ్యోతిర్లింగార్చన, అమ్మవారికి లక్ష కుంకుమార్చన జరిగినది. పండితులు వెదురుపాటి రామకృష్ణ శర్మ ఆధ్వర్యంలో పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవస్థానం చైర్మన్ కాయల నాని బాబు, గౌడ- శెట్టిబలిజ సంఘం నాయకులు మల్లుల శ్రీనివాస్, పురెల్ల రంగారావు, కాగిత తాతారావు, తదితరులు పాల్గొన్నారు..భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారిని దర్శించుకుని తీర్థప్రసాదాలు స్వీకరించారు.

## టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యాన కరపత్రం ఆవిష్కరణ

జంగారెడ్డిగూడెం - ప్రభాతవార్త : జంగారెడ్డిగూడెం పట్టణ టీడీపీ కార్యాలయంలో సోమవారం టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో విద్యార్థి మేలుకో - భవిష్యత్ కాపాడుకో కరపత్రాన్ని నాయకులు, విద్యార్థులు ఆవిష్కరించారు. జిల్లా అధికార ప్రతినిధి పారేపల్లి పవన్, గాలి చైతన్య, గద్దే జశ్వంత్, దుర్గప్రసాద్, సామ్రాట్ తదితరులు పాల్గొన్నారు.



# బతకడానికి ఇల్లు కావాలి!

అద్దెకు ఎన్నో ఇళ్లు, ఫ్లాట్లు ఉంటాయి కదా అనిపించ వచ్చు. కాని వీల్‌చైర్‌లో మాత్రమే జీవనం గడిపే వారికి ఆ ఇళ్లేవీ పనికిరావు. బెంగళూరులో ఐటి ఇండస్ట్రీలో పని చేస్తున్న మృణ్మయి తను నివసించడానికి బెంగళూరులో తగిన ఫ్లాటే దొరకడం లేదని 'ఎక్స్'లో చేసిన పోస్ట్ విశేషంగా చాలామంది దృష్టిని ఆకర్షించింది. లిఫ్ట్‌లో అడుగు పెట్టడం దగ్గరి నుంచి బాత్‌రూమ్‌ల వరకూ ప్రతిదీ వీల్‌చైర్‌కు వీల్లేనివేనని ఆమె తెలిపింది. ఆమె మాత్రమే కాదు సాధారణ వ్యక్తులకు జబ్బు చేస్తే వీల్‌చైర్‌లో ఆస్పత్రికి వెళ్లిరావడం కూడా దుర్లభమే. మన నిర్మాణ పద్ధతుల్లో మానవీయత లేదా ? 'అందరికి ఈ అందెబాటు' (యాక్సెసిబిలిటీ టు ఆల్) అనే మాట వినడానికి చాలా చిన్నదిగా అనిపించవచ్చు. కాని అది ఆచరణ యోగ్యం కావడం ఇంచుమించు అసాధ్యంగా ఉంది మన దేశంలో. 'మా ఇంటికి రండి' అని ఆహ్వానిస్తే అందరూ ఆ ఆహ్వానాన్ని మన్నించ గలరా? మన ఇల్లు దివ్యాంగుల రాకపోకలకు అనువుగా ఉందా? నివసించే ఫ్లాట్స్‌లో సులభంగా వీల్‌చైర్‌తో ప్రవేశించడం సాధ్యమవుతుంది? కట్టుకున్న ఇళ్ల మెయిన్‌గేట్‌నైనా వీల్‌చైర్ దాటగలదా? అందరూ మెట్లు వాడగలరని, మెట్లు ఉంటే సరిపోతుందని ఇప్పటికీ భావిస్తున్నామంటే యాక్సెసిబిలిటీ టు ఆల్ హక్కును నిరాకరిస్తున్నట్టే ర్యాంప్‌లు కట్టి దివ్యాంగుల రాకపోకలను అన్ని ప్రయివేటు, పబ్లిక్ ప్లేసుల్లో సులభం చేసినప్పుడే మెరుగైన సమాజాన్ని

**యాక్సిడెంట్ వల్ల ....** మృణ్మయి అందరిలా హుషారుగా తిరిగే అమ్మాయి. కాని 2011లో జరిగిన కారు ప్రమాదం వల్ల ఆమెకు స్పెషల్ కార్డు మంజారీ జరిగింది. సర్జరీ చేసిన రెండు భుజాల కింద ప్రాంతమంతా అధీనాన్ని కోల్పోయింది. అయినా ఆత్మవిశ్వాసం కోల్పోకుండా మోటర్డ్ వీల్‌చైర్ ద్వారా ఆమె మామూలు జీవనం గడప డానికి ప్రయత్నిస్తోంది. వర్క్ ఫ్రమ్ హోమ్ చేస్తాను. ఆఫీస్ పని కోసం డిక్టేషన్ సాఫ్ట్‌వేర్ వాడతాను. వేళ్ల మీద అధీనం ఉంది కాబట్టి టచ్ స్క్రీన్ ఉపయోగిస్తాను. కాని నాకూ తిరగాలని ఉంటుంది. బయటికొస్తే రెస్టరెంట్‌కు కూడా పోలేను. ప్రతి రెస్టరెంట్‌కూ మెట్లు ఎక్కి వెళ్లలి. ఎక్కడా ర్యాంప్‌లు ఉండవు. కాళ్లు చేతులు సమగ్రంగా ఉన్నవారికే ప్రవేశం అన్నట్టు ఆ నిర్మాణాలు ఉంటాయి. సినిమా హాళ్లు చెప్పే పనే లేదు. ట్యాక్సీ సర్వీసులు కూడా వీల్‌చైర్ ఫ్రెండ్లీ కావు. అందుకే మాలో చాలా మంది యాక్సెసిబిలిటీ యిక్టివిస్ట్‌లుగా మారి సమాజంలో చైతన్యం కలిగించడానికి ప్రయత్నిస్తుంటాం'. అని తెలిపింది మృణ్మయి. 'ఎక్స్'లో మృణ్మయి పెట్టిన పోస్ట్‌కు చాలామంది స్పందించారు. నిజంగా మీ ఇబ్బంది మీరు చెప్పుంటే తెలుస్తోంది అని చాలా మంది చెప్పారు.

ఏర్పాటుచేసుకున్నట్టు.

**ఇల్లు కావాలి ...** బెంగళూరులో అమేజాన్‌లో పనిచేస్తున్న మృణ్మయి నాకు ఇల్లు కావాలి. కాని అలాంటి ఇల్లు దొరకడం లేదు అని 'ఎక్స్' (ట్విటర్)లో తాజాగా పెట్టిన పోస్టు దివ్యాంగుల ఘోషను మరోసారి బయట పెట్టింది. నేను ఇన్నాళ్లు ఒక గేటెడ్ కమ్యూనిటీలో ఉన్నాను. అందులో ర్యాంప్‌లు ఉన్నాయి. నా మోటర్డ్ వీల్‌చైర్‌తో కిందకు రావడం మళ్లీ ఫ్లాట్‌లోకి వెళ్లడం సులభంగా ఉంటుంది. ఫ్లాట్‌లో కూడ ఎలాంటి ఇబ్బందీ లేదు. కాని ఇప్పుడు మా ఫ్లాట్ ఓనర్ ఏదో కారణాల రీత్యా ఖాళీ చేయమన్నాడు. అప్పటి నుంచి తగిన ఫ్లాట్ కోసం ఎంతో వెతుకుతున్నాను. కాని వీల్‌చైర్‌తో రాకపోకలు సాగించేలా ఒక్క ఫ్లాట్ కూడా లేదని తెలపడానికి చింతిస్తున్నాను' అని ఆమె రాసుకొచ్చింది.

**అన్ని చోట్లా మెట్లే ....** చాలా ఫ్లాట్లలో లిఫ్ట్ దగ్గర మెట్లు ఉండటం ఒక సమస్యగా మృణ్మయి చెప్పింది. అంటే ఒకటో రెండో మెట్లు ఎక్కి లిఫ్ట్ ఎక్కాలి. కొన్ని లిఫ్ట్‌లు చాలా చిన్నవిగా ఉంటాయి. వీల్‌చైర్‌తో ప్రవేశించి లోపల దానిని తిప్పుకుని డోర్ వైపుకు ముఖం పెట్టడం కష్టం. 'అపార్ట్‌మెంట్స్‌లో చాలా ఫ్లాట్లకు గడప అడ్డంగా ఉంటుంది. వీల్‌చైర్‌తో దాటలేము. దాటినా అన్ని ఫ్లాట్లలో బాత్‌రూమ్‌లు ఒక మెట్టు ఎత్తులో ఎందుకు కడతారో అర్థం కాదు. నేను వీల్‌చైర్‌తోటే బాత్‌రూమ్‌లోకి వెళ్లి స్నానం చేయాలి. కాని సింకో, టాయిలెట్ సీటో అడ్డంగా ఉంటుంది. అదీగాక బాత్‌రూమ్ ద్వారాలు మరీ సన్నగా పెడతారు. నా వీల్‌చైర్‌తో అడుగుపెట్టాలంటే అవి కనీసం 25 అంగుళాల వెడల్పు ఉండాలి. అలా ఉండవు అంటుంది మృణ్మయి. మరో సమస్య ఏమిటంటే..ఇలా వీల్‌చైర్‌కు అనువుగా ఉన్న ఫ్లాట్‌లకు రెంట్ ఎక్కువ అడుగుతున్నారు. 25 వేల రూపాయల ఫ్లాట్ 40 వేలు చెబుతున్నారు'అందామె. ❑

# కొరియన్ స్కిన్ టోన్‌కోసం..



◗ ఒక బౌల్‌లో 2 టేబుల్ స్పూన్స్ ఆలివ్ ఆయిల్, హాఫ్ కప్ బ్రౌన్ షుగర్ వేసుకుని బాగా మిక్స్ చేయాలి. ఆ పేస్ట్‌ని స్క్రబ్‌లా మొహానికి రుద్దుకోవాలి ఓ 20 మినట్స్ వరకు తర్వాత కోల్డ్ వాటర్‌తో ఫేస్ వాష్ చేసుకున ఓవెల్‌తో తడిని అద్ది మాయిశ్చరైజర్ అప్లయ్ చేయాలి.

◗ ఒక బౌల్‌లో హాఫ్ కప్ అవకాడో గుజ్జు తీసుకుని అందులో 1 టేబుల్ స్పూన్ ఆలివ్ ఆయిల్.. 2 చుక్కల తేనె వేసి బాగా కలపండి ఆ మిక్సర్‌ని మొహానికి చేసి.. 15 మినట్స్ వరకు అలాగే ఉంటుంది. తర్వాత కోల్డ్ వాటర్‌తో ఫేస్ వాష్‌చేసుకోండి.

**మీకు తెలుసా...** మనం నిత్యం వంటకాల్లో ఉపయోగించే క్యారట్లు సాధారణంగా 50 గ్రాముల వరకు బరువు ఉంటాయి. పెద్దగా కనిపించే క్యారట్లు 125 గ్రాములలోపే బరువు ఉంటాయి. అయితే, అమెరికా మినిసోటా రాష్ట్రంలోని ఆత్సగోలో ఏకంగా 10.17 కిలోల బరువు ఉండే క్యారట్ పండి గికార్డుకెక్కింది.

◗ చాలావరకు పూల సుంగధాలను వెదజల్లుతాయి. టాంజానియా, దక్షిణాఫ్రికా పరిసరాల్లోని ఎడారి ప్రాంతాల్లో కనిపించే కారియన్ మొక్కకు పూసే పూలు మాత్రం దర్భరమైన దుర్గంధాన్ని వెదజల్లుతాయి. వీటి నుంచి వెలువడే కుళ్లిన మాంసం వాసనకు కీటకాలను అకర్షివుతాయి. ఆ కీటకాలు ఈ మొక్కల పరపరాగ సంపర్కానికి సాయపడతాయి.

# పంచ్ డైలాగ్‌లు చెప్పించండి..



పిల్లలు ముద్దు ముద్దుగా మాట్లాడు తుంటే భలే ముచ్చటేస్తుంది. అలాగని వారు వయసుకి మించి మాట్లాడుతున్నా, అగౌరవంగా వ్యవహరిస్తున్నా చూసీ చూడనట్టు వదిలేయొద్దు. ఏ విషయమైనా చిన్నప్పటి నుంచీ చెబితేనే దాన్నీ అలవాటుగా ఒంట పట్టించుకుంటారు.

❖ ఎదిగే పిల్లలు తమ చుట్టూ జరిగే విషయాలను తెలుసుకోవాలని తహతహలాడుతుంటారు. దీంతో ఎవరేం మాట్లాడినా ఇట్టే పట్టేసుకుంటారు. వాటిని తిరిగి ఇతరుల మీద ప్రయాగిస్తుంటారు. అందుకే వారి ముందు ఆచీతూచీ మాట్లాడండి. అసభ్య పద జాలం వద్దేవద్దు.

❖ ఇంటి వాతావరణమో, సినిమాల ప్రభావమో. పిల్లలు ఒక్కోసారి చాలా పెద్ద మాటలే ఆట్లాడే స్తుంటాం. ఆరిందాల్లా ప్రశ్నించడం, గడుసుగా నిలదీయడం, పంచ్ డైలాగ్‌లు చెప్పడం బాగుంటుంది. కానీ, పసితనం కదూ! వారికి మంచి చెడులకు భేదం తెలియదు. వాటిని పెద్దలుగా మనమే నేర్పించాలి. వయసుకి మించి మాట్లాడుతుంటే అప్పుడే అడ్డుకట్ట వేయాలి. తప్పు మాట్లాడితే సారీ చెప్పడం నేర్పించండి. ❖ చిన్నారులు మాట్లాడే విధానాన్ని, పదాల్నీ ఎప్పుడైనా గమనించారా? వాళ్ల మాటల్లో కఠిన పదాలు దొర్లుతున్నాయా? వెంటనే వాళ్లని వారించి. సందర్భాన్ని బట్టి ఎలా మాట్లాడాలో చెప్పండి. అంతేకానీ మీరు వాళ్ల మాటలకి నవ్వుతూ ఉంటే వాళ్లు అదే సరైన పద్ధతి అనుకోగలరు. ❑

# పెసర-పాలకూర ఇడ్లీ ..



**కావలసినవి :..**

పెసరపప్పు-కప్పు, పాలకూర-కప్పు,
నూనె-రెండు టీస్పూన్లు,
ఉప్పు-రుచికి సరిపడా, కారం-పావు టీస్పూను,
వంటసోడా-పావు టీస్పూను.

**తయారీ :** పెసరపప్పును శుభ్రంగా కడిగి ఐదారు గంటలు నానబెట్టుకోవాలి. నానిన పప్పును మెత్తగా గ్రైండ్ చేయాలి పాకూరను కూడా శుభ్రంగా కడిగి మెత్తగా గ్రైండ్ చేయాలి. పాలకూర పేస్ట్‌లో రుబ్బిన పెసర పప్పు, కారం, వంటసోడా, రుచికిసరిపడా ఉప్పు, కొద్దిగా సోడా ఉప్పువేసి కలపాలి. పిండిని మరీ జారుడుగా కాకుండా తగినంత నీటిని చేరుస్తూ ఇడ్లీ పిండిలా కలుపుకోవాలి. ఇడ్లీ ప్లేటుకు కొద్దిగా నూనె రాసి పిండిని ఇడ్లీ ప్లేటులో వేసి ఆవిరి మీద ఉడికించాలి. పదిహేను లేదా ఇరవై నిమిషాలు ఉడికిస్తే ఇడ్లీ రెడీ. పెసర పాలకూర ఇడ్లీలను పుదీనా చట్నీ లేదా సాంబార్‌తో వేడిగా వడ్డించాలి. ❑

# కార్తీకం శుభప్రదమైనది

అన్ని మాసాలలో కెల్ల శుభప్రదమైనది కార్తీక మాసం. ఈ మాసం పరమ శివునికి ప్రీతికరం సంధ్యా సమయంలో మహిళలు శివాలయాలలో రాత్రి వేళ కార్తీక దీపాలు పెట్టి పూజిస్తారు. కార్తీక సోమవారం అంటే మహా శివుడికి పరమ ప్రీతికరం శివపూజ, శివార్చన, లింగాష్టకం, ప్రత్యేక పూజలు, అర్చనలతో శివాలయాలు కిటకిటలాడుతాయి. తెలుగింట, తెలుగునాట కళకళలాడే కళావైభవం ఈ కార్తీక మాసం. కార్తీక సోమవారం తెల్లవారుజామున నదీ స్నానం చేసి పరమేశ్వరుని భక్తి శ్రద్ధలతో కొలుస్తారు. ఓమ్ నమఃశివాయ అనే నామస్మరణతో ఈ కార్తీక మాసం పరమ పావనము కాగలదు. శైవభక్తికి ప్రతీక ఈ కార్తీకం.. సకల భక్త కోటికి ఈశ్వర కటాక్షం సత్వరమే లభించాలంటే, కార్తీక మాసంలో ప్రతీ సోమవారం శివాలయంలలో శివారాధనతో ముక్తిని పొందాలి. కైలాస నాధునికి కార్తీక మాసం అంటే మహా ఇష్టం. నియమ నిష్ఠలతో శివారాధన మరువరాదు. కార్తీక మాసంలో దీపారాధన ఒక ప్రత్యేకత ను సంతరించు కుంది. దీనాల వెలుగులలో కైలాసం కళకళలాడేది ఈ మాసం లోనే కనుక దీపాలతో ఈ మాసంలో మహిళలు స్వాగతం పలుకుతారు. కార్తీక మాసం సంధ్యా సమయంలో కార్తీక దీపాలు పెట్టి పరమ శివుని కరుణా కటాక్షం పొందుతారు. ఈకార్తీక మాసంలో గోధుమ పిండితో చేసిన ప్రమిదలో ఆవు నెయ్యితో దీపం వెలిగించడం ఉతమ ఫలం నిస్తుంది అంటారు. పండితులు ఏది ఏమైనా నిష్కలకంమైన భక్తితో శివరాధన కార్తీక మాసంలో శుభప్రదం కాగలదు.

- ఎల్. ప్రఫుల్లచంద్ర

ఆధ్యాత్మికం

# అభిప్రాయ సేకరణ అవసరం..

అమ్మాయిలు మరింత మెరుగ్గా ఆలోచిస్తున్నారు. ఉద్యోగం కేవలం సంపాదన కోసం అనుకోవడంలేదు. జీవితంలో తనకో ప్రత్యేకత సంపాదించు కోవాలి. ఉద్యోగంలో కీలకవ్యక్తిగా ఎదగాలి. కీర్తిప్రతిష్టలు పొందాలి. ఇలా బోలెడు ఆశలూ, ఆశయాలూ పెంచుకుంటున్నారు.
మరి వీటి సాధనకు ఏం చేయాలని కెరియర్ నిపుణులు చెబుతున్నారో చూడండి..

◗ పనిలో వాయిదాలు వద్దు. ఏ రోజు చేయాల్సింది ఆరోజు పూర్తయ్యేలా చూడటం తక్షణ కర్తవ్యం. అప్పుడు పనిలో జాప్యం జరగదు. మీ పట్ల గౌరవం



పెరుగుతుంది.

◗ వారానికోసారి అయినా ఆత్మీయ బంధుమిత్రులతో మాట్లాడాలనే నియమం పెట్టుకోండి. ఇలా చేయడం వల్ల మానసిక ఒత్తిడి తగ్గుతుంది. అలసటా కలగదు. అంతేకాదు. కొత్తకొత్త విషయాలు తెలుస్తాయి. పనిలో మెలకువలు నేర్చుకోగలుగుతారు. ఎంతటి అలజడి అయినా తగ్గి ఉల్లాసంగా, ఉత్సాహంగా ఉంటుంది.

◗. చేసిన కష్టానికి తగ్గ గుర్తింపు ఆశించిన ఫలితం దొరకడం లేదని నిరాశ చెందొద్దు. మన సామర్థ్యాలు, నేర్పరితనం ఉన్నపుడు వృథాకావు. కొన్నిసార్లు ఆలస్యం కావచ్చు.. కానీ ఫలితం తప్పకుండా దక్కుతుంది.

◗ మనమీద మనకెంత నమ్మకం ఉన్నా, వంక పెట్టలేని విధంగా పనిచేస్తామనే ఆత్మవిశ్వాసం ఉన్నా.. ఇతరుల ఆలోచనావైఖరి ఎలా ఉందో అడిగి తెలుసుకోవడమూ ముఖ్యమే. మనల్ని మన మరింత మెరుగుపరచు కోవడానికి ఈ అభిప్రాయ సేకరణ తప్పకుండా ఉపయోగపడుతుంది. మనకు మనమే సాటి అనుకుంటే ఎదుగుదల అక్కడే ఆగిపోతుంది. ఎదుటి వాళ్ల సలహాలూ సూచనలకు గౌరవం ఇచ్చినప్పుడే మెరుగు దల సాధ్యమౌతుంది.

◗. మన కంటే బాగా పనిచేస్తున్న వారితో పోటీ పెట్టుకున్నట్లయితే మరింత వృద్ధి సాధిస్తాం. తోటివారి మీద కోపతాపాలు, ఈర్ష్యాసూయలూ పెంచుకోవద్దు. ఒకవేళ అవతలివాళ్లు మనపై విసుగూ చిరాకూ చూపినా అది తాత్కాలికమే అనుకుంటే ప్రశాంతత చేకూరుతుంది. ❑

# మస్కారా రోజూ వాడుతున్నారా?

కనురెప్పల్ని తీర్చిదిద్దుకోవడానికి చాలామంది మస్కారా వాడడం తెలిసిందే. అయితే రోజూ దీన్ని రోజూ వాడడం వల్ల ఇందులోని రసాయనాలు కనురెప్పల ఆరోగ్యాన్ని దెబ్బతీస్తాయంటున్నారు



నిపుణులు. ఒకవేళ వాడాల్సి వస్తే ఈ జాగ్రత్తలు తీసుకోవడం మంచిదంటున్నారు.

◆ కనురెప్పలకు పోషణనందించడానికి, అవి పొడిబారకుండా చేయడానికి మస్కారా పెట్టుకునే ముందు మస్కారా ప్రైమర్ అప్లై చేసుకోవడం మంచిది. ఫలితంగా రెప్పలు ఒత్తుగా, అందంగా కనిపిస్తాయి.

◆ఫార్మాల్డిహైడ్, సింథటిక్.. వంటి రసాయనాలు/పదార్థాలు ఉపయోగించి తయారుచేసిన మస్కారాలు అస్సలు వాడకూడదు.

◆ సాధారణంగా మేకప్ ఉత్పత్తుల్ని ఏడాదికోసారి మార్చాల్సి ఉంటుంది. అదే మస్కారానైతే ఆరు నెలలకోసారి మార్చమంటున్నారు నిపుణులు. అందుకే కొనే ముందే అవి ఎప్పుడు తయారయ్యాయి. వాటి గడుపు తేదీ ఎప్పటి వరకు ఉంది. వంటి విషయాలను ఒకటికి రెండు సార్లు



పరిశీలించాల్సి ఉంటుంది.

◆ కనురెప్పలి ఒత్తుగా పెరగాలన్నా మస్కారా ప్రభావం వాటిపై పడకుండా ఉండాలన్నా.. ఆహార నియమాల్లోనూ పలు మార్పులు చేసుకోవాలి. ఈ క్రమంలో 'డి', 'ఇ' విటమిన్లు అధికంగా లభించే చేపలు, గుడ్లు, పుట్టగొడుగులు. వంటివి ఎక్కువగా తీసుకోవాలి.

◆ మస్కారా కండిషనర్లు కూడా ప్రస్తుతం బయట దొరుకుతున్నాయి. వాటిలో నాణ్యమైనది ఎంచుకుంటే కనురెప్పల్ని తేమగా ఉంచుకోవచ్చు. ఒత్తుగా పెరిగేలా చేయచ్చు.

◆ కేవలం మస్కారా మాత్రమే అప్లై చేసుకున్నప్పటికీ రాత్రి పడుకునే ముందు తొలగించుకోవడం మర్చిపోవద్దు.

◆. అలాగే మస్కారా బ్రష్‌లను కూడా వాడిన ప్రతిసారీ శుభ్రం చేయాల్సిందే? ఇదేం పెద్ద పని కాదు.. సింపుల్‌గా వాటిని టిష్యూతో తుడిచేస్తే సరిపోతుంది. ❑

# ఎక్కడికైనా 'లేటే'..

కొందరూ ఎక్కడికి వెళ్లలన్నా.. 'లేటే. టైంకి రావడం అన్నది వారి డిక్షనరీలోనే లేదు అన్నట్లు ఉంటుంది వారి వ్యవహారం. ఇక వాళ్లకి లేట్ కామర్స్ అనే ముద్ర కూడా ఉంటుంది. పాపం వాళ్లు రావాలనుకున్నా.. రాలేరు. ఎందువల్లో గానీ వాళ్లకు తెలియకుండానే ఆలస్యం అనేది వారి వెనుకే ఉందన్నట్లు ఉంటుంది వారి స్థితి. చూసేవాళ్లకు కూడా వాళ్లకి ఏమైనా జబ్బా? ఎందికిలా ప్రతిసారి లేటు అని విసుక్కుంటారు. అసలు ఇదేమైన వ్యాధా? మరేదైనానా..

వైద్య నిపుణులు ఏమంటున్నారంటే.. ఇలాంటి స్థితిని 'సమయ అంధత్వం' అంటున్నారు. దీన్ని సమయపాలన లోపం లేదా సమయాన్ని సద్వినియోగం చేసుకోలేని విధానం అని అంటున్నారు. అంతేగాదు దీన్ని వైద్య పరిభాషలో 'శ్రద్ధ లేకపోవడం' లేదా 'హైపర్ యాక్టివిటీ' డిజార్డర్‌గా పేర్కొన్నారు. ఒక రకంగా మానసిక ఆరోగ్య సమస్యలాంటిదేనని చెబుతున్నారు. వారికి సమయాన్ని సద్వినియోగం చేసుకోవాలనే ఆలోచన లేకపోవడం, దీనికి శ్రద్ధ అనేది అస్సలు ఉండకపోవడం కారణంగానే వాళ్లు ఇలా దేనికైనా లేటుగానే వస్తారని అన్నారు. ఇలాంటి వ్యక్తులను ముందుగా 'లేటు' అనే పదాన్ని తొలగించుకోవాలని బలంగా అనుకోవాలి. అన్నిట్లకంటే ముందు ఆరోగ్య పరంగా హెల్తీగా ఉండాలి. సమయానికి నిద్రపోవాలి. ఆ తర్వాత పని అనిఫిక్స్ అవ్వాలి. ఇందుకోసం కొద్దిగా సాంకేతికతను వాడుకుంటూ సునాయాసంగా ఆ సమస్యను తొలగించుకోవాచ్చు. అలారం పెట్టుకోవడం, ముఖ్యమైన అపాయింట్‌మెంట్‌లు, వెళ్లాల్సిన ప్రాంతాల గురించి వివరాలను ఓ పుస్తకంలో లేదా మొబైల్‌లోని రిమైండర్స్‌లో పొందుపరచుకోవాలి. రోజు ఉదయం లేవగానే చేయాల్సినవి ఆ బుక్‌లో చూసుకుని తదనంతరం కార్యక్రమాలను ప్రారంభించాలి. యోగా వంటి వాటితో మనసుని ఎల్లప్పుడూ ఆహ్లాదంగా ఉంచుకోవాలి. ఏ పని పెండింగ్‌లో



ఉండకుండా ప్రయత్నిస్తూ ఉంటే క్రమంగా ఆలస్యం అనే సమస్యను తేలిగ్గా జయించొచ్చు. అలాగే ఇలాంటి మానసిక సమస్యకు కొన్ని మాత్రలు కూడా ఉన్నాయని, వాటిని వైద్యుని పర్యవేక్షలో వారి సలహాలు సూచనలు మేరకు వాడితే సాధ్యమైనంత తొందరగా ఈ సమస్య నుంచి బయటపడొచ్చుని చెబుతున్నారు ఆరోగ్య నిపుణులు. ❑

# చలికాలంలో సహజ సీరమ్..

శీతలగాలులకు చర్మంలో తేమ తగ్గి నిర్జీవంగా మారుతుంది. దానికి తగిన పోషకాలందిస్తూ.. మెరిసేలా చేయాలా? ఈ సహజ సీరమ్‌లను ప్రయత్నించండి.

**కమలాపండుతో..** ఒక కమలాపండు తొక్కను చిన్న ముక్కలుగా కోసి, ఎండబెట్టాలి. ఆ ముక్కలను ఒక గిన్నెలో వేసి రెండు టేబుల్ స్పూన్ల గులాబీ నీరు, అర టేబుల్ స్పూన్ గ్లిజరిన్, మూడు విటమిన్ ఈ క్యాప్సుల్స్ నూనెను కలపాలి. వీటన్నింటనీ మిక్సీలో



మెత్తగా చేసి, రసాన్ని వడకట్టాలి. ఈ మిశ్రమానికి మూడు టేబుల్ స్పూన్ల కలబంద గుజ్జు కలిపి బాగా గిలకొట్టి గాజు సీసాలోకి తీసుకుంటే సరి. ఫ్రిజ్‌లో ఉంచితే, నాలుగు నుంచి ఏడు వారాలపాటు నిల్వ ఉంటుంది. క్రీము రాయడానికి ముందు ఈ సీరమ్ నాలుగైదు చుక్కలు ముఖానికి రాస్తే సరిపోతుంది. ఇది చర్మాన్ని తాజాగా, మృదువుగా మారుస్తుంది. తర్వా మేకప్ వేసుకున్నా సహజ లుక్ రావడం ఖాయం.

**బియ్యం కడుగుతో....** రెండు చెంచాల చొప్పున కలబంద గుజ్జు, బియ్యం కడుగు తీసుకోవాలి. ఈ మిశ్రమానికి పావుచెంచా బాదం నూనె, రెండు చెంచాల గులాబీ నీరు చేర్చి బాగా కలిపితే చాలు సహజ సిద్ధమైన సీరం రెడీ అయినట్లే. రోజూ రాత్రి నిద్రపోయే ముందు శుభ్రపరిచిన ముఖానికి రెండు చుక్కలు రాసి, ఆరాక మాయిశ్చరైజర్ పట్టిస్తే చాలు. తెల్లారేసరికి ముఖచర్మం తాజాగా మారుతుంది.

**.. ప్రయోజనాలు ....**

ఈ సీరమ్‌ల్లోని సి విటమిన్ చర్మంలో కొలాజెన్ ఉత్పత్తికి దోహదపడుతుంది. ఇది చర్మానికి తేమతోపాటు సాగే గుణాన్ని, మెరుపును అందిస్తుంది. వృద్ధాప్యం ఛాయలను ధరిచేరనివ్వదు. చర్మరంధ్రాలను మూసుకొనేలా చేసి మురికి చేరకుండా సంరక్షిస్తుంది. దీంతో మొటిమలు, మచ్చలు వంటి సమస్యలూ దరిచేరవు. ❑

# పాక్‌లో 2025 ఛాంపియన్ ట్రోఫీ

## భారత్ రాకుంటే పరిహారం చెల్లించాల్సిందే

## అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు స్పష్టం చేసిన పాక్ బోర్డు




**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** పాక్‌లో జరిగే 2025 ఛాంపియన్ ట్రోఫీ మ్యాచ్‌కు సంబంధించి భద్రత, రాజకీయ కారణాలతో తమ దేశ పర్యటనకు భారత్ నిరాకరిస్తే అందుకు పరిహారం చెల్లించాల్సిందేనని పాకిస్థాన్ క్రికెట్ బోర్డు స్పష్టం చేసింది. 2025లో జరగబోయే ఛాంపియన్స్‌ట్రోఫీ నిర్వహణ హక్కులకు సంబంధించి అగ్రిమెంట్‌ను తమతో చేసుకోవాలని ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్‌కు (ఐసీసీ) పాకిస్తాన్ క్రికెట్ (పిసిబి) బోర్డు తేల్చిచెప్పింది. ఒక వేళ వివిధ కారణాలను సాకుగా చూపి పాకిస్థాన్‌లో పర్యటించడానికి భారత్ క్రికెట్ జట్టు నిరాకరించినట్లయితే అందుకు తమకు తగు పరిహారాన్ని చెల్లించాలని డిమాండ్ చేసింది. అయితే ఛాంపియన్స్ ట్రోఫీకి హోస్ట్‌గా పాకిస్థాన్‌ను అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ గుర్తించింది. కానీ అందుకు సంబంధించిన ఒప్పందాన్ని మాత్రం ఇంకా చేసుకోలేనది సమాచారం. మరోపక్క 2025 ఛాంపియన్స్ ట్రోఫీని పాకిస్థాన్‌లో నిర్వహించే విషయమై చర్చించేందుకు అహ్మదాబాద్‌లోని అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్‌కు చెందిన ఎగ్జిక్యూటివ్ బోర్డుతో పాకిస్థాన్ క్రికెట్ బోర్డు ఛైర్మన్ జకా అష్రఫ్, సిఇఒ సల్మాన్ నసీర్ భేటీ అయ్యారు. భారత్ క్రికెట్ బోర్డు తమ జట్టును పాకిస్థాన్‌కు పంపించేందుకు మరోసారి నిరాకరించే అకాశాలపై ఇందులో చర్చించారు. దీంతో పాటు ఏ పరిస్థితులలో నైనా అంతర్జాతీయ క్రికెట్ మండలి ఈ క్రికెట్ టోర్నమెంట్‌పై ఏపక్ష నిర్ణయాలు తీసుకోకూడదని విజ్ఞప్తి చేసింది. భద్రతా కారణాల రీత్యా పాకిస్థాన్‌లో ఆడేందుకు భారత్ నిరాకరిస్తే స్వతంత్ర భద్రతా ఏజెన్సీని నియమించాలని సూచించింది. దీంతో పాటు, భారత్ సమా టోర్నీలో పాల్గొనే జట్టు భద్రతా పరిస్థితులను అంచనా వేయడానికి పాకిస్థాన్ ప్రభుత్వం, భద్రతా అధికారులతో ఏజెన్సీ అనుసంధానం చేయగలదని అంతర్జాతీయ క్రికెట్ మండలికి పాక్ బోర్డు తెలిపింది.

గత రెండేళ్లలో ఎలాంటి భత్రా పరమైన సమస్యలు లేకుండానే అనేక అగ్రశేణి జట్లు పాకిస్థాన్‌లో పర్యటించాయని వెల్లడించింది. ఇదే సమయంలో పాకిస్థాన్, భారత్ ప్రభుత్వాల మధ్య ఉన్న సంబంధాల దృష్ట్యా భద్రత, రాజకీయ కారణాల వల్ల పాకిస్థాన్‌లో ఆడకుండా భారత్ మళ్లీ వెనక్కి తగ్గే అవకాశం ఎక్కువగా ఉందని పాకిస్థాన క్రికెట్ బోర్డు పదే పదే పేర్కొంది.

ఇక ఛాంపియన్స్ ట్రోఫీకి ఆతిధ్యమిచ్చే హక్కులను పాక్ వదలుకోబోదని స్పష్టం చేసింది. అయితే ఇదే సందర్భంలో పాకిస్థాన్‌లో ఇండియన్ క్రికెట్ టీమ్ పర్యటించే విషయమై భారత్ ప్రభుత్వమే తుది నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నట్లు సమాచారం. కాగా ఈ ఏడాదాది అగస్టులో పాక్-శ్రీలంక ఆతిధ్యమిచ్చిన ఆసియా కప్‌లో దాయాది దేశానికి వెళ్లేందుకు భారత్ నిరాకరించింది, భారత్ క్రికెట్ జట్టు మ్యాచ్‌లన్నింటినీ శ్రీలంకలోనే ఆడింది.




## భారత్ పర్యటనకు అఫ్ఘాన్ జట్టు

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ పర్యటనకు గాను ఆఫ్గాన్ జట్టు షెడ్యూల్ ఖరారైంది. జనవరి 11వ తేదీ నుండి 17 వరకూ భారత్‌తో ఆఫ్గాన్ జట్టు మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఆడనుంది. ఈ విషయాన్ని ఆఫ్గానిస్థాన్ క్రికెట్ బోర్డు (ఎసిబి) నిర్ధారించింది. భారత్, ఆఫ్గాన్‌లు ఇప్పటి వరకూ అంతర్జాతీయ క్రికెట్ మండలి (ఐసీసీ), ఆసియా క్రికెట్ కౌన్సిల్ (ఏసీసీ) నిర్వహించే మ్యాచ్‌లలో తప్ప నేరుగా తలపడింది ఇప్పటి వరకూ ఏదీ లేదు. ఇరు దేశాల మధ్య ద్వైపాక్షిక క్రికెట్ సంబంధా లను పెంచుకునేందుకు గాను ఇటీవల ముగిసిన వన్డే వరల్డ్ కప్‌లో అనూహ్యమైన ఫలితాలతో ప్రశంసలు పొందిన ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు తొలిసారి భారత్ పర్యటనకు రానుంది. పరిమిత ఓవర్ల క్రికెట్‌లో ఆఫ్గానిస్థాన్ భారత్ వేదికగా తలపడు

### షెడ్యూల్ ఖరారు

తుండటం ఇదే ప్రథమం. గతంలో ఆఫ్గానిస్థాన్ క్రికెట్ జట్టు 2018లో బెంగుళూరు వేదికగా జరిగిన ఏకకైక మ్యాచ్ ఆడేందుకు వచ్చింది కానీ వైట్ బాల్ క్రికెట్‌లో మాత్రం ఇదే తొలిసారి కావడం గమనార్హం. కాగా ఇరు దేశాల మధ్య దైపాక్షిక క్రికెట్ సంబంధాలను పెంచుకునేందుకు ఈ సీరిస్ ఉపయోగపడుతుందని భారత్, ఆఫ్గాన్ క్రికెట్ బోర్డులకు చెందిన ప్రతినిధులు తెలిపారు. వాస్తవానికి ఈ మూడు మ్యాచ్‌ల టీ 20 సిరీస్‌ను ఈ ఏడాది జూన్‌లో వరల్డ్ టెస్ట్ ఛాంపియన్ షిప్ ఫైనల్ ముగిసిన తర్వాతే నిర్వహించాలని భావించినా అప్పుడు ఆ నిర్ణయం అమలు చేయడంతో అవాంతరాలు ఏర్పడ్డాయి.

## ఉగాండా చేతిలో జింబాబ్వే ఓటమి

**హైదరాబాద్, సెప్టెంబరు 27, ప్రభాతవార్త :** ప్రపంచ కప్‌లో నెదర్లాండ్స్, అఫ్గానిస్థాన్ వంటి అసోసియేట్ టీములు ఇంగ్లాండ్, దక్షిణాఫ్రికా, పాకిస్తాన్ వంటి అగ్రశ్రేణి జట్లకు మట్టికరిపించిన జ్ఞాపకాలు మరువక ముందే మరో సంచలనం నమోదైంది. తూర్పు ఆఫ్రికా దేశమైన ఉగండా, ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్ టెస్ట్ హోదా కలిగిన జింబాబ్వేను ఓడించి ఔరా అనిపించింది. మరోపక్క వచ్చే ఏడాది 2024 అంతర్జాతీయ క్రికెట్ మండలి పురుషుల టీ 20 ప్రపంచ కప్ జరుగనున్న నేపథ్యంలో దీనికి వెస్టిండీస్, అమెరికాలు సంయుక్తంగా ఆతిధ్యమివ్వనున్నాయి. ఇందులో భాగంగా ఆఫ్రికన్ రీజియన్ క్వాలిఫయర్స్ పోటీల్లో ఉన్న ఉగండా, జింబాబ్వేను చిత్తు చేసింది. మొదట జింబాబ్వే 138 పరుగులకే కట్టడి చేసిన ఉగండా, అనంతరం లక్ష్యాన్ని 19.1 ఓవర్లలోనే ఛేదించింది. ఈ మ్యాచ్‌లో టాస్ ఓడి బ్యాటింగ్‌కు దిగిన జింబాబ్వే నిర్ణీత 20 ఓవర్లలో 7 వికెట్ల నష్టానికి 138 పరుగులు చేసింది. జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజా 39 బంతుల్లో 2 ఫోర్లు, 4 సిక్సర్ల సాయంతో 48 పరుగలతో టాప్ స్కోరర్‌గా నిలిచాడు. ఉగండా బౌలర్లలో భారత సంతతి ఆటగాడు దినేశ్ నక్రానీ తన 4 ఓవర్లలో 12 పరుగులు ఇచ్చి మూడు వికెట్లు పడగొట్టాడు అనంతరం 137 పరుగుల స్వల్ప లక్ష్యాన్ని ఉగండా మరో 5 బంతులు మిగిలి ఉండగానే ఛేదించింది. ఉగండా బ్యాటర్లలో అల్పేశ్ రంజానీ 26 బంతుల్లో 40 పరుగులకు 4 ఫోర్లు, 2 సిక్సర్లు, రియాజత్ అలీ షా 28 బంతుల్లో 42 పరుగులతో 5 ఫోర్లు, ఒక సిక్సర్‌తో రాణించాడు. ఈ టోర్నీలో ఉగండాకు ఇది రెండోవిజయం కావడం విశేషం. తొలి మ్యాచ్‌లో టాంజానియాను ఓడించిన ఉగండా, అనంతరం రెండో మ్యాచ్‌లో నమీబియా చేతిలో ఓటమిపాలైంది. ఆ జట్టు తర్వాతి మ్యాచ్‌లలో నైజీరియా, రువాండా, కెన్యాతో తలపడాల్సి ఉంది. ఈ మ్యాచ్‌లలో విజయాలు సాధించి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో నిలిస్తే ప్రపంచ కప్ క్వాలిఫయర్స్‌లో చోటు దిక్కించుకునే అవకాశం కలుగనుంది.



## ఓటమిపాలైన భారత్ బ్యాడ్మింటన్ జోడీ

**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** ఈ ఏడాది ఆరోటైటిల్ సాధించాలని ఎంతగానో ఆశలు పెట్టుకున్న భారత్ బ్యాడ్మింటన్ జోడీ సాత్విక్ సాయిరాజ్, చిరాగ్‌శెట్టి నిరాశను మిగి ల్చారు. చైనా మాస్టర్స్ వరల్డ్ టూర్ సూపర్- 750 టోర్నీలో సాత్విక్, చిరాగ్ ద్వయం రన్నరప్‌గా నిలిచింది. 71 నిముషాల పాటు హోరా హోరీగాసాగిన పురుషుల డబుల్స్ ఫైనల్లో ప్రపంచ ఐదో ర్యాంక్ జంట సాత్విక్, చిరాగ్ 19-21, 21-18, 19-21 స్కోర్‌తో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో ఉన్న చైనా ఆటగాళ్ల లియాంగ్ వై కెంగ్, వాంగ్ చాంగ్ జోడీ చేతిలో ఓడిపోయింది. విజేతగా నిలిచిన లియాంగ్, వాంగ్ చాంగ్‌లకు 85,100 డాలర్ల ప్రైజ్‌మనీ, 11 వేల ర్యాంకింగ్ పాయింట్లు, రన్నరప్‌లైన సాత్విక్, చిరాగ్‌లకు 40,250 డాలర్ల ప్రైజ్‌మనీ కింద ప్రకటించారు.

## గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్‌గా శుభమన్




**హైదరాబాద్, నవంబరు 27, ప్రభాతవార్త:** భారత్ క్రికెట్ జట్టు యంగ్ బ్యాటర్ శుభమన్ గిల్ ప్రమోషన్ కొట్టాడు. వచ్చే ఏడాది 2024 ఇండియన్ ప్రిమియర్ లీగ్ పోటీలకు గాను గుజరాత్ టైటాన్‌కు కెప్టెన్‌గా వ్యవహరించనున్నాడు. ఆల్ రౌండర్ హార్దిక్ పాండ్య, ముంబాయికి ట్రేడవడం వల్ల శుభమన్ గిల్‌కు జట్టు సారథ్య బాధ్యతలను గుజరాత్ టైటాన్స్ యాజమాన్యం అప్పగించింది. రానున్న ఇండియన్ ప్రిమియర్ లీగ్ సీజన్‌లో గుజరాత్ టైటాన్స్ జట్టును నడిపించేందుకు శుభ్‌మన్ గిల్ రెడీ అని గుజరాత్ టైటాన్స్ ట్విట్టర్ వేదికగా సోమవారం పేర్కొంది. ఈ కొత్త జర్నీ స్టార్ట్ చేయనున్న గిల్‌కు శుభాకాంక్షలు అని తెలిపింది. కెప్టెన్‌గా ప్రకటించిన అనంతరం గిల్ స్పందిస్తూ గుజరాత్ టైటాన్స్‌కు కెప్టెన్ కావడం తనకు ఎంతో గర్వంగా ఉందన్నారు. తనపై ఉంచిన నమ్మకంతో కెప్టెన్సీ బాధ్యతలు అప్పగించిన యాజమాన్యానికి ధన్యవాదాలు అని చెప్పారు. అంతేకాకుండా రెండు సీజన్లు ఆడిన అనుభవంతో జట్టును ముందుకు నడిపిస్తానని స్పష్టం చేశారు. కాగా శుభ్‌మన్ గిల్ తన ఇండియన్ ప్రీమియర్ లీగ్ కెరీర్‌లో 33 ఇన్నింగ్స్‌ల్లోనే 1,373 పరుగులు, 47.34 బంతుల్లో చేశాడు. అందులో 3 సెంచరీలు, 8 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. ఇక గత సీజన్‌లోనే 17 మ్యాచ్‌ల్లో గిల్ 890 పరుగులు బాది టోర్నీలోనే అత్యధిక పరుగులు సాధించిన బ్యాటర్‌గా నిలిచాడు. ఇక ప్లే ఆఫ్‌లో ముంబయి ఇండియన్స్‌పై శుభమన్ 60 బంతుల్లో 129 పరుగులు చేసి గుజరాత్ గెలుపులో కీలకంగా మారాడు. అయితే ఇప్పటి వరకూ గుజరాత్ జట్టుకు కెప్టెన్‌గా వ్యవహరించిన హార్థిక్ పాండ్య నాటకీయ పరిణామాల మధ్య తన ముంబాయి ఇండియన్స్ జట్టులోకి వెళ్లడం విశేషం. దీంతో శుభ్‌మన్‌ను కెప్టెన్సీ వరించింది. గుజరాత్ టైటన్స్ జట్లు తమ కెప్టెన్ హార్దిక్ పాండ్యను అట్టిపెట్టుకున్నట్లు ప్రకటించినప్పటికీ, తదుపరి కొన్ని గంటల్లోనే సంచలన ప్రకటన చేసింది. హార్దిక్ గుజరాత్ టైటాన్స్‌ను వదిలి పెట్టి ముంబాయిలో చేరనున్నట్లు సమాచారం అందిందని తెలిపింది. 2022 ఇండియన్ ప్రీమియర్ లీగ్‌లో గుజరాత్‌ను ఛాంపియన్‌గా, 2023లో రన్నరప్‌గా నిలిపిన కెప్టెన్ మార్దిక్ పాండ్యా రానున్న 2024 సీజన్‌లో ముంబాయి ఇండియన్స్‌కు ఆడేందుకు నిర్ణయించుకుని ఆ దిశగా ఏర్పాట్లు చేసుకున్నాడు అయితే హార్ధిక్ పాండ్యాను జట్టులోకి తీసుకున్న ముంబాయి, ఆస్ట్రేలియా ఆల్ రౌండర్ కామెరూన్ గ్రీన్‌ను బెంగుళూరుకు ఇచ్చేయడం గమనార్హం.

# వాణిజ్యం

## ఫోర్బ్స్ జాబితాలోకి 19 యేళ్ల కుర్రోడు

**ముంబై, నవంబరు 27:** ఒకప్పుడు బిలియనీర్లుగా మారటానికి వ్యాపారులకు అనేక సంవత్సరాలు పట్టేది. కుబేరుడిగా గుర్తింపు తెచ్చుకోవడం కంటే దానిని నిలుపుకోవడం కష్టమని వారు ఇప్పటికీ భావిస్తూనే ఉంటారు. ప్రతి సంవత్సరం ఫోర్బ్స్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న బిలియనీర్ల జాబితాను విడుదల చేస్తుంది. అయితే ప్రస్తుత కాలంలో చాలా మంది యువత వేగంగా సంపద సృష్టించి బిలియనీర్లుగా మారి ఈ జాబితాలోకి వస్తున్నారు. అయితే తాజాగా విడుదలైన లిస్టులో అందరి దృష్టి19యేళ్ల క్లెమెంటే డెల్ వెచియోపై పడింది. ప్రపంచంలో అత్యంత పిన్న వయస్సులో దీనిని అందుకున్న వ్యక్తిగా డెల్ వెచియో నిలిచాడు. క్లెమెంటే తండ్రి ఇటాలియన్ బిలియనీర్ డెల్ వెచియో, అతను ప్రపంచంలోనే అతిపెద్ద కంటి అద్దాల సంస్థ అయిన ఎస్సిలోర్‌లుక్సోటికాకు ఛైర్మన్‌గా ఉన్నారు. ఆయన 87యేళ్ల వయస్సులో గత యేడాది జూన్‌లో మరణించారు. డెల్ వెచియో నికర సంపద 25.5 బిలియన్ డాలర్లుగా ఉంది. ఈయనకు భార్యతో పాటు ఆరుగురు పిల్లలు ఉన్నారు. వీరిలో 2022లోనే ప్రపంచంలో అత్యంత పిన్న వయస్కుడైన బిలియనీర్‌గా మారిన క్లెమెంటే కూడా ఉన్నాడు. ప్రస్తుతం బిలియనీరుగా గుర్తింపు పొందిన క్లెమెంటే తన తండ్రి లక్సెండర్గ్‌కు చెందిన డెల్ఫిన్ కంపెనీలో 12.5 శాతం వాటాను కలిగి ఉన్నాడు. ఫోర్బ్స్ ప్రకారం క్లెమెంటే డెల్ వెచియో నికర విలువ 4 బిలియన్ డాలర్లుగా ఉంది. ఇంత మొత్తంలో సంపదను కలిగి ఉన్నప్పటికీ క్లెమెంటే పూర్తిగా చదువుపైనే దృష్టిపెట్టాడు. సైన్స్ అండ్ టెక్నాలజీ అంటే అతడికి ఎక్కువ మక్కువ. ఇటలీలో అనేక ఆస్తులు, విలాసవంతమైన రియాల్టీ ప్రాపర్టీలు ఉన్నప్పటికీ క్లెమెంటేలో ప్రొఫైల్ మెయింటెన్ చేస్తుంటాడని తెలుస్తోంది.



## పతనం అంచున చైనా కంపెనీ!

**చైనా, నవంబరు 27:** చైనాలోని అతిపెద్ద ప్రైవేటు ఫైనాన్షియల్ సేవల సంస్థ ఝూంగ్‌ఝీ ఎంటర్‌ప్రైజ్ గ్రూప్‌పై అక్కడి అధికారులు క్రిమినల్ కేసులు నమోదుచేశారు. ఈ గ్రూపు దాదాపు 139 బిలియన్ డాలర్ల ఆస్తులను నిర్వహిస్తోంది. ఈ సంస్థలో పలు నేరాలు జరిగినట్లు అనుమానిస్తున్నామని అధికారులు వెల్లడించారు. కొద్ది రోజుల క్రితమే ఈ సంస్థ దివాలా తీసినట్లు ప్రకటించింది. ఈ సంస్థ మొత్తం 12 వరకు అసెట్, వెల్త్ మేనేజ్‌మెంట్ కంపెనీలను నిర్వహిస్తోంది. చైనాలోని రుణాలు, బ్రోకరేజీ, ఇతర రుణ మధ్యవర్తిత్వం సేవలను అందిస్తూ అతిపెద్ద షాడోబ్యాంక్‌గా ఝూంగ్‌ఝీ నిలిచింది. గత వారం ఈ సంస్థ ఆర్థిక పరిస్థితిపై ఇన్వెస్టర్లకు లేఖలు రాసింది. సంస్థకు 64 బిలియన్ డాలర్ల అప్పులు ఉన్నాయని, ఇవి ఆస్తులను మించిపోయాయని పేర్కొంది. ఈ పరిణామాల నేపథ్యంలో చైనా అధికారులు ఈ సంస్థలోని పలువురిపై క్రిమినల్ కేసులు నమోదు చేశారు. ఇన్వెస్టర్లు దర్యాప్తునకు, ఆధారాల సేకరణకు పూర్తిగా సహకరించాలని పోలీసులు విజ్ఞప్తి చేశారు. ఏమి కేసులు పెట్టారో మాత్రం స్పష్టంగా చెప్పలేదు. వాస్తవానికి ఝూంగ్‌ఝీ వ్యవస్థాపకుడు షీ ఝికూన్ 2021లోనే గుండెపోటుతో మరణించాడు. ఆ తర్వాత మేనేజ్‌మెంట్‌లోనీ కీలక వ్యక్తులు సంస్థను వీడారు. దీంతో నిర్వహణ లోపంతో ఈ సంస్థ తీవ్ర ఇబ్బందిపడింది. చైనాలో షాడోబ్యాంకింగ్ విలువ మూడు లక్షల కోట్ల డాలర్లు ఉంటుందని అంచనా. ఇవి తరచూ దేశంలోని స్థిరాస్తి రంగానికి అవసరమైన రుణాలను వేగంగా సమకూరుస్తుంటాయి. కానీ ఝూంగ్‌ఝీ ఆర్థిక పతనం అంచుకు చేరడంతో ఆ రంగం మొత్తంగా నీలినీడలు కమ్ముకొన్నాయి. చైనా గత కొన్నేళ్లుగా స్థిరాస్తి రంగంలో నాటకీయ అభివృద్ధి కోసం పరుగులు పెట్టిందని నిపుణులు చెబుతున్నారు. ఈ క్రమంలో చైనాలోని భారీగా పెట్టుబడులు పెట్టగలిగే వ్యక్తులకు పెద్దమొత్తంలో రాబడులను ఆశపెట్టి ఈ సంస్థలు సొమ్ములను సేకరించాయి. ముఖ్యంగా 2008 ఆర్థిక సంక్షోభం తర్వాత ఈ షాడో బ్యాంకింగ్ సంస్థల వృద్ధి పరవళ్లు తొక్కింది. స్థిరాస్తి రంగం రాణించినంత కాలం వీటికి ఇబ్బందిలేకుండా గడిచింది. ఇక చైనా ఆర్థిక వ్యవస్థ మందగించడంతో సమస్యలు మొదలయ్యాయి. ఝూంగ్‌ఝీ పతనం కేవలం ఆరంభం మాత్రమే అని ఓరియంట్‌కేపిటల్ రీసెర్చ్ బ్యాంకింగ్ నిపుణుడు ఆండ్రూ కొల్లియార్ అభిప్రాయపడ్డారు. చైనాలో స్థిరాస్తి రంగంలో చిక్కుకుపోయిన సంస్థల్లో దేశ బ్యాంకింగ్ రంగానికి చెందిన 30శాతం నిధులున్నట్లు అంచనా.




## 10 నెలల్లో 110 మంది సిఇఒల రాజీనామా..

**న్యూఢిల్లీ, నవంబరు 27:** కరోనా మహమ్మారి తర్వాత భారత్ కార్పొరేట్ రంగంలోభారీ మార్పులు కొనసాగుతున్నాయి. చాలా కంపెనీల్లో అగ్రనాయకత్వ పాత్రలో ఉన్న వ్యక్తులు తమ బాధ్యతలను వీడుతున్నారు. కొవిడ్ తర్వాత భారత దేశంలోని కంపెనీలు సిఇఒ, ఎండి స్థాయి ఉద్యోగులు నిష్క్రమిస్తున్న ధోరణి గణనీయంగా పెరిగింది. 2023 మొదటి 10 నెలల సమయంలో ఎన్ఎస్ఇ-లిస్టెడ్ కంపెనీల బోర్డుల్లో పనిచేస్తున్న 110 మంది మేనేజింగ్ డైరెక్టర్లు లేదా చీఫ్ ఎగ్జిక్యూటివ్‌లు రాజీనామా చేశారు. 2022లో జనవరి-అక్టోబర్ మధ్య కాలంతో పోలిస్తే అత్యధిక టర్నోవర్ నమోదైంది. 2023లో నమోదైన నిష్క్రమణల్లో ఎక్కువ భాగం పదవీ విరమణల కంటే అత్యధికంగా రాజీనామాల వల్ల జరిగినట్లు డేటా వెల్లడిస్తోంది. అగ్రనాయతకత్వంపై కంపెనీల్లో పెరిగిపోతున్న అంచనాలు, పనితీరులో అసహనం, సంక్లిష్టమైన వ్యాపార వాతావరణం, ప్రతిభ కోసం యుద్ధం వంటి వివిధ ఒత్తిళ్ల కారణంగా అగ్రశ్రేణి రాజీనామాలు పెరిగినట్లు నిపుణులు చెబుతున్నారు. మహమ్మారి సమయంలో తక్కువ అట్రిషన్ అనేది కొవిడ్ తర్వాత మార్పులకు దారితీసింది. పెండెంట్-అప్ అట్రిషన్, వృద్ధి చెందుతున్న ఆర్థిక వ్యవస్థ మరిన్ని అవకాశాలను సృష్టించడం కంపెనీల సిఇఒ టర్నోవర్ ఇండెక్స్ 2022లో ఐదేళ్ల గరిష్ట రేటు 11.2శాతం నివేదించింది.



## మార్కెట్లలో ఐపిఒ సందడి




**ముంబై, నవంబరు 27:** నవంబరు నెల చివరి వారంలో దేశీయ స్టాక్‌మార్కెట్లు కాస్తబిజీబిజీగా ఉండనున్నాయి. దీనికి ప్రధాన కారణం ఐపిఒలు వరుసగా మార్కెట్లలో అరంగేట్రానికి క్యూ కట్టడమే. దీంతో ఇన్వెస్టర్లు కూడా ఫుల్ జోష్ కొనసాగిస్తున్నారు. ముందుగా ఈవిభాగంలో కలరెంట్స్ తయారీ కంపెనీ దీపక్ కెమ్‌టెక్స్ రూ.23 కోట్లను సమీకరించాలని లక్ష్యంగా పెట్టుకుంది. దీని కోసం ఐపిఒ ప్రైస్ బ్యాండ్ ధర రూ.76-80గా కంపెనీ నిర్ణయించింది. ఇది సబ్‌స్క్రిప్షన్ కోసం నవంబరు 29న తెరుచుకుంటోంది. అలాగే ఫోర్జెడ్ కాంపోనెంట్స్ మేకర్ ఎంఎఐపి ఫోర్జింగ్ కూడా ఈ సమయంలో పబ్లిక్ ఇష్యూని ప్రారంభించనుంది. తాజా ఐపిఒ ద్వారా కంపెనీ స్టాక్ మార్కెట్ల నుంచి రూ.34.8 కోట్లను సమీకరించాలని భావిస్తోంది. ఇందుకోసం ఐపిఒ ప్రైస్‌బ్యాండ్ ధరను రూ.12-126గా నిర్ణయించింది. భారతీయ దుస్తులు, ఉపకరణాల కోసం ఆన్‌లైన్ డిజిటల్ డైరెక్ట్-టు-కన్స్యూమర్ బిజినెస్ అయిన చెన్నైకి చెందిన నెట్ అవెన్యూ టెక్నాలజీస్ రూ.10.25 కోట్ల ఆఫర్ నవంబరు 30న ప్రారంభించబడుతుంది. ఈ క్రమంలో ఐపిఒ కోసం ఒక్కో షేర్ ప్రైస్ బ్యాండ్ ధరను కంపెనీ రూ.16-18గా నిర్ణయించింది. గ్రాఫిసాడ్స్ ఐపిఒ సైతం బిడ్డింగ్ కోసం నవంబరు 30న తెరుచుకుంటోంది. కంపెనీ మార్కెట్ల నుంచి రూ.53.4 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది. కంపెనీ ఒక్కో షేరును రూ.111 స్థిర రేటు వద్ద విక్రయిస్తోంది. కంపెనీ ఒక మార్కెటింగ్స్, అడ్వర్టైజింగ్స్ అండ్ కమ్యూనికేషన్స్ ఏజెన్సీ. మారినేట్రాన్స్ ఇండియా ఎస్ఎంఇ సెగ్మెంట్ వస్తున్న లాజిస్టిక్స్ కంపెనీ ఐపిఒ. ఇది మార్కెట్ల నుంచి రూ.10.92 కోట్లను సమీకరిస్తోంది. పిఇటి బాటిల్స్, ప్రీఫారమ్‌ల తయారీదారు స్వస్తిక్ ప్లాస్కాన్ తన రూ.40.76 కోట్ల ఆఫర్‌ను నవంబరు 29న ముగించనుంది. దీని కోసం ఒక్కో షేరు ధర రూ.80-86గా నిర్ణయించింది. ఇక మార్కెట్లోకి వస్తున్న ఐపిఒ ఆరోహెడ్ సెపరేషన్ ఇంజినీరింగ్ కంపెనీది. నవంబరు 16-20 మధ్యకాలంలో ఐపిఒ నుంచి స్పందనను పొందింది. ఇక చివరిగా రాకింగ్ డీల్స్ సర్క్యులర్ ఎకానమీ ఐపిఒ నవంబరు 30న ఎన్ఎస్ఇ ఎమర్జ్‌లో ప్రారంభమవుతుంది. ఇది మార్కెట్ల నుంచి రూ.21 కోట్లను సమీకరించాలని నిర్ణయించింది.

## సావరిన్ గోల్డ్ బాండ్స్ ధర రూ.6,132

**న్యూఢిల్లీ, నవంబరు 27:** దేశంలో భౌతిక బంగారానికి డిమాండ్ తగ్గించాలని రిజర్వ్ బ్యాంకు, కేంద్ర ప్రభుత్వం నిర్ణయించాయి. అందుకే పెట్టుబడిదారులకు వీలుగా డిజిటల్ గోల్డ్ కొనుగోలుకు సావరిన్ గోల్డ్ బాండ్లను జారీచేసింది. తాజాగా రిజర్వ్ బ్యాంకుఆఫ్ ఇండియా మొదటి సిరీస్ సావరిన్ గోల్డ్ బాండ్ (ఎస్‌జిబి) విక్రయించాలనుకునే వారికోసం ధరను ప్రకటించింది. 2015లో విక్రయించిన గోల్డ్ బాండ్స్ తొలి సిరీస్ రిడెంప్షన్ నవంబరు 30, 2023న షెడ్యూల్ చేయబడింది. అయితే ఈ



బాండ్లను 8 యేళ్ల తర్వాత తిరిగి చెల్లింపుకు సిద్ధమయ్యాయి. అందుకే దీని కోసం రిజర్వ్ బ్యాంకు యూనిట్ విక్రయ ధరను రూ.6,132గా నిర్ణయించినట్లు ప్రకటించింది. భారత ప్రభుత్వం, రిజర్వ్ బ్యాంకు గోల్డ్ బాండ్లను తొలిసారిగా దేశీయ ఇన్వెస్టర్ల కోసం తీసుకొచ్చిన సమయంలో గ్రాము బంగారం ధర రూ.2,684గా నిర్ణయించడం జరిగింది. అప్పటి మార్కెట్ ధరకు అనుగుణంగా దీనిని నిర్ణయించారు.

## రష్యా వాంటెడ్ లిస్ట్‌లో మెటా 'ఆండీ స్టోన్'

**మాస్కో, నవంబరు 27:** అమెరికా టెక్ దిగ్గజం ఫేస్‌బుక్ మాతృసంస్థ మెటా అధికార ప్రతినిధి ఆండీ స్టోన్‌ను రష్యా తమ వాంటెడ్ లిస్ట్‌లో చేర్చింది. ఈ మేరకు తమ ఆన్‌లైన్ డేటాబేస్‌లో ఆండీ పేరును ఆ దేశ హోంశాఖ చేర్చింది. అక్టోబర్‌లో మెటాను రష్యా అధికారిక వర్గాలు ఓ తీవ్రవాద సంస్థగా పేర్కొన్నాయి. ఫలితంగా ఈ సామాజిక మాధ్యమాన్ని ఉపయోగించే తమ దేశ పౌరులపై చర్యలు తీసుకునేందుకు అవకాశం ఏర్పడింది. ఆండీ స్టోన్‌పై ఉన్న అభియోగాలేంటనే విషయాన్ని మాత్రం రష్యా హోంశాఖ తమ డేటాబేస్‌లో పేర్కొనలేదు. కేవలం నేర పూరిత కేసుల్లో అతణ్ని పట్టుకోవాలనుకుంటున్నట్లు మాత్రమే వెల్లడించింది. మెటా నుంచి మాత్రం ఇంకా దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన రాలేదు. అయితే స్టోన్ పేరును రష్యా తమ వాంటెడ్ లిస్ట్‌లో 2022లోనే చేర్చిందని ఆ దేశ స్వతంత్ర మీడియా సంస్థ మీడియాజోనా పేర్కొంది. కాగా ఇప్పటి వరకు ఈ విషయాన్ని అధికారికంగా బయటపెట్టలేదని తెలిపింది. 2022 ఫిబ్రవరి 24న ఉక్రెయిన్‌పై రష్యా యుద్ధం ప్రారంభించిన విషయం విదితమే. ఈ నేపథ్యంలో రష్యన్లపై హింసను ప్రేరేపించే




చర్యలకు మెటా పాల్పడుతోందని రష్యా ఆరోపించింది. ఈ యేడాది మార్చి నుంచి ఆ దేశ ఫెడరల్ ఇన్వెస్టిగేటివ్ కమిటీ మెటాపై దర్యాప్తు ప్రారంభించింది. ఉక్రెయిన్‌లోకి రష్యా బలగాలు ప్రవేశించిన తరుణంలో మెటా పాలసీలో స్టోన్ కొన్ని మార్పులు చేశారు. తమ నిబంధనలు ఉల్లంఘించేలా ఉన్నప్పటికీ, కొంత కఠినమైన కంటెంట్‌ను అనుమతించాలని నిర్ణయించారు. అయితే రష్యా సామాన్య పౌరులపై హింసను ప్రేరేపించే కంటెంట్‌ను మాత్రం నిషేధిస్తామని స్పష్టం చేశారు. మరోవైపు స్టోన్‌పై ఓ రష్యా కోర్టు అరెస్ట్ వారెంట్ కూడా జారీచేసినట్లు కూడా తెలిపింది. తీవ్రవాదాన్ని ప్రోత్సహించిన కారణాలు చెబుతూ కోర్టు ఈ నిర్ణయం తీసుకున్నట్లు పేర్కొంది. అయితే ఈ సమాచారం ఎక్కడి నుంచి వచ్చిందనే విషయాన్ని మాత్రం మీడియాజోనా స్పష్టంగా చెప్పలేదు. ఉక్రెయిన్‌లో రష్యా సైనిక చర్యకు ముందు వరకు రష్యా యువతలో ఫేస్‌బుక్,ఇన్‌స్టాగ్రామ్,ఎక్స్‌కు మంచి ఆదరణఉండేది. కానీ స్వతంత్ర మీడియా, విమర్శనాత్మక ప్రసంగాలపై ఆంక్షల్లో భాగంగా వీటిని నిషేధించారు. కేవలం విపిఎన్ ద్వారా మాత్రమే వీటిని యాక్సెస్ చేసుకునే అవకాశము ఉంది.

Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., at D.No. 396, Lower Tankbund, Hyderabad - 500 080 Phone : 2764 4999. Fax: 040-27642512, RNI No. 62142/95, Editor : *Damerla Sai Baba, *Responsible for selection of News under the PRB Act. Regd.: No.HSD/337/21-22 Air Surcharge: Delhi : 40 Ps.